

అమ్మ
రూ॥ 350/-
పేజీలు: 400
నవచేతన పబ్లిషింగ్ హౌస్
ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్),
హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
అబిడ్స్, బండ్లగూడ,
హిమాయత్‌నగర్ (హైదరాబాద్)
హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★★



నిరుద్యోగంపై ఏ నివేదికలను నమ్మాలి? 06
కెటిఆర్‌కు ‘జూబ్లీహిల్స్’ పరీక్ష?
ఉత్తరాఖండ్‌లో విరిగిపడిన కొండచరియలు 05



సంపుటి 08, సంచిక: 289 | శుక్రవారం | 19-09-2025 | ఖమ్మం    Published from: **Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar**    పేజీలు: 12+8 | వెల రూ. 5.00


# ఓటు దొంగలకు ఇసి రక్షణ

- ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తున్న వారిని జ్ఞానేష్ కుమార్ కాపాడుతున్నారు
- సాఫ్ట్‌వేర్ ద్వారా ఓటు ఐడిలను తొలగిస్తున్నారు
- ఎన్నికల కమిషన్‌పై ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ తీవ్ర ఆరోపణలు
- ఓట్ల దొంగలను రక్షించడం ఆపేసి కర్నాటక సిఐడి కోరిన సమాచారాన్ని వారంలోపు అందించాలని డిమాండ్
- లేనిపక్షంలో రాజ్యాంగం ఖూనీలో భాగస్వామిగా భావించాల్సి వస్తుందని హెచ్చరిక

‘ఆటోమేటెడ్ సాఫ్ట్‌వేర్ ఉపయోగించి మోసపూరిత పద్ధతిలో ఓటర్లను చేర్చారు. మహారాష్ట్రలోని రాజురా నియోజకవర్గమే ఇందుకు ఉదాహరణ. ఇదే వ్యవస్థ ద్వారా కర్నాటకలోనే కాకుండా మహారాష్ట్ర, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లలో కూడా ఇదే పద్ధతి పాటించారు. వీటికి సంబంధించి మా వద్ద రుజువులు ఉన్నాయి. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన మాదిరిగా సిఇసి జ్ఞానేష్ కుమార్ తన పని తాను చేయాలి. ఆధారాలను తప్పకుండా కర్నాటక సిఐడికి ఇవ్వాలన్నదే మా డిమాండ్. ఇప్పటివరకు వెల్లడైన విషయాలు నేను చెప్పిన హైడ్రోజన్ బాంబు కాదు. అది త్వరలోనే ఉంటుంది.

– రాహుల్ గాంధీ




**న్యూఢిల్లీ :** కేంద్ర ఎన్నికల సంఘంపై ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ మరోసారి తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసిన వారిని ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ రక్షిస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మద్దతుదారుల ఓట్లను క్రమపద్ధతిలో తొలగిస్తున్నారని కర్ణాటక అసెంబ్లీ నియోజకవర్గం డేటాను ఉదహరించారు. ఓట్ల దొంగతనానికి సంబంధించి ఎన్నికల కమిషన్‌పై విమర్శలను ముమ్మరం చేశారు. ఎన్నికల సంఘం ఓట్ల దొంగలను రక్షించడం ఆపివేసి ఓటర్ల తొలగింపుపై దర్యాప్తులో కర్ణాటక సిఐడి కోరిన సమాచారాన్ని వారంలోపు అందించాలని రాహుల్‌గాంధీ సూచించారు. లేకపోతే రాజ్యాంగం ఖూనీలో భాగస్వామి అని కచ్చితంగా భావించాల్సివస్తోందన్నారు. గురువారం ఆయన కాంగ్రెస్ ఇందిరా భవన్ ప్రధాన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటి వరకు వెల్లడైన విషయాలు తాను చెప్పినట్లు హైడ్రోజన్ బాంబు కాదని, అది త్వరలోనే పేలుతుందని స్పష్టం చేశారు. తాను పునాదిని ఏర్పాటు చేస్తున్నానని, ఇది 10–15 ఏళ్లుగా కొనసాగుతోందన్నారు. భారతదేశ ప్రజాస్వామ్యం హైజాక్ అయిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని భారత ప్రజలు మాత్రమే కాపాడగలరని, రాహుల్ గాంధీ నిజం చూపిస్తారన్నారు. ప్రజలు తమ ప్రజాస్వామ్యం, రాజ్యాంగం దొంగిలించబడిందని గ్రహించిన రోజు పని పూర్తవుతుందన్నారు. 2023 ఎన్నికలకు ముందు కర్ణాటకలోని అలంద్ తరువాయి 2లో

## రాహుల్ వ్యాఖ్యలు నిరాధారం: ఇసి

సిఇసి జ్ఞానేష్ కుమార్ ‘ఓటు దొంగలను‘ రక్షిస్తున్నారని ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను ఎన్నికల కమిషన్ ఖండించింది. అదంతా నిరాధార, అసత్య ప్రచారమని పేర్కొంది. బాధిత వ్యక్తికి తన వాదనను వినిపించే అవకాశం ఇవ్వకుండా ఎటువంటి తొలగింపు జరగదని ఇసి వెల్లడించింది. రాహుల్‌గాంధీ చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, ఆయన తప్పుగా భావిస్తున్నారని, ఇతరులు ఎవరు కూడా ఆన్‌లైన్‌లో ఏ ఒక్క ఓటును కూడా తొలగించలేరన్నారు. 2023లో, కర్నాటక అలంద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్లను తొలగించడానికి కొన్ని విఫల ప్రయత్నాలు జరిగాయని, ఈ విషయంపై దర్యాప్తు చేయడానికి ఇసి యంత్రాంగం స్వయంగా ఎఫ్ఐఆర్ దాఖలు చేసిందని ఎన్నికల సంఘం పేర్కొంది.

## ప్రోటోకాల్ ఉల్లంఘన సిరిసిల్ల కలెక్టర్‌కు నోటీసులు

ప్రజాపక్షం/హైదరాబాద్

ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల కలెక్టర్ ప్రోటోకాల్ ఉల్లంఘించిన సంఘటనను రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. అధికారికంగా నిర్వహించిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ నిబంధనలు పాటించకుండా వ్యవహరించిన తీరును ప్రభుత్వం తప్పుబట్టింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు నోటీసులు జారీ చేశారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటల లోపు తన సంజాయిషీ ఇవ్వాలని కలెక్టర్‌ను సిఎస్ అదేశించారు. కలెక్టర్ ఇచ్చే వివరణను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## ఎపిలో మద్యం స్కాం ఐదు రాష్ట్రాలలో ఇడి సోదాలు

హైదరాబాద్/అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ పరిపాలనాకాలంలో జరిగిన మద్యం అవినీతి కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఐదు రాష్ట్రాలలో సోదాలు చేసింది. రూ.3,500 కోట్ల మేరకు మద్యం అవినీతి జరిగిందని ఆనాడు తీవ్ర ఆరోపణలు వచ్చాయి. ఈ కేసులో ధనాన్ని లెక్కల్లో చూపించకుండా అక్రమ మార్గాలలో తరించారన్న ఆరోపణలపై దర్యాప్తు సందర్భంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, తరువాయి 12లో



## మెరిట్ విద్యార్థులకు చెవెనింగ్ స్కాలర్‌షిప్

- కో ఫండింగ్ ప్రాతిపదికన అందించేందుకు బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్ సూత్రప్రాయ అంగీకారం
- మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధిలో భాగస్వామ్యానికి సానుకూల వైఖరి
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మర్యాదపూర్వక భేటీ

ప్రజాపక్షం/హైదరాబాద్

ఇంగ్లండ్ (యూకె) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే ‘చెవెనింగ్ అంతర్జాతీయ స్కాలర్‌షిప్’ విషయంలో కోఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు అందించేందుకు బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్ సూత్రప్రాయంగా అంగీకరించారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తికి బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్ సానుకూలంగా స్పందించారు. భారతలో బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్ గురువారం జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రితో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. కామెరాన్‌తో పాటు యుకె డిప్యూటీ హైకమిషనర్ (హైదరాబాద్) గారెత్ విన్ ఓవెన్, పొలిటికల్ ఎకానమీ సలహాదారు నళిని రఘురామన్ కూడా ఉన్నారు. యుకె ప్రభుత్వం అంతర్జాతీయ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ లో భాగంగా అందిస్తున్న చెవెనింగ్ స్కాలర్‌షిప్‌లను కోఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణకు చెందిన మెరిట్ విద్యార్థులకు అందించడానికి ఈ సందర్భంగా అంగీకరించారు. విద్య, సాంకేతిక సంబంధిత రంగాల్లో సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు ముఖ్యమంత్రికి ఆయన వివరించారు. యూకెలోని యూనివర్సిటీలలో చదువుకునే తెలంగాణ విద్యార్థుల సౌకర్యార్థం అక్కడి వర్సిటీలు అడ్మిషన్లు, ఇతరత్రా కార్యక్రమాలను హైదరాబాద్ నుంచి ఆపరేట్ చేసే విధంగా చూడాలని ముఖ్యమంత్రి కోరారు. తెలంగాణలో కొత్తగా తీసుకురానున్న ఎడ్యుకేషన్ పాలసీ ముసాయిదా గురించి ముఖ్యమంత్రి బ్రిటిష్ హైకమిషనర్‌కు తరువాయి 2లో


రైతు సంక్షేమానికి రూ.2 కోట్లు విరాళం
సిఎం రేవంత్‌రెడ్డికి చెక్కు అందజేసిన మిర్యాలగూడ ఎమ్మెల్యే 03


## హైదరాబాద్ ఇక యాప్ డిజైన్ లీడర్

- ప్రభుత్వం కృషి చేస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి
- 21వ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ యూజర్ ఎక్స్‌పీరియన్స్- ప్రోడక్ట్ డిజైన్ ప్రారంభం

ప్రజాపక్షం/హైదరాబాద్

యాప్ డిజైన్ లీడర్ గా హైదరాబాద్ ను నిలిపేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. యుఎంఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం హైటెక్ సిటీ లోని ట్రైడెంట్ హోటల్‌లో ‘యుఎక్స్ ఇండియా 25‘ పేరిట ఏర్పాటు చేసిన 21వ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ యూజర్ ఎక్స్పీరియన్స్ ప్రోడక్ట్ డిజైన్‘ ను ఐటి మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి లాంఛనంగా ప్రారంభించిన అనంతరం డిప్యూటీ సిఎం మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరం ఎటువంటి టెక్నాలజీ నైనా అందిపుచ్చుకొని లీడర్ గా ఎదుగుతుంది అన్నారు. ఎఐ టెక్నాలజీకి హైదరాబాద్ మహానగరాన్ని గ్లోబల్ సెంటర్ గా నిలబెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి తో పాటు యావత్ క్యాబినెట్ పట్టుదలతో ఉందన్నారు. ప్రపంచ నలుమూలల నుంచి విచ్చేసిన ప్రతినిధులు హైదరాబాద్ వాతావరణం, సంస్కృతి, కళలు, ఆహారం అన్నిటిని ఆస్వాదించాలని, ప్రతినిధులు తరువాయి 2లో




## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో సత్తా చాటు

- ముందు నీ ఇంటినీ, పార్టీని చక్కబెట్టుకో
- ట్విట్టర్ టిల్లులా సొల్లు కబుర్లు వద్దు
- మూడున్నరేళ్ల తర్వాత వచ్చే ఎన్నికల నాటికి నువ్వెక్కడుంటావో సందేహమే
- కెటిఆర్‌పై మంత్రి పొంగులేటి ఫైర్

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్



హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో దమ్ముంటే సత్తా చాటాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్‌కు సవాల్ విసిరారు. గురువారం ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్‌పార్టీ గద్దెను ఆవిష్కరించారు. పార్టీలో చేరిన పలు కుటుంబాలకు జెండా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ముందు నీ ఇంటిని నీ పార్టీని చక్కబెట్టుకోవాలని అంతేగానే ట్విట్టర్ టిల్లులా సొల్లు మాట్లాడటం మానుకోవాలని హితవు పలికారు. మూడున్నరేళ్ల తర్వాత వచ్చే ఎన్నికల్లో నువ్వు అమెరికాలో ఉంటావో? ఇండియాలో ఉంటావో? అన్నది కూడా రాష్ట్ర ప్రజలకు సందేహమేనన్నారు. రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ తరువాయి 2లో




## మావోయిస్టుల చర్చల ప్రతిపాదనపై కేంద్రం ఆలోచించాలి

కాల్పుల విరమణ ప్రకటించాలి
శాంతి చర్చల కమిటీ విజ్ఞప్తి

ప్రజాపక్షం/హైదరాబాద్

“హింస రాజ్యాంగ విరుద్ధం. ప్రాణం తీయాలనడం రాజ్యాంగంలో ఎక్కడా లేదు. కేంద్ర ప్రభుత్వం కనీసం వంద రోజుల పాటు కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టులతో శాంతి చర్చలకు అనువైన వాతావరణం కల్పించాలి. అప్పుడే ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలు కాపాడబడతాయి” అని శాంతి చర్చల కమిటీ కోరింది. హైదరాబాద్‌లో గురువారం మీడియాతో శాంతి చర్చల కమిటీ అధ్యక్షులు జస్టిస్ బి.చంద్రకుమార్, ఉపాధ్యక్షులు కందిమళ్ల ప్రతాప రెడ్డి, ప్రొఫెసర్‌లు జి.హరగోపాల్, అన్వర్‌ఖాన్ మాట్లాడారు. మావోయిస్టుల నుంచి చర్చల ప్రతిపాదన వచ్చినప్పుడు కేంద్రం ఆలోచించి తగిన నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు. ఇరువైపుల ప్రాణనష్టం జరగకుండా కేంద్ర ప్రభుత్వం సాయుధ బలగాలను ఉపసంహరించుకుని మావోయిస్టులను చర్చలకు పిలువాలని, అప్పుడే ప్రజాస్వామిక వాతావరణం ఏర్పాటుకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని విజ్ఞప్తి చేశారు. ఒక వైపు మావోయిస్టులు, మరోవైపు పోలీసుల మధ్య హింసకు, ప్రాణ నష్టానికి దారితీసిన పరిస్థితులలో పౌర సమాజం నిశ్శబ్దం వీడాలని వారు సూచించారు. రాజ్యాంగం జీవించే హక్కును అందరికీ ఇచ్చిందని, ఎవరి ప్రాణం కూడా చట్టవిరుద్ధంగా తీసేయడం సరి కాదన్నారు. శాంతిచర్చల సందర్భంగా తరువాయి 12లో

## కాలనీలా.. కాలువలా?

- భాగ్యనగరాన్ని ముంచెత్తిన భారీ వర్షం
- నీట మునిగిన లోతట్టు ప్రాంతాలు
- నదులను తలపించిన రహదారులు
- భారీగా ట్రాఫిక్ జామ్
- అత్యధికంగా ముషీరాబాద్‌లో 19 సెం.మీ. వర్షపాతం

ప్రజాపక్షం/హైదరాబాద్

**మరో మూడురోజులు భారీ వర్షాలు**



హైదరాబాద్ మహానగరాన్ని వర్షం వీడటం లేదు. ఆకాశానికి చిల్లు పడిందా అన్న రీతిగా నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం రాత్రి హైదరాబాద్ నగరాన్ని అల్లాకల్లోలం చేసిన వర్షం, వరదలు కాస్త విరామమిచ్చిందనుకునేలోపు గురువారం సాయంత్రం మళ్లీ భారీ వర్షం కురిసింది. బుధవారం రాత్రి కురిసిన వర్షానికి బల్కంపేట్ అండర్ గ్రౌండ్ రైల్వే బ్రిడ్జి దగ్గర వర్షపు నీటిలో పడి వాహనదారుడు మృతి తరువాయి 2లో

## విషజ్వరాల విజృంభణ



- ముంచుకొస్తున్న డెంగీ ముప్పు
- రోజురోజుకూ పెరుగుతున్న కేసులు
- ఏజెన్సీ ప్రాంతాలలో మరింత తీవ్రం

ప్రజాపక్షం/హనుమకొండ

వర్షాకాలంలో సాధారణంగా వచ్చే సీజనల్ వ్యాధులకు తోడు ఈ ఏడాది విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. గడిచిన కొద్ది రోజులుగా విష జ్వరాల కేసులు రోజురోజుకూ వందల సంఖ్యలో నమోదవుతున్నాయి. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో విష జ్వరాలు సోకి మృత్యువాత పడుతున్నారు. డెంగీ,మలేరియాకు తోడు ప్రజలు విషజ్వరాల భారిన పడుతుండడంతో ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. వాతావరణ మార్పులతో విజృంభిస్తున్న విష జ్వరాలతో తరువాయి 2లో



## ఫ్రాన్స్‌లో బడ్జెట్ కోతలపై జాతీయ సమ్మె

- దేశవ్యాప్తంగా పది లక్షలమంది ప్రదర్శనలు
- అదుపులోకి తీసుకున్న పోలీసులు
- స్తంభించిన జనజీవనం

**పారిస్ :** ఫ్రాన్స్‌లో ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా బడ్జెట్‌లో కోతలు పెడుతున్న మేక్రాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గురువారం పలు కార్మిక సంఘాలు, ప్రజలు జాతీయ సమ్మె చేశారు. వామపక్షాలు సహా పలు ప్రతిపక్షాల కార్యకర్తలు వీధుల్లోకి వచ్చారు. పోలీసులు అనేకమందిని అరెస్టు చేశారు. 2023 జూన్ తర్వాత మళ్ళీ మొదటిసారి తొమ్మిది కార్మిక సంఘాలు ఐక్యంగా ఈ జాతీయసమ్మెలో పాల్గొన్నాయి. గడచిన 12 నెలలకాలంలో ముగ్గురు ప్రధానమంత్రులు రాజీనామా చేయడం ఫ్రాన్స్ ఆర్థిక సంక్షోభానికి ఒక అతిపెద్ద ఉదాహరణగా మారింది. దేశంలో తరచు ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసన తెలియజేస్తున్న తరుణంలో 2026 ప్రజావ్యతిరేక బడ్జెట్ ప్రతిపాదలను ప్రతిఘటిస్తున్న ఈ జాతీయసమ్మెకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. సంపన్నులపై భారీగా పన్నులు విధించాలని, ప్రజాసేవలపై వ్యయాలను గణనీయంగా పెంచాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పెన్షన్ సంస్కరణలను వెనక్కు మళ్ళించాలని డిమాండ్ చేస్తున్నారు. దక్షిణ ఫ్రాన్స్ మార్సియెల్లీలోని తరువాయి 12లో



# ప్రపంచం
WORLD NEWS

## పెన్సిల్వేనియాలో ముగ్గురు పోలీసు అధికారుల కాల్చివేత

**హ్యారిస్‌బర్గ్ :** అమెరికా పెన్సిల్వేనియారాష్ట్రం స్ప్రింగ్ గ్రోవ్ టౌన్‌జిల్లాలో గురువారం ఉదయం ఒక గన్‌మెన్ కాల్పుల్లో ముగ్గురు పోలీసు అధికారులు మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడినవారిని తక్షణం మెడికల్ హెలికాప్టర్‌లో చికిత్సనిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఉత్తర కోడోరస్ టౌన్‌షిప్ యార్క్ కౌంటీ గ్రామీణ ప్రాంతంలోని స్కూలు సమీపంలో కాల్పులు జరిగాయి. స్కూలులో పిల్లలకు ఎలాంటి హానీ జరగలేదు. అధికారులు రంగంలోకి దిగి కాల్పుల ఘటనకు గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడికోసం గాలింపు మొదలెట్టారని పెన్సిల్వేనియా రాష్ట్ర పోలీస్ కమిషనర్ క్రిస్టోఫర్ పారిస్ చెప్పారు. ఈ ఘటన గురించి తెలియగానే పెన్సిల్వేనియా గవర్నర్ జోష్ షాపిరో ఘటనా స్థలానికి చేరుకున్నారు. గొప్ప సేవలు అందించే విలువైన అధికారులను తాము కోల్పోయామని ఆయన మృతులకు నివాళులు అర్పించారు. ఈ విధమైన సమాజాన్ని అమెరికా కోరుకోవడంలేదని, మరింత మేలైన, ఉత్తమ సమాజాన్ని పౌరులు కోరుకుంటున్నారన్నారు.

## దోహా దాడిలో తప్పించుకున్న హమాస్ నేత హమద్ బీరూట్‌లో ప్రత్యక్షం



**బీరూట్ :** దోహాలో ఈనెల తొమ్మిదోతేదీన ఇజ్రాయెల్ సైన్యం చేసిన బాంబు దాడులు విఫలమైన తర్వాత ఆ దాడుల నుండి తప్పించుకున్న హమాస్ సంస్థ సీనియర్ నాయకుడు ఘాజీహమద్ గురువారం బాహ్యప్రపంచానికి కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచారు. బీరూట్‌లో అల్‌జజీరా న్యూస్ ఛానల్‌కు ఒక ఇంటర్వ్యూ ఇస్తూ, దోహాలో ఇజ్రాయెల్ సైన్యం బాంబు దాడులు చేసినప్పుడు చర్చలు జరిగిన భవంతిలో తాను ఉన్నానని ధృవీకరించి చెప్పారు. దోహాలో తమ ప్రయత్నం విఫలమైనప్పటికీ తర్వాత హమాస్ నాయకులు ఎక్కడ కనిపించినా మరో సందర్భంలో వారిని హతమారుస్తామని ఇజ్రాయెల్ సైన్యం ప్రతిజ్ఞ చేసింది. అమెరికా ప్రతిపాదించిన కాల్పుల విరమణ ఒప్పందంపై ఆరోజు తాము గంటకుపైగా చర్చలు జరిపామని, ఆ తర్వాత తమకు సమీపంలోనే భారీ పేలుడు శబ్దాలు వినపడటంతో తామందరం అప్రమత్తమయ్యామని ఘాజీ హమద్ చెప్పారు. ఆ శబ్దాలు వినిపించిన వెంటనే తమకు అర్థమైందని, ఇజ్రాయెల్ తమపై దాడి చేసిందని గ్రహించి క్షణాల్లో ఆ ప్రాంతాన్ని ఖాళీచేసి వెళ్ళిపోయామని చెప్పారు. ఈ దాడుల్లో ఖతార్ ప్రభుత్వ అధికారులు సహా ఆరుగురు మరణించారు. ఈ దాడులను ఖతార్ ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. తమ దేశ సార్వభౌమాధికారాన్ని ఇజ్రాయెల్ ఉల్లంఘించిందని విమర్శించింది. అప్పటినుండి ఐక్యరాజ్యసమితి సహా అంతర్జాతీయ ప్రపంచం మద్దతును ఖతార్ కూడగడుతున్నది.

## షేక్ హసీనా ఓటుహక్కు
# జాతీయ గుర్తింపు కార్డులపై నిషేధం



**ఢాకా :** పదవీచ్యుతురాలైన బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా ఓటు హక్కును, ఆమెకు ఉన్న ఇతర జాతీయ గుర్తింపు కార్డులను ఆ దేశ ఎన్నికల సంఘం నిషేధించింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి,మార్చి నెలల్లో బంగ్లాదేశ్‌లో 13వ పార్లమెంటుకు సార్వత్రిక ఎన్నికలకు సన్నాహాలు జరుగుతున్న తరుణంలో అమెను ఎన్నికల ప్రక్రియల నుండి నిషేధిస్తూ ఎన్నికల సంఘం గురువారం ఈ చర్యలు తీసుకుంది. నిర్వచన్ భవన్‌లో ఎన్నికల సంఘం కార్యదర్శి అఖ్తర్ అహ్మద్ పాత్రికేయులకు ఈ విషయం చెప్పారు. ఆమె (హసీనా) ఎఐడి (జాతీయ గుర్తింపు)ను స్తంభింపజేశామని చెప్పారు. ఆమె పేరు తప్ప ఇతర పేర్లు ఆయన వెల్లడించలేదు. ఐతే హసీనా చిన్న కుమార్తె షేక్ రెహనా, కుమారుడు సజీబ్ వాజెద్ జాయ్, మరో కుమార్తె సైమా వాజెడ్ పుతుల్‌లకు చెందిన గుర్తింపు కార్డులను కూడా నిషేధించినట్లు స్థానిక వార్తాసంస్థలు తెలిపాయి. రెహనా పిల్లలు ఇద్దరు, ఆమె మేనల్లుడు, మరిది, హసీనా మాజీ భద్రతాసలహాదారు మేజర్ జనరల్ తారిఖ్ అహ్మద్ సిద్ధిఖీ, ఆయన భార్య షాహిన్‌ల గుర్తింపు కార్డులపై కూడా నిషేధం విధించారు. గత ఏడాది ఆగస్టు ఐదో తేదీన పెల్లుబికిన ప్రజా ఉద్యమంలో హసీనా పదవి వదులుకుని భారత్‌కు వచ్చి తలదాచుకున్నారు.

**144 కొత్త పార్టీల దరఖాస్తు**

ప్రజాస్వామ్య ఉద్యమం తర్వాత బంగ్లాదేశ్‌లో గుర్తింపుకోసం కొత్తగా 144 రాజకీయపార్టీలు ఆ దేశ ఎన్నికల సంఘానికి దరఖాస్తులు పెట్టుకున్నాయి. తమ పార్టీ పేర్లు రిజిస్ట్రేషన్ చేయాలని అడుగుతున్నాయి. ఈ పార్టీలకు గుర్తింపు ఇవ్వాలా?వద్దా? అనే విషయంపై ఎన్నికల సంఘం వచ్చే వారం నిర్ణయం ప్రకటిస్తుందని ఇ సి కార్యదర్శి అఖ్తర్ అహ్మద్ చెప్పారు. రాబోయే ఆది,సోమవారాలలో జరిగే సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని, ఇప్పటికే 22 రాజకీయపార్టీల పని విధానం గురించి సమాచారం సేకరించామని చెప్పారు. అదేవిధంగా బంగ్లాదేశ్ 13వ పార్లమెంటు ఎన్నికల నిమిత్తం ఓటర్ల తుది జాబితాను నవంబరు 18వ తేదీన విడుదల చేస్తామని కూడా ఆయన చెప్పారు. ముసాయిదా ఓటర్ల జాబితా నవంబరు ఒకటో తేదీన విడుదల చేస్తారు. గడచిన ఆగస్టునెలలో విడుదల చేసిన ఓటర్ల జాబితా ప్రకారం బంగ్లాదేశ్‌లో 12.63 కోట్లమంది ఓటర్లు ఉండగా, 6.41 కోట్లమంది మగవారు, 6.22 కోట్లమంది మహిళలు ఉన్నారు. మరో 1,230 మంది థర్డ్ జండర్ ఓటర్లు ఉన్నారు.

## గాజా నుండి వేలాదిగా కొనసాగుతున్న వలసలు
# 65వేలు దాటిన పాలస్తీనా మృతులు



**ఖాన్‌యూనిస్ :** గాజా సిటీ నుండి వేలాదిమంది ప్రజల వలసలు ఆగకుండా కొనసాగుతున్నాయి. ప్రధానంగా గాడిదలపై ఇంటి సామాను వేసుకుని నడకదారిన కుటుంబాలు వెళ్ళిపోతున్నాయి. ఇప్పటికే మూడు లక్షలమంది గాజాను వదిలి వెళ్ళిపోయారు. ఇజ్రాయెల్ సైన్యం దాడుల నేపథ్యంలో ప్రజలు గాజా సిటీని ఖాళీచేసి దక్షిణ ప్రాంతానికి వెళ్ళిపోవడానికి ఒక కొత్తదారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. మరోవైపు భూ,గగనతల,సముద్రతల మార్గాలలో దాడులను ఇజ్రాయెల్ ఉద్ధృతం చేసింది. ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు, యుద్ధ ట్యాంకులు గగన,భూతల మార్గాలలో దాడులు విచ్చలవిడిగా కొనసాగిస్తున్నాయి. గురువారం తెల్లవారుజామునుండీ దాడుల్లో 29 మంది మరణించారు. ఒకవైపు ఆంక్షలు అమలు చేస్తామని హెచ్చరికలు వస్తున్నప్పటికీ మరోవైపు దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. కాగా గడచిన 24 గంటల్లో సరైన ఆహారం లేక నలుగురు పాలస్తీనియన్లు మరణించారు. 2023 అక్టోబరు 7వ తేదీ తర్వాత గాజాలో మొదలైన యుద్ధంలో ఇప్పటివరకూ 713 రోజుల్లో మరణించిన పాలస్తీనియన్ల సంఖ్య 65,000 దాటిపోయింది. మరో 1.66 లక్షలమంది గాయపడ్డారు. యుద్ధవ్యూహంలో భాగంగా ప్రజలను ఆకలితో మాడ్చేసేఇజ్రాయెల్ విధానంవల్ల గడచిన మే నెల నుండి ఇప్పటివరకూ 425 మంది మరణించగా, వీరిలో 145 మంది పిల్లలు ఉన్నారు. గత జనవరినెలలో 45 రోజుల కాల్పుల విరమణ సందర్భంగా వేలాది మంది ప్రజలు గాజాలోకి ఇళ్ళకు తిరిగి వచ్చారు. ఇప్పుడు మళ్ళీ వారు అనాథలయ్యారు. గాజాలో నేమన్, ఆయన భార్య మజీదాలు తమ ఆరుగురు కుమార్తెలతో, రెండేళ్ళ వయసుగల మనుమరాలితో రక్షణ ప్రదేశం లేక సమస్యల్లో ఉన్నారు. ఇలా ఎన్నో కుటుంబాలున్నాయి. ''మేం చనిపోయే అవకాశం ఉంది, చనిపోవచ్చు, మా చుట్టుపక్కల వాతావరణం అలాగే ఉంది, కానీ మేం ఏదో ఒక రక్షణ ప్రదేశంకోసం వెతుకుతున్నాం'' అని వారు చెప్పారు.

## రూ.4.87కోట్లు కాజేసిన నిందితుల అరెస్టు
### టిజిసిఎస్‌బి డైరెక్టర్ శిఖాగోయల్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** బిజినెస్ ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో బాధితునికి రూ.4.87 కోట్లు శఠగోపం పెట్టిన నలుగురు సైబర్ క్రైమ్ నిందితులను గురువారం అరెస్టు చేసినట్లు టిజిసిఎస్‌బి డైరెక్టర్ శిఖాగోయల్ ఒక ప్రకటనతో తెలిపారు. హస్తినాపురంకు చెందిన బాధితుడు ఒక ట్రేడింగ్ వాట్సాప్ గ్రూప్‌లో చేరాడు. తర్వాత సైబర్ నేరగాళ్లు పథకం ప్రకారం ఆ గ్రూప్‌లో https://m.ironfxsvip.vip అనే ఫ్రాడ్ అప్లికేషన్ ద్వారా పెట్టుబడులు పెట్టమని ప్రలోభ పెట్టారు. రెండు నెలల్లో బాధితుడు రూ.4,87,10,944లను సైబర్ క్రైమ్ నిందితుల ఖాతాలోకి మళ్లించాడు. ఆ అప్లికేషన్‌లో నకిలీ లాభాలను చూపిస్తూ మరిన్ని పేమెంట్లు చేయమని నిందితులు బాధితుడిపై ఒత్తిడి పె ంచారు. దీంతో బాధితుడు అసలు విషయం తెలుసుకుని మోసపోయానని గ్రహించాడు. ఈ మేరకు టిజిఎస్‌సిబి అధికారులకు ఫిర్యాదు చేశాడు. డిఎస్‌పి కెవిఎం ప్రసాద్, ఇన్‌స్పెక్టర్ ఇ. శ్రీను, ఎస్‌ఐ బి.రాము నాయక్‌లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయగా ఆసక్తికర విషయాలు వెలుగు చూశాయి. ఈ మేరకు ఆరుగురు నిందితుల్లో జగద్గిరిగుట్టకు చెందిన టాక్సీ డ్రైవర్ మహ్మద్ మోహినుద్దీన్ షేక్ (29), కడపకు చెందిన క్యాబ్ డ్రైవర్ చిన్నం ఉగ్ర నర్సింహులు (29), గుంటూరుకు చెందిన క్యాబ్ డ్రైవర్ పసుపులేటి రాజేష్ (27), అమీర్‌పేట్‌కు చెందిన అకౌంట్ సప్లయర్ శివారెడ్డి (33)లను అరెస్టు చేశారు. వీరి నుంచి పది మొబైఫోన్లు, పది బ్యాంక్ పాస్‌బుక్‌లు, రెండు చెక్‌బుక్‌లు, పది క్రెడిట్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు.

## యాప్ డిజైన్ లీడర్
(మొదటి పేజీ తరువాయి)

ఈ రాష్ట్రంలో ప్రధానంగా టెక్నాలజీ రంగంలో గుర్తించిన అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం ప్రతినిధులను కోరారు. డిజైన్ అనేది కేవలం అందానికి కాదు అది సామాజిక మార్పునకు ఆయుధం కావాలి అని ఉద్బోధ చేశారు. ఈ అంతర్జాతీయ సదస్సు హైదరాబాద్ చరిత్రలో ఒక మలుపు రాయి అన్నారు. తెలంగాణ రాష్ట్ర డిజిటల్ భవిష్యత్తును పరిపుష్టం చేయడంలో, మరో అడుగు ముందుకు వేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని తాను భావిస్తున్నట్లు తెలిపారు. ఈ రోజుల్లో స్మార్ట్ ఫోన్లు మన జీవితాల్లో అనివార్యమైనవి, కానీ ఒక యాప్ యూజర్ ఫ్రెండ్లీగా ఉంటేనే అది విజయవంతం అవుతుంది అన్నారు. తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ ఇంక్లూజన్ను ప్రోత్సహిస్తుంది, టిఎస్‌ఐపాస్ వంటి పాలసీల ద్వారా స్టార్టప్ లకు చేయూతనిస్తుంది అని

త్వరలో 'సెంటర్ ఆఫ్ ఎక్స లెన్స్ ఇన్ డిజైన్: మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్ ను గ్లోబల్ డిజైన్ హబ్ గా మార్చాలనే సంకల్పంతో త్వరలోనే 'సెంటర్ ఆఫ్ ఎక్స లెన్స్ ఇన్ డిజైన్'ను ప్రారంభించనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చెప్పారు. టీ హబ్, టీ వర్క్స్, వీ హబ్ లాంటి సంస్థల ద్వారా తెలంగాణ ను ఇన్నోవేషన్ హబ్ గా మార్చేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేయబోతున్న 'ఏఐ ఇన్నోవేషన్ హబ్ 'లో డిజైనింగ్ కు పెద్దపీట వేస్తున్నామన్నారు. డిజైనింగ్ అంటేనే సృజనాత్మకత అని, కాకపోతే... ఆది యూజర్ ఫ్రెండ్లీగా ఉండాలన్నారు. అప్పుడే ఆ యాప్ లేదా వెబ్ సైట్ మనుగడ సాధ్యమన్నారు. ఈ ప్రక్రియలో ఏఐ లాంటి కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ వల్ల ఎదురయ్యే సవాళ్లను అవకాశాలుగా చూడాలని సూచించారు. కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే అంకుర సంస్థలకు తమ ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహిస్తున్నామన్నారు.

## సత్తా చాటు
(మొదటి పేజీ తరువాయి)

పార్టీ చేసిన సేవలు ఎప్పటికీ మరవలేనివని గుర్తు చేశారు. బీఆర్‌ఎస్ పదేండ్ల పాటు ప్రజల కలలను ఛిద్రము చేసిందని మండిపడ్డారు. వారి హయంలో ఒక లక్ష ఇళ్లు ప్రతి సంవత్సరం కట్టివుంటే పదిలక్షల పేద కుటుంబాలకు గూడు ఉండేదన్నారు. కానీ బీఆర్‌ఎస్ ప్రభుత్వం కాళ్వేరంలాంటి ప్రాజెక్టుల కమిషన్లలో మునిగిపోయిందన్నారు. పాము కొరల్లో విషం ఉంటుందని, వీళ్లకు మాత్రం ఒంటి నిండ విషం ఉంటుందని ఘాటుగా విమర్శించారు. 10,15రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ రాబోతుందని, ప్రజలు బీఆర్‌ఎస్‌కు గట్టి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మీ అవినీతి, అహంకర పాలనను చూసే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు పక్కకు పెట్టారని ఆ విషయాన్ని గుర్తెరిగితే మంచిదన్నారు. రాష్ట్రంలో పేదలకు ఇళ్లు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు కాంగ్రెస్ పార్టీ వచ్చాకే జరుగుతున్నాయన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి క్యాంప్‌కార్యాలయ ఇంఛార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ, టీపీసీసీ రాష్ట్ర క్యాంపెనింగ్ కన్వీనర్ ధరావత్ రామ్మూర్తి నాయక్, మద్దులపలి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్‌బాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు బొర్రా రాజశేఖర్, మద్ది మల్లారెడ్డి, బండి జగదీష్, మద్ది కిషోర్‌రెడ్డి, తిప్పని రాజశేఖర్‌రెడ్డి, తోట వీరభద్రం, ఖమ్మంరూరల్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్‌రెడ్డి, గొనే భుజంగరెడ్డి, వీరారెడ్డి, కందుకూరి వెంకటనారాయణ, పల్లెర్ల పాండయ్య, బానోత్ కిషోర్, దివ్య, హరి, బత్తిని యాలాద్రి, మార్కెట్ మారెమ్మగుడి డైరెక్టర్లు తేజావత్ పంతుల్‌నాయక్, భాస్కర్ నాయక్, చీకటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విషజ్వరాల విజృంభణ
(మొదటి పేజీ తరువాయి)



ప్రతి ఆసుపత్రిలో ఓపి పేషెంట్ల సంఖ్య 25 నుండి 30 శాతం పెరిగింది.వరుసగా భారీ వర్షాలు కురియడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల మధ్య పిచ్చి మొక్కలు పెరగడం,నీరునిల్వ ఉండడం, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో ఈగలు,దోమలు పెరిగి ప్రజలు రోగాల భారిన పడుతున్నారు.దీంతో జ్వర పీడితులు ప్రభుత్వ,ప్రైవేటు ఆసుపత్రుల బాట పడుతున్నారు.ఈ క్రమంలో ఉత్తర తెలంగాణకు పెద్ద దిక్కుగా ఉన్న వరంగల్ ఎంజీఎం ఆసుపత్రితో పాటు ఆయ జిల్లాలలోని ఏరియా ఆసుపత్రులకు ప్రజలు క్యూకడుతున్నారు.మరి కొంత మంది ఆర్థికంగా ఉన్న వారు ప్రైవేటు ఆసుపత్రులలో చేరి వైద్యం చేయించుకుంటున్నారు.ఒక్క వరంగల్ ఎంజీఎం లోనే రోజుకు వందల సంఖ్యలో రోగులు ఔట్ పేషెంట్లుగా పరీక్షలు చేయించుకుంటున్నారు.వారిలో ఇటీవల సీజనల్ వ్యాదులకు వచ్చిన వారిలో కొందరు డెంగీ భారిన పడగా మరో 24 మంది మలేరియా భారిన పడినట్లు ఎంజీఎం ఆసుపత్రి సూపరిండెంట్ తెలిపారు. డెంగీ,మలేరియా భారిన పడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుండడంతో ఇప్పటికే దాదాపు 200 పడకలను సిద్ధం చేయగా మరో 100 పడకలను పెంచి మొత్తం 300 పడకలను సిద్దంగా ఉంచినట్లు చెప్పారు. కాగా డెంగీ, మలేరియా వ్యాది భారిన పడిన పేషెంట్లను అవసరమైన చికిత్స షందించడంతో పాటు డెంగీ భారిన పడ్డ వారికి ప్లేట్‌లెట్స్ తగ్గుతే అలాంటి వారికి 50 వరకు ప్లేట్‌లెట్‌లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

**ఇంటింటికీ జ్వర పీడితులే**

ప్రస్తుత వాతావరణంలో జిల్లాలో ఇంటింటికీ జ్వర పీడితులే అన్నట్లుగా విషజ్వరాలు పరిస్థితి నెలకొంది.ఈ వర్షాకాల సీజన్‌లో గత ఏడాదికి మించి కేసులు నమోదయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. తాజాగా కురిసిన వర్షాలతో ముందు ముందు కేసులు పెరగవచ్చునని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులు చెపుతున్నారు. ముఖ్యంగా ప్రజలను వణికిస్తున్న డెంగీ, మలేరియా, టైఫాయిడ్ కేసులలో పెరుగుదల కనిపిస్తున్నది. హనుమ కొండ జిల్లాలో గత ఏడాది జనవరి నుండి డిసెంబర్ వరకు 43 డెంగీ కేసులు, 12 మలేరియా కేసులు నమోదవగా నమోదయ్యాయి. వరంగల్ జిల్లాలో 73 డెంగీ కేసులు, 4 మలేరియా కేసులు నమోదవడం జరిగింది. పట్టణ ప్రాంతాల కంటే గ్రామీణ ప్రాంతాల లోనే ఎక్కువగా ఈ కేసులు నమోదవుతున్నాయి.

**డెంగీతోనే ఎక్కువ ప్రమాదం**

డెంగీ కేసులు పెరుగుతున్న నేపద్యంలో డెంగీ లక్షణాలు ఉంటే అప్రమత్తం కావాలని జిల్లా వైద్యశాఖ అధికారులు సూచిస్తున్నారు. తీవ్ర జ్వరం, తలనొప్పి, కళ్లనొప్పి, కండరాలు, కీళ్ల నొప్పి, రుచిని కోల్పోవడం, జలుబు, వాంతులు వంటివి డెంగీ లక్షణాలుగా గుర్తించి అప్రమత్తం కావాలని వారు సూచిస్తున్నారు. డెంగీ నిర్ధారణ కోసం విధిగా ఐజిఎం పరీక్ష చేయించు కోవాలని, కేవలం ప్లేట్ లెట్ కౌంట్, డెంగీ స్ట్రిప్ టెస్ట్,సీరమ్ టెస్ట్ వంటి వాటితో దీనిని నిర్ధారించడం శాస్త్రీయం కాదని చెబుతున్నారు. డెంగీ రాగానే డాక్టర్‌ల సూచన మేరకు అవసరమైన జగ్రత్తలు తీసుకోవాలని,ప్లేట్ లెట్ కౌంట్ 50 వేల లోపు పడిపోతేనే ప్లేట్ లెట్‌లు ఎక్కించుకోవాలని సూచిస్తు న్నారు.

## 'చెవెనింగ్' స్కాలర్‌షిఫ్
(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్‌లకు శిక్షణ అందించడానికి లిండీ కామెరాన్ సుముఖత వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో బ్రిటిష్ కంపెనీలు భాగస్వాములు కావాలి**

మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో బ్రిటిష్ కంపెనీలు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తి పట్ల బ్రిటిషన్ హైకమిషనర్ సానుకూలంగా స్పందించారు. ప్రధానంగా జిసిసి, ఫార్మా, నాలెడ్జ్ సెంటర్లు, వివిధ అకాడమీలకు సంబంధిత రంగాలలో పెట్టుబడులను ప్రోత్సహించాలని సిఎం చేసిన అభిప్రాయానికి కూడా బ్రిటిషన్ హైకమిషనర్ సానుకూలంగా స్పందించారు.

## ఇసి రక్షణ
(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గం నుండి ఓట్లను తొలగించడానికి జరిగిన ప్రయత్నాల వివరాలను ఆయన ఉదహరిం చారు. ఆటోమేటెడ్ సాఫ్ట్‌వేర్ ఉపయోగించి మోసపూరిత పద్ధతిలో ఓటర్లను చేర్చారని ఆరోపిస్తూ మహారాష్ట్రలోని రాజురా నియోజకవర్గంలో జరిగిన ఉదాహరణను కూడా వెల్లడించారు. ఇదే వ్యవస్థ ద్వారా కర్నాటకలోనే కాకుండా మహారాష్ట్ర, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లలో కూడా ఇదే పద్ధతి పాటించారని విమర్శించారు. వీటికి సంబంధించి తమ వద్ద రుజువులు ఉన్నాయన్నారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిని మాదిరిగా సిఇసి జ్ఞానేష్ కుమార్ తన పని తాను చేయాలని, ఆధారాలను తప్పకుండా కర్నాటక సిఐడికి ఇవ్వాలన్నదే తమ డిమాండ్ అని రాహుల్ ఉద్ఘాటించారు. అలంద్ ఉదాహరణ గురించి మాట్లాడుతూ బలమైన కాంగ్రెస్ బూత్‌లే లక్ష్యంగా ఓటర్ల తొలగింపులు జరిగాయని మండిపడ్డారు. గరిష్టంగా తొలగింపులు జరిగిన టాప్ 10 బూత్‌లు కాంగ్రెస్‌కు బలమైన స్థానాలని, 2018లో 10 బూత్‌లలో ఎనిమిదింటిని కాంగ్రెస్ గెలుచుకుందన్నారు. ఇది యాదృచ్ఛికం కాదని, ప్రణాళికాబద్ధమైన ఆపరేషన్ అని ఆయన ఆరోపించారు. ఎన్నికలు ఎలా రిగ్గింగ్ చేయబడుతున్నాయో దేశంలోని యువతకు ప్రదర్శించడంలో ఇప్పుడు తాను వెల్లడించిన విషయాలు మరో మైలురాయి అని అన్నారు. సిఇసి జ్ఞానేష్ కుమార్ తీవ్ర వ్యాఖ్యలు చేయబోతున్నానన్నారు. ఈ విషయాన్ని తేలికగా చెప్పడం లేదని, తాను ఒక ప్రతిపక్షనేత అనిఅన్నారు. ఓటు వేసేవారిని, భారత ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసిన ప్రజలను ఇసిసి రక్షిస్తోందని ఆరోపించారు. భారతదేశం అంతటా లక్షలాది మంది ఓటర్లను తొలగించేందుకు ఎవరో క్రమపద్ధతిలో లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. కర్ణాటకలోని అలంద్‌లో, ఎవరో 6,018 ఓట్లను తొలగించడానికి ప్రయత్నించారు, యాదృచ్ఛికంగా పట్టుబడ్డారు, కాంగ్రెస్ ఓటర్ల పేర్లు క్రమపద్ధతిలో తొలగించబడుతున్నాయన్నారు. తన అంకుల్ ఓటును తొలగించినట్లు ఓ బూత్ స్థాయి అధికారిణి గమనించారని, తమ పొరుగువాడే ఓటును తొలగించాడని గుర్తించారన్నారు. ఈ విషయమై తన పొరుగువాడిని ప్రశ్నించగా తనకు తెలియదని, వేరే ఏదో శక్తి ఈ ప్రక్రియను హైజాక్ చేసి ఓటును తొలగించారని తేలిందన్నారు. అదృష్టవశాత్తూ అది దొరికిపోయిందని రాహుల్‌గా పేర్కొన్నారు.

ఓటర్లుగా 6,018 దరఖాస్తులు దాఖలు చేయబడ్డాయని, ఈ దాఖలు కర్ణాటక వెలుపల నుండి మొబైల్ నంబర్‌లను ఉపయోగించి చేశారన్నారు. ఓటును తొలగించడానికి ప్రయత్నించిన ఓటరును, తొలగింపును పూర్తి చేయడానికి పేరు ఉపయోగించిన వ్యక్తిని కూడా గాంధీ వేదికపైకి పిలిచారు. ఇద్దరూ దాని గురించి తమకు తెలియదని ఖండించారు. సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి ఓటర్లను తొలగిస్తున్నారని, ఈ విషయమైన కర్నాటకలో దర్యాప్తు కొనసాగుతోందని, సిఐడి 18 నెలల్లో ఎన్నికల కమిషన్‌కు 18 లేఖలు పంపిందని,ఈ దరఖాస్తులు ఎక్కడ నింపబడ్డాయో ఐపి, ఒటిపి ట్రయల్స్ వంటి కొన్ని సాధారణ విషయాలను కోరిందని గాంధీ చెప్పారు. అయితే ఎన్నికల సంఘం ఇవ్వడం లేదన్నారు. ఎందుకంటే ఈ ఆపరేషన్ ఎక్కడి నుంచి జరిగింతే తమకు తెలుస్తుందని భయపడుతున్నారన్నారు. ఇలా చేస్తున్న వారిని జ్ఞానేష్ కుమార్ రక్షిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇలా చేస్తున్నది ఎవరు చేస్తున్నారో ఇసికి తెలుసు.

ఇదే విషయాన్ని భారతదేశంలోని ప్రతి యువకుడు తెలుసుకోవాలని కోరుకుంటున్నానన్నారు. కాంగ్రెస్ నాయకుడు తన పార్టీ నిర్వహిస్తున్న 'ఓటు చోరీ'పై పరిశోధన, ప్రజెంటేషన్లకు రెండు మూడు నెలలు పడుతుందని అన్నారు.

## కాలనీలా.. కాలువలా?
(మొదటి పేజీ తరువాయి)

చెందాడు. అంబర్‌పేటలో వరద పోటెత్తండంతో బైకులు వరదలో కొట్టుకుపోయాయి. బాగ్‌లింగంపల్లి శ్రీరాంనగర్ బస్తీ వరదనీటిలో చిక్కుకుంది. చిక్కడపల్లిలో నూ లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయం అయ్యాయి. ఆదివారం కురిసిన వర్షానికి ముగ్గురు వ్యక్తులు నాలాల్లో పడి గల్లంతు కాగా, అఫ్జల్‌సాగర్‌లో పడిపోయిన అర్జున్ అనే యువకుడిని 85 కిలోమీటర్ల సంగం దగ్గర మృతిదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరి అచూకి ఇప్పటికీ లభించలేదు. వరుస వర్షాలు హైదరాబాద్ నగర వాసులకు భీకర పరిస్థితులు చూపిస్తున్నాయి. గురువారం సాయంత్రం నగరంలో మరోసారి భారీ వర్షం కురిసింది. ఉన్నట్టుండి ఒక్కసారిగా వర్షం దంచికొట్టడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారు. రదహదారులను వరదనీరు ముంచేత్తడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సాయంత్రం ఒక్కసారిగా కురిసిన వర్షంతో స్కూళ్లు, కళాశాలలు, కార్యాలయాల నుంచి ఇళ్లకు వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కీలక ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడి అవస్థలు ఎదుర్కున్నారు. నగర వ్యాప్తంగా ఎక్కడ చూసిన వరదనీటితో ట్రాఫిక్ స్తంభించిపోయిన దృశ్యా లే కనిపించాయి. ఐటీ కారిడార్‌తో పాటు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. జిహెచ్‌ఎంసి, హైడ్రా యంత్రాంగం సహాయక చర్యలు చేపట్టాయి. మోటర్లతో రోడ్లపై నిలిచిన వరదనీటిని తొలగింపు చర్యలు చేపట్టారు.

**నదులను తలపించిన రహదారులు..**

విస్తారంగా కురుస్తున్న వానలతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వరదనీటితో రోడ్లు నదులను తలపించాయి. రహదారులు జలమయం కావడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంజాగుట్ట మోడల్ హౌస్ ముందు రహదారి చెరువులా మారిపోయింది. మోకాలి లోతు నీరు రావడంతో వాహదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సోమాజిగూడ సర్కిల్‌కు ఎగువ నుంచి



భారీగా వర్షపు నీరు వరదలా వస్తోంది. దీంతో ఖైరతాబాద్, సోమాజిగూడ ప్రాంతాల్లో ట్రాఫిక్ పూర్తిగా నిలిచిపోయింది. హిమాయత్ నగర్ ఉర్దు గల్లీ సమీపంలో ప్రధాన రహదారిపై వరదనీరు పోటేత్తడంతో వాహనాలు నెమ్మదిగా కదిలాయి. దీంతో పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించిపోయింది. ట్రాఫిక్ పోలీసులు వాహనాలను ట్రాఫిక్‌ను క్రమబద్దీకరిస్తూ, రాత్రి వరకు శ్రమించారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, శ్రీనగర్‌కాలనీ, కృష్ణానగర్, యూసుఫ్‌గూడ, ఎస్‌ఆర్‌నగర్, అమీర్‌పేట, బోరబండ, చార్మినార్, బహదూర్‌పుర, చాంద్రాయణగుట్ట, యాకుత్‌పుర, ఫలక్ నుమా, బార్కస్, మలక్‌పేట్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్.బి.నగర్, ఉప్పల్, తార్నాక, సికింద్రాబాద్, ముషీరాబాద్, నారాయణగూడ, హిమాయత్ నగర్, లిబర్టీ, ఖైరతాబాద్, లక్డీకాపూల్, పంజాగుట్ట ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. మరోవైపు సుచిత్ర, కొంపల్లి, గండిమైసమ్మ, దుండిగల్, గుండ్లపోచంపల్లి, సూరారం, జీడిమెట్ల, చింతల్, షాపూర్ నగర్, గాజుల రామారం, జగద్గిరిగుట్ట, బాలానగర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.

**అత్యధికంగా ముషీరాబాద్‌లో 19 సెం.మీ వర్షపాతం..**

అత్యధికంగా ముషీరాబాద్‌లో 19 సెం. మీ వర్షపాతం నమోదైంది. క్లౌడ్‌బర్స్ట్‌ను తలపించేలా కురిసిన వర్షానికి ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. రోడ్లపై భారీగా నీరు నిలువడంతో ట్రాఫిక్ స్తంభించింది. చిలకలగూడలో 14.7, మోండా మార్కెట్‌లో 14.6, హెచ్‌సియులో 14.4, బేగంపేట్‌లో 13.5, లిం గంపల్లిలో 13, ఖైరతాబాద్‌లో 12.5, శ్రీ నగర్ కాలనీ 11.1, షేక్‌పేట్‌లో 10.8, చందానగర్‌లో 10.2, కాప్రాలో 9.4, బిహెచ్‌ఎల్‌లో 8.8, కూకట్‌పల్లిలో 9.5, మూసాపేట్ లో 8.6, సెంటీ మీటర్ల వర్షపాతం నమోదై నట్లు వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : మంత్రి పొన్నం ప్రభాకర్**

హైదరాబాద్‌లో మరోసారి భారీ వర్షం కురుస్తుండడంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జిహెచ్‌ఎంసి, హైడ్రా, పోలీస్, విద్యుత్ వివిధ విభాగాల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. 3రోజుల్లో పడాల్సిన వర్షం 30 నిమిషాల్లోనే తక్కువ సమయంలో ఎక్కువ వర్షం కుంభవృష్టి పడుతుండటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. అత్యవసరమైతేనే ఇళ్లలో నుండి బయటకు రావాలని నగర ప్రజలకు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి వరద నీరు చేరుతున్న ప్రాంతాల్లో సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు ఎక్కడ ఇబ్బందులు ఉన్న వెంటనే స్పందించాలన్నారు. మ్యాన్ హోల్ వద్ద జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.



**మరో మూడురోజులు భారీ వర్షాలు**

రాష్ట్రంలో రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరించారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశామని తెలిపారు. దక్షిణ ఇంటీరియర్ కర్నాటక నుంచి తమిళనాడు మీదుగా కొమోరిన్ ప్రాంతం వరకు సగటున సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి విస్తరించిందని ఉందని తెలిపారు. మధ్యప్రదేశ్ మధ్య ప్రాంతాల నుంచి పశ్చిమమధ్య ఆనుకొని ఉన్న నైరుతి బంగాళాఖాతం వరకు తూర్పు విదర్భ, తెలంగాణ, దక్షిణ తెలంగాణ, దక్షిణ కోస్తాంధ్ర మీదుగా సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ద్రోణి కొనసాగుతుందన్నారు. దీని ప్రభావంతో గురువారం సూర్యాపేట, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయన్నారు. అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పారు. శుక్ర, శనివారాల్లో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని చెప్పారు. గడిచిన 24గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు దంచికొట్టాయి. మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, సంగారెడ్డి, సిద్దిపేట, హైదరాబాద్, పలు పలుచోట్ల భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా ముషిరాబాద్ పరిధిలోని భోలక్‌పూర్‌లో 15.5 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ వివరించింది.



# జనరల్
STATE & REGIONAL NEWS

## ఆలమట్టిపై కర్నాటక దూకుడును రేవంత్ రెడ్డి అడ్డుకోవాలి : వినోద్

ప్రజాపక్షం/హైదరాబాద్ : ఆలమట్టి ఎత్తు పెంచే విషయమై సుప్రీం కోర్టు స్టే పెండింగ్‌లో ఉండగానే ఆలమట్టి ఎత్తును పెంచేందుకు కర్నాటక ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, దీనిపైన రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని బిఆర్‌ఎస్ మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. ఆలమట్టి ప్రాజెక్టు విస్తరణ కోసం లక్షా 33 వేల ఎకరాల భూ సేకరణ చేపట్టాలని కర్నాటక మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయించిందన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వినోద్ కుమార్ మాట్లాడుతూ భూ సేకరణ కోసం రెండేళ్లలో రూ.70వేల కోట్లను ఖర్చుపెట్టాలని కర్నాటక లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఆలమట్టిపైన కర్నాటక ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తీసుకుని రెండు రోజులు అవుతున్నప్పటికీ సిఎం రేవంత్ రెడ్డి ఇంకా స్పందించలేదన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంఎల్‌ఎ పి.శశిధర్ రెడ్డి, బిఆర్‌ఎస్ లీగల్ సెల్ ప్రతినిధులు సి.కళ్యాణ్ రావు, లలిత రెడ్డి పాల్గొన్నారు



## రైతుల సంక్షేమానికి రూ.2కోట్లు విరాళం

ప్రజాపక్షం/హైదరాబాద్ : మిర్యాలగూడ ఎంఎల్‌ఎ బత్తుల లక్ష్మారెడ్డి తన కుమారుడి వివాహ విందును రద్దు చేసి అందుకు సంబంధించిన రూ.2కోట్లను తన నియోజకవర్గంలోని రైతుల సంక్షేమానికి ఖర్చు చేసేందుకు ప్రభుత్వానికి అందజేశారు. ఇందుకు సంబంధించిన రూ.2కోట్ల చెక్కును ఎంఎల్‌ఎ బత్తుల లక్ష్మారెడ్డి, ఆయన కుమారుడు సాయి ప్రసన్న, కోడలు వెన్నెల ఇతర కుటుంబ సభ్యులు గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి అందజేశారు. ఎంఎల్‌ఎ లక్ష్మారెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. రూ.2కోట్లను తన నియోజకవర్గంలోని రైతుల కోసం ఖర్చు చేయాలని, లక్ష మంది రైతులకు ఒక్కో యూరియా బస్తా ఉచితంగా అందజేయాలని ఎంఎల్‌ఎ లక్ష్మారెడ్డి సిఎం రేవంత్ రెడ్డిని కోరారు. మిర్యాలగూడ లో భారీ ఎత్తున తన కుమారుడి రిసెప్షన్ ఏర్పాటు చేయాలని ఎంఎల్‌ఎ లక్ష్మారెడ్డి భావించారు. అయితే రిసెప్షన్‌ను రద్దు చేసుకుని ఆ డబ్బును రైతుల కోసం ఖర్చు చేయడానికి ఎంఎల్‌ఎ ముందుకు వచ్చారు.

## డ్రగ్స్ నివారణ అందరి బాధ్యత

మంత్రి జూపల్లి కృష్ణ రావు



ప్రజాపక్షం/హైదరాబాద్: యువత జీవితాలకు ప్రమాదకరంగా మారిన మాదకద్రవ్యాల నివారణ సమాజంలో అందరి బాధ్యత అని రాష్ట్ర పర్యాటక, ఆబ్కారీ, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా నాట్యమండలి గురువారం హిమాయత్ నగర్ మఖ్దూమ్ భవన్‌లో నిర్వహించిన మాదకద్రవ్యాల వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు కళారూపాల వర్క్‌షాప్‌ను మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజానాట్యమండలి నాటక బృందం మాదకద్రవ్యాల నివారణ మరియు అవగాహన కల్పించడానికి రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల వద్ద తమ కళారూపాలను ప్రదర్శించడం అభినందనీయమన్నారు. మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క హానికరమైన ప్రభావాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ఈ సమస్యను ఎదుర్కోవడంలో కళాకారులూ కీలకపాత్ర పోషించాలన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను అన్ని వసతులు, సౌకర్యాలతో నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. దీనిపైనా ప్రజలలో చైతన్యం కల్పించే దిశగా వీధినాటకాలను, కళారూపాలను ప్రదర్శించాలని తెలంగాణ ప్రజానాట్య మండలి కళాకారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని, ప్రభుత్వ వైద్యంపై ముఖ్యమంత్రి రేవంతారెడ్డి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారని అన్నారు. ప్రజలు ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి అప్పుల పాలు కావద్దని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందాలని కోరారు. అంతకు ముందు ప్రజా నాట్యమండలి కళాకారులు ప్రదర్శించిన "ఎంజాయ్ పేరుతో గంజాయి వద్దురా", "కార్పొరేట్ వద్దురా ప్రభుత్వ ఆసుపత్రులు ముద్దురా" అనే రెండు వీధి నాటకాలను మంత్రి జూపల్లి కృష్ణారావు తిలకించి అభినందించారు.



తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సలహామండలి సభ్యులు పల్లె నరసింహ ఆధ్వర్యంలో కళారూప ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి.నరసింహా, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేణి శంకర్, సిపిఐ ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.ఛాయాదేవి, సమితి సభ్యుడు మరుపాక అనిల్ కుమార్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి బి.స్టాలిన్, ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కె.శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కె.లక్ష్మీ నారాయణ, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సలహా మండలి సభ్యుడు పల్లె నరసింహతోపాటు పలువురు కళాకారులు పాల్గొన్నారు.

## మంథనిలో సిబిఐ విచారణ

అడ్వకేట్ దంపతుల హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన బృందం

తండ్రి నుంచి వివరాల సేకరణ


పెద్దపల్లి/ప్రజాపక్షం : అడ్వకేట్ గట్టు వామన్‌రావు దంపతుల జంట హత్య దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం సిబిఐకి అప్పగించిన విషయం అందరికీ తెలిసిందే. అడ్వకేట్ వామన్‌రావు దంపతుల హత్య కేసులో సిబిఐ విచారణ ప్రారంభమైంది. గురువారం పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగులో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అధికారులు విచారణ చేపట్టారు. హైకోర్టు న్యాయవాదులు గట్టు వామన్‌రావు దంపతుల హత్య కేసులో ఏడుగురు నిందితులు బెయిల్‌పై ఉన్నారు. వామన్‌రావు దంపతుల హత్య కేసులో మాజీ ఎమ్మెల్యే హస్తం ఉందని తండ్రి కిషన్‌రావు ఆరోపణల నేపథ్యంలో సిబిఐ అధికారులు విచారణ ప్రారంభించారు. అనంతరం మంథని కోర్టు ప్రాంగణంలో వామన్ రావు తండ్రి కిషన్ రావు, వామన్‌రావు తమ్ముడు చంద్రశేఖర్ నుంచి వివరాలను సిబిఐ అధికారులు సేకరించారు. హత్య జరిగిన ప్రదేశాన్ని సిబిఐ బృందం పరిశీలించింది. మంథనికి సిబిఐ ఎంట్రీ ఇవ్వడంతో ఏం జరుగుతుందోనని రాష్ట్రం, జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.



## భూస్వామ్య వ్యవస్థకు పరాకాష్ఠ విడిసిలు

రాజ్యాంగ విరుద్ధమైన విడిసిలను రద్దు చేయాలి

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



ప్రజాపక్షం/హైదరాబాద్ : భూస్వామ్య వ్యవస్థకు పరాకాష్ఠ గ్రామ అభివృద్ధి కమిటీ (విడిసి)లు అని, విడిసిల పేరుతో ఆధిపత్య కులాల దాడులను అరికట్టాలని వ్యవహరిస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజ్యాంగ విరుద్ధమైన విడిసిలను రద్దు చేయాలని ఆయన కోరారు. విడిసిల బాధితులను త్వరలోనే కలిసి నిజామాబాద్‌లో ఉన్న విడిసిల బాధితులకు అండగా ఉంటామని, విడిసిల చర్యలకు వ్యతిరేకంగా ఉద్యమించడానికి పూర్తి భరోసాను సిపిఐ అందిస్తుందని ఆయన తెలిపారు. ఈమేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నిజామాబాద్ జిల్లాలో విడిసిల దౌర్జన్యాలు, వారు చేస్తున్న దాడుల పట్ల అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆయన విమర్శించారు. విడిసిల పేరుతో ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాలలో ఊరూర ఆగడాలు, అరాచకాలు ఆగడంలేదన్నారు. పిప్రీ, జక్రంపల్లి, కొలిపాక్, రామన్నపేట, దేగాం, సావెల్, చెంగల్, గుమ్మిర్యాల్, దొంచంద తదితర అనేక గ్రామాల్లో విడిసిల చర్యలకు అడ్డూ అదుపు లేకుండా పోయిందన్నారు. కుల వృత్తులపై, ఇతర ఉత్పత్తి కులాలపై దాడులు, సాంఘిక బహిష్కరణలు, వెలివేతలు చేయడం అత్యంత దారుణమన్నారు. బిసి వృత్తిదారులైన గౌడ (గీతా కార్మిక వృత్తి), గంగపుత్ర (మత్స్యకార వృత్తి), రజక (దోబి), నాయి బ్రహ్మణ (మంగళి), యాదవ (గొర్ల కాపరి), అరె కటిక, ముదిరాజ్, మాదిగ, ఎంబిసి, ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి తదితర కులాలపై విడిసిలు దాష్టీకాలు చేస్తూ వృత్తిదారుల వృత్తి చేసుకున్నందుకు లక్షల రూపాయలు బలవంతంగా వసూలు చేస్తున్నవారిపై అధికార యంత్రాంగం చర్యలు చేపట్టకపోవడం సిగ్గుచేటన్నారు. విడిసిలు అడిగినంత సొమ్మును ఇవ్వనట్లయితే వారిపై ద్వేషాన్ని పెంచుకుని వారిని గ్రామం నుంచి సాంఘిక బహిష్కరణకు గురిచేస్తున్నారని తెలిపారు. దేశ పౌరుల ప్రాథమిక హక్కులను, భారత రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నా కనీసం అధికార యంత్రాంగం స్పందించకపోవడం అత్యంత విచారకరమన్నారు. భారత రాజ్యాంగాన్ని కాలరాస్తూ విడిసి పేరుతో సమాంతర వ్యవస్థలను నడుపుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విడిసిలలో ఉన్న మిగతా కులాలు స్వచ్ఛందంగా బయటకి రావాలని యన కోరారు. ఇటీవల నిజామాబాద్ జిల్లా, ఏర్గట్ల మండలం, తాళ్ళారాంపూర్ గ్రామంలో గీత వృత్తిదారులైన గౌడ, మాల కులస్తులను 'అర్ధాల్' (ఉర్దూ పదం) పేరుతో లక్షల రూపాయలు డిమాండ్ చేస్తున్నారని, వారి సొంత వ్యవసాయక్షేత్రాల్లో పెంచుకుంటున్న గీత వనంలోని కల్లును తాగరాదని నిషేధం విధించారని, కల్లు తాగిన వారికి జరిమానా విధించారని ఆయన వివరించారు. తాజాగా విడిసిల మాట వినలేదని, వారు అడిగిన డబ్బు ఇవ్వలేదని ద్వేషంతో శ్రీరాముని గుడిలో గౌడ కులస్తుల ఆడబిడ్డలు శ్రీరామనవమి సందర్భంగా కుంకుమార్చన చేస్తున్న సందర్భంలో వారిని గుడిలో నుండి వెలివేశారని సత్యం తెలిపారు. అంతటితో ఆగకుండా గీత వనాన్ని (ఈత, తాటి వనాన్ని) మొత్తం కాల్చి వేసి వారి జీవనాధారం లేకుండా చేశారని, ఇటీవల గౌడ సంఘంపై దాడికి పాల్పడ్డారని, ఈ విషయంలో వారి అహంకార ధోరణి పరాకాష్ఠగా మారిందన్నారు. ఈ క్రమంలో 53 గౌడ కులస్తులు, 7 ఎస్‌సి కులస్తుల కుటుంబాలను సాంఘిక బహిష్కరణ చేశారని తెలిపారు. ఇప్పటికైనా విడిసిలలో ఉండే ఆధిపత్య కులాలు ఇతర కులాలపై చేస్తున్న దాడి, దౌర్జన్యాలను మానుకోవాలని నెల్లికంటి సత్యం హెచ్చరించారు.

## వైద్య విద్యపై ప్రభుత్వం దృష్టి సారించాలి

ప్రభుత్వ హాస్పిటల్స్‌ను బలోపేతం చేస్తే.. ప్రైవేట్ హాస్పిటల్‌కు ఆరోగ్యశ్రీ నిధులను ఇవ్వాల్సిన అవసరం ఉండదు

నల్లగొండలోని క్యాంపు కార్యాలయంలో గుత్తా 'చిట్ చాట్'



ప్రజాపక్షం/నల్లగొండ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గురువారం నల్లగొండలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిట్ చాట్ కార్యక్రమంలో గుత్తా మాట్లాడుతూ వైద్యరంగానికి ప్రభుత్వం ప్రతి ఏటా దాదాపు 1200 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంది. ఆరోగ్యశ్రీ, సిఎంఆర్ఎఫ్ పథకాలపై మరోసారి సమీక్ష నిర్వహించాలన్నారు. గతంలో ప్రభుత్వ వైద్య వసతులు తక్కువగా ఉండటం కారణంగా పేదలకు ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స కోసం ఆరోగ్య శ్రీ పథకాన్ని అమలు చేశారని తెలిపారు. కానీ నేడు తెలంగాణలోని 32 జిల్లాల్లో ప్రభుత్వ హాస్పిటల్స్ నిర్మించడం జరుగుతుందని అదేవిధంగా హైదరాబాద్ పట్టణంలో మరో నాలుగు పెద్ద ప్రభుత్వ హాస్పిటల్స్ నిర్మాణంలో ఉన్నాయన్నారు. ఈ ప్రభుత్వ హాస్పిటల్స్‌ని అభివృద్ధి చేసి ఆయా హాస్పిటల్స్‌లో పనిచేసే డాక్టర్లకు ప్రోత్సహకాలు ఇచ్చి, మెరుగైన వైద్య సేవలు అందించేలా చూడాలని ప్రభుత్వానికి సూచించారు. హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్ మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలోని 32 జిల్లా కేంద్రాల్లోని హాస్పిటల్స్‌ని బలోపేతం చేయాలన్నారు. ప్రైవేట్ హాస్పిటల్‌కి ఆరోగ్యశ్రీ నిధులను ఇవ్వాల్సిన అవసరం అప్పుడు ఉండదని, ఈ నిధులను ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయడానికి వినియోగిస్తే బాగుంటుంది అని తన అభిప్రాయమని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో కూడా ప్రభుత్వం ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ స్కూల్స్, కాలేజీలు, ప్రభుత్వ విద్యాసంస్థలు మెరుగుపరచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో, ప్రభుత్వ విద్యా సంస్థలలో పని చేసే ఉద్యోగులు బాధ్యతాయుతంగా తమ కర్తవ్యాలను నిర్వర్తించాలని కోరారు. ఎమోషనల్‌గా ఉన్నపరిస్థితుల్లో కవిత తన శాసనమండలి సభ్యత్వాన్నిరద్దు చేయాలని తనకు లేఖ పంపించారని చెప్పారు. మానసికంగా ఒత్తిడి ఉన్నకారణంగా పంపించిన రాజీనామా లేఖపై పునరాలోచించుకోవాలని తాను సూచించినట్లు చెప్పారు.

## ఓయు ప్రొఫెసర్ల పదోన్నతులలో పారదర్శకత

ఎఐఎస్‌ఎఫ్ అధ్యక్షుడు లెనిన్, కార్యదర్శి నెల్లిసత్య

ప్రజాపక్షం/హైదరాబాద్: ఉస్మానియా యూనివర్సిటీ (ఓయు) ప్రొఫెసర్ల పదోన్నతులలో పారదర్శకత పాటించాలని, గతంలో జరిగిన అక్రమాలపై ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ తిరుపతి రావు కమిటీ రిపోర్టును బహిర్గతం చేయాలని ఎఐఎస్‌ఎఫ్ అధ్యక్షుడు లెనిన్, కార్యదర్శి నెల్లిసత్య డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) నిబంధనల ప్రకారం సిఎఎస్ (కెరియర్ అడ్వాన్సెమెంట్ స్కీం ) ద్వారా ఆయా యూనివర్సిటీలు ప్రొఫెసర్ల పదోన్నతులు చేపట్టవచ్చన్నారు. ఈ నెల సెప్టెంబర్ 16 నుండి అసిస్టెంట్ ప్రొఫెసర్ నుండి అసోసియేట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ నుండి ప్రొఫెసర్ అలాగే ప్రొఫెసర్ నుండి సీనియర్ ప్రొఫెసర్ల పదోన్నతులకు ఇంటర్వ్యూల ప్రక్రియ కొనసాగుతున్నాయని, వీటన్నింటిని పరిగణలోకి తీసుకుని, గత తరహా అక్రమాలు జరగకుండా, నాణ్యమైన పరిశోధనలు చేసి, అర్హులైన వారికి పక్షపాత ధోరణి లేకుండా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. పదోన్నతుల విషయంలో గతంలో జరిగిన అక్రమాలపైన ఎఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్నత విద్యను ప్రక్షాళన చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. గతంలో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, లేదంటే యూనివర్సిటీకి వివిధ పరిశోధన సంస్థల నుంచి వచ్చే రీసర్చ్ గ్రాంట్స్ కోల్పోయే ప్రమాదం ఉంటుందని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని లెనిన్, నెల్లిసత్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మీడియా సమావేశంలో ఎఐఎస్‌ఎఫ్ నాయకులు అశ్వన్, రమేష్,సుమన్, హరీష్ పాల్గొన్నారు..



## తెలంగాణ సంప్రదాయ పండుగ బతుకమ్మ

టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

ప్రజాపక్షం/హైదరాబాద్: తెలంగాణ సంప్రదాయం బతుకమ్మ పండుగ అని టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు. గాంధీ భవన్‌లో గురువారం మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపి హనుమంతరావుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ శ్రేణులు ఎంగిలి పువ్వు నుండి సద్దుల బతుకమ్మ వరకు ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్ళాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో కొందరు బతుకమ్మను రాజకీయం చేశారని, రకరకాల పాటలతో బతుకమ్మ ను రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. నిజానికి ఇది తెలంగాణ పండుగ... తెలంగాణ సంప్రదాయం అని మరోసారి గుర్తుచేశారు. బతుకమ్మ పండుగలో ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా జరుపుకోవాలన్నారు. బతుకమ్మ కుంటను కాపాడటంలో రేవంత్ రెడ్డి, హనుమంతు రావు పాత్ర కీలకం అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ పూల పండుగ మాత్రమే కాదు , ఆడబిడ్డలను గౌరవించుకునే పండుగ అని అన్నారు. బతుకమ్మ తెలంగాణ ఆత్మగౌరవానికి, ప్రత్యేక సాంస్కృతిక అస్తిత్వానికి ప్రతీక అన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా గౌరవిస్తుందన్నారు. ప్రకృతితో మమేకమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ఔన్నత్యాన్ని బతుకమ్మ పండుగను మరోసారి విశ్వ వ్యాప్తంగా చాటాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. సెప్టెంబర్ 21 తేదీ నుంచి 30 వరకు జరిగే వేడుకల్లో మహిళంతా పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ స్ఫూర్తిని మరోసారి లోకానికి చాటాలన్నారు.

**30 ఏళ్లుగా బతుకమ్మ కుంటలో ఆడకుండా చేశారు**

**మాజీ ఎంపి హనుమంతరావు**

బతుకమ్మ కుంటలో 30 ఏళ్లుగా బతుకమ్మ ఆడకుండా చేశారని..గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ఎంతోమందిని అడిగినా పట్టించుకోలేదని మాజీ ఎంపి హనుమంతరావు అన్నారు. కవిత ఎక్కడో విదేశాల్లో ఆడుతది...కానీ బతుకమ్మకుంట రాలేదని ఎద్దేవ చేశారు. బిఆర్‌ఎస్ పార్టీ నాయకుడు బతుకమ్మకుంటను కబ్జా చేశాడని ఆరోపించారు.

## 42% బిసి రిజర్వేషన్ తర్వాతే ఎన్నికలు నిర్వహిస్తాం

యూరియా కొరత సృష్టించేది బిఆర్ఎస్, బిజెపి

సోషల్ మీడియా వేదికగా బిఆర్ఎస్ విమర్శలు : వైరాలో మంత్రి సీతక్క



ప్రజాపక్షం/వైరా : తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కై పనిచేస్తున్నారని వారు యూరియా కొరత సృష్టిస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. గురువారం సత్తుపల్లి నుంచి హైదరాబాద్ వెళుతున్న సీతక్క మార్గమద్యంలో వైరాలోని కాంగ్రెస్ నాయకుడు చెరుకూరి కిరణ్ ఇంట్లో తేనేటి విందుకు మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతక్క విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాట ఇచ్చిన ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం 42% బిసి రిజర్వేషన్ ఇచ్చి పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల తమను అన్నారు. టిఆర్ఎస్ నాయకులు యూరియా కొరతను సృష్టించి ప్రజలను మోసం చేస్తున్నారని ప్రజలు వారి మాటలు నమ్మవద్దని అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై సోషల్ మీడియా, యూట్యూబ్‌లను వాడుకొని బిఆర్ఎస్ నేతలు అబద్ధపు ప్రచారాలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో హుందాతనంగా ప్రతిపక్షం బిఆర్ఎస్ నేతలు వ్యవహరించడంలేదని ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ పదేళ్ల హయాంలో పేద ప్రజల ఆత్మగౌరవమైన రేషన్‌కార్డును ఒక్కరికీ కూడా ఇవ్వని వాళ్లు యూరియాను అడ్డుపెట్టుకొని డ్రామాలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి యూరియా కేటాయింపులు కేంద్రం నుంచి రావాల్సిందనే విషయం ప్రజలందరికీ తెలుసని చెప్పారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ కుమ్మక్కై కావాలనే యూరియా కొరత సృష్టిస్తున్నాయని ఆరోపించారు. యూరియా కొరత అంశాన్ని కాంగ్రెస్ పార్టీపై నెపలంగా మోపి రైతుల్లో ప్రజల్లో వ్యతిరేకత తీసుకురావాలని, బిజెపి, బిఆర్ఎస్ కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ల లాంటివని స్పష్టం చేశారు. ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సిరెడ్డి, చెరుకూరి కిరణ్, జవ్వాజి నాగరాజు, సూర్యదేవర శ్రీధర్, మరికంటి శివ, బోళ్ల గంగారావు, కర్నాటి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



## రైల్ టికెట్‌కు ఇక 'క్యూ' అక్కర్లేదు

### యూటిఎస్ మొబైల్ యాప్ ద్వారా టికెట్లు జారీ

### ద.మ.రైల్వే చీఫ్ పిఆర్‌ఒ ఎ.శ్రీధర్

ప్రజాపక్షం/హైదరాబాద్ : వరుస పండగల సీజన్‌తో రైల్వే స్టేషన్‌లలో క్యూలో నిలబడి అన్‌రిజర్వ్ టిక్కెట్లను కొనాల్సిన పనిలేదు. వారి సౌకర్యార్థం రైల్వే శాఖ కొత్త విధానాన్ని గురువారం నుంచి ప్రవేశపెట్టింది. ఇందుకు సంబంధించిన వివరాలను దక్షిణ మధ్య రైల్వే చీఫ్ పిఆర్ఒ ఎ.శ్రీధర్ వెల్లడించారు.యూటిఎస్ మొబైల్ యాప్ ద్వారా రైల్వే టికెట్లు క్షణాల్లో ఖరీదు చేసుకోవచ్చని తెలిపారు. ఇందుకోసం రైల్వే స్టేషన్ ఆవరణలో ఎంపిక చేయబడిన వ్యక్తులు ధరించిన జాకెట్ల వెనుక భాగంలో ముద్రించబడిన క్యూ.ఆర్ కోడ్‌ను 'యూ.టి.ఎస్ ' యాప్‌తో స్కాన్ చేయడం ద్వారా జనరల్ టిక్కెట్లను క్షణాల్లో కొనుగోలుచేసే ఏర్పాటు కల్పించారు. ప్రయోగాత్మకంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఈ విధానాన్ని ప్రారంభించారని శ్రీధర్ పేర్కొన్నారు. దక్షిణ మధ్య రైల్వే ప్రయాణీకులకు సౌకర్యాలు కల్పించడానికి, రిజర్వ్ చేయని టిక్కెట్లను సౌకర్యవంతంగా కొనుగోలు చేయడానికి, 'యూ.టి.ఎస్ ' మొబైల్ అప్లికేషన్‌ను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ యాప్‌కు రైలు వినియోగదారుల నుండి విశేషమైన సానుకూల స్పందన వస్తోందని, ఈ యాప్‌ను ఉపయోగించే ప్రయాణికుల సంఖ్య క్రమంగా పెరుగుతోందన్నారు. ఆధునిక టికెటింగ్ వ్యవస్థలో యూ.టి.ఎస్ యాప్ ఒక పెద్ద ముందడుగన్నారు. భారతీయ రైల్వేలలో భారీ సంఖ్యలో ప్రయాణించే అన్‌రిజర్వ్డ్ ప్రయాణికులకు ఒక వరంగా మారిందని ఆయన పేర్కొన్నారు. యూ.టి.ఎస్ మొబైల్ యాప్ ద్వారా అన్‌రిజర్వ్డ్ టిక్కెట్ల అమ్మకాన్ని ప్రోత్సహించడానికి, మొబైల్ యాప్ గురించి రైలు వినియోగదారులకు మరింత చేరువ చేయడానికి జోన్ అనేక చర్యలు తీసుకుంటోంది. ఈ ముఖాముఖీ విధానం టికెట్ కౌంటర్ల వద్ద క్యూలను తగ్గించడానికి మరియు నగదు రహిత, డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడానికి సహాయపడుతుందన్నారు. ఈ సౌకర్యం జోన్‌లోని ఆరు డివిజన్‌లలోని ప్రధాన స్టేషన్లైన సికింద్రాబాద్, కాచిగూడ, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు, తిరుపతి, నాందేడ్ మొదలైన వాటిలో ప్రవేశపెట్టబడిందన్నారు. యూ.టి.ఎస్ యాప్ బహుళ భాషాలలో అందుబాటులో ఉండి ప్రయాణీకులు బుకింగ్ కౌంటర్ల వద్ద పొడవైన క్యూలలో వేచి ఉండాల్సిన అవసరం లేకుండా వారి సౌలభ్యం ప్రకారం వారి మొబైల్ ద్వారా రిజర్వ్ చేయని జర్నీ టిక్కెట్లు, ప్లాట్ ఫామ్, సీజన్ టిక్కెట్లను కొనుగోలు చేయడానికి వీలు కల్పిస్తుందని శ్రీధర్ తెలిపారు. డిజిటల్ ఇండియా చొరవకు అనుగుణంగా, ఈ యాప్ పేపర్‌లెస్ (నగదు రహిత ) లావాదేవీలను కూడా అనుమతిస్తుంది మరియు ప్రయాణీకులు ఆర్‌వాలెట్, పేటిఎం, యూ.పి.ఐ లేదా ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి వివిధ డిజిటల్ మోడ్‌ల ద్వారా చెల్లింపు చేయవచ్చు. ఆర్‌వాలెట్ ద్వారా టిక్కెట్లు కొనుగోలు చేసినప్పుడు 3శాతం బోనస్ కూడా క్రెడిట్ చేయబడుతుందని సిపిఆర్ఒ తెలిపారు.

**మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయం :: సుల్తానాబాద్**

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

**1)** E1/SLTB/03/2025-26, తేది: 18.09.2025. **2) పనుల సంఖ్య:** 07 పనులు, **అంచనా విలువ:** 13.40 లక్షలు. **3) బిడ్ డాక్యుమెంట్ లభించుట :** 19.09.2025న ఉ.11.00గం.ల నుండి. **4) బిడ్స్ దాఖలుకు ఆఖరి తేది:** 22.09.2025న మ.12.00గం.ల వరకు. **5) సాంకేతిక బిడ్ ప్రారంభ తేది & సమయం:** 22.09.2025న మ.12.01గం.ల నుండి. **6) ప్రైస్ బిడ్ ప్రారంభ తేది & సమయం:** 22.09.2025న సా.4.00గం.ల నుండి. **7) సంప్రదించవలసిన అధికారి పేరు & చిరునామా:** టి. రమేష్, కమిషనర్, సుల్తానాబాద్ మున్సిపాలిటీ, పెద్దపల్లి జిల్లా. **వివరాల కొరకు సంప్రదించండి:** టి.రమేష్, కమిషనర్, సెల్ నెం. 6309532229 మరియు పి.రాజ్ కుమార్, ఎంఎఇ. సెల్ నెం. 6305511253.

**సం/- కమిషనర్, సుల్తానాబాద్ మున్సిపాలిటీ.**

DIPR R.O. No. : 8259-PP/CL/ADVT/1/2025-26, Date: 18-09-2025

## సాగర్‌లో కెఆర్‌ఎంబి బృందం పర్యటన



ప్రజాపక్షం/నందికొండ: రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు జరుగుతున్న స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం భాగంగా గురువారం కెఆర్‌ఎంబి బృందం నాగార్జునసాగర్ లో పర్యటించారు ఈ సందర్భంగా వారు డ్యాం పరిసర ప్రాంతాలలో విద్యుత్ ఉత్పత్తి కేంద్రం వద్ద ప్ధరిశుభ్రత పనులు చేశారు. చెత్త తొలగింపు, వీధుల పరిశుభ్రత వంటి పనులను అధికారులు, సిబ్బంది, కలిసి శుభ్రం చేశారు.ఈ సందర్భంగా కెఆర్‌ఎమ్‌బి సభ్యులు జాన్ గిడ్ మాట్లాడుతూ పరిశుభ్రత అనేది ఒక రోజు పని కాదని అది అందరికీ అలవాటు కావాలన్నారు. శుభ్రత ఉంటేనే ఆరోగ్యం ఉంటుందని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే స్వేచ్ఛతాహి సేవ లక్ష్యం" అని ఆయన అన్నారు. ఆ తర్వాత వీరు శుక్రవారం పులిచింతల ప్రాజెక్టును సందర్శించనున్నారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పర్యావరణ పరిరక్షణకు అందరు కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని గాంధీ నగర్‌లో మిర్యాలగూడ మెదరు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకల్లో ఆయన ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి పాల్గొని వెదురు వస్తువులకు సంబంధించిన ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి మాట్లాడారు. మెదరి కుల వృత్తి అనేది సామాజిక బాధ్యత లాంటిదన్నారు. మెదరు కులస్థులు వెదరు వస్తువులు తయారు చేస్తూ పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతున్నారని మనమందరం కూడా ప్లాస్టిక్ వస్తువులకు దూరంగా ఉండి ప్రత్యామ్నాయంగా వెదురు వస్తువులను వాడుతూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడంతోపాటు మెదరి సోదరులకు ఉపాది కల్పించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## స్వామి రామానందతీర్థలో నైపుణ్య శిక్షణకు దరఖాస్తులు

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి నైపుణ్య శిక్షణకు స్వామి రామానంద తీర్థ నైపుణ్య యూనివర్సిటీలో దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. పట్టణ శివారు జలాల్ పురంలోని స్వామి రామానంద తీర్థ శిక్షణ సంస్థలో తెలంగాణ పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, భారత ప్రభుత్వం ద్వారా నిర్వహింపబడే దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన ఉపాధి అధారిత సాంకేతిక శిక్షణా కార్యక్రమాలలో స్వల్పకాలిక మూడున్నర నెలల వ్యవధితో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి ఆధారిత శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. బీకాం అర్హతతో ఎకౌంట్స్ అసిస్టెంట్ ట్యాలీ, ఇంటర్ తో బేసిక్ కంప్యుటర్స్, డాట ఎంట్రీ ఆపరేటర్ డిజిటల్ మిత్ర, కంప్యూటర్ హార్డ్వేర్ అసిస్టెంట్, పదవ తరగతితో ఆటోమొబైల్, వీలర్ సర్వీసింగ్, ఎలక్ట్రిషియన్ డొమెస్టిక్, సోలార్ సిస్టమ్ ఇన్స్టలేషన్ సర్వీస్(ఐటిఐ చేసిన వారికి ప్రాధాన్యం)లలో శిక్షణకు దరఖాస్తులను కోరుతున్నారు. వయస్సు 1835 సంవత్సరముల మధ్య ఉండాలి. ఆసక్తి గలవారు ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్ సెట్, రెండు పాస్పోర్ట్ ఫోటోలు, ఆధార్ కార్డు, రేషన్ కార్డులతో ఈ నెల 23న మంగళవారం ఉ 10 గంటలకు సంస్థలో హాజరు కావాలని సంస్థ డైరెక్టర్ డా॥ఎన్.కిషోర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు సంబంధిత వెబ్సైట్‌ను గానీ లేదా 9133908000, 9133908111, 9133908222, 9948466111 ఫోన్ నెంబర్లకు సంప్రదించవచ్చు.

## ఎంపిఎల్ పరిశ్రమ సేవలు అభినందనీయం

ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి



ప్రజాపక్షం/చిట్యాల : నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలో పరిశ్రమలు నిర్వహిస్తున్న ఎంపిఎల్ స్టీల్ పరిశ్రమ చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంలు అన్నారు. మండలంలోని చిట్యాల, వెలిమినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఎంపిఎల్ పరిశ్రమ యాజమాన్యం బహుకరించిన వైద్య పరికరాలు, ఫర్నిచర్‌తో పాటు వాటర్ ప్లాంట్ లను వారు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సేవ చేయాలనే ఆలోచనతో ప్రతి ఒక్కరు ముందుకు వెళ్ళాలని సూచించారు. మానవ సేవే మాధవ సేవ అన్న సూక్తిని అనుసరించాలన్నారు. ఎంపిఎల్ వారు అందజేసిన వైద్య పరికరాలు ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎంతగానో ఉపయోగపడగలవన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వెంకటేశ్వర్లు, సత్య నరేష్, డి నర్సింహ్మా, మార్కెట్ కమిటి చైర్మన్ నర్రా వినోద మోహన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్ రెడ్డి, వెలిమినేడు సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాసు, గుడిపాటి లక్ష్మినర్సింహ్మా, జడల చినమల్లయ్య, ఎంపిఎల్ పరిశ్రమ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతీ గ్రామం అభివృద్ధి

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



ప్రజాపక్షం/చందంపేట: కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. జనహిత మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా గురువారం చందంపేట మండల పరిధిలోని పోల్యానాయక్ తండా గ్రామంలోని కాలనీలలో ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులతో కలిసి పర్యటించి, గ్రామ ప్రజలకు నేరుగా కలిసి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించిన ఎంఎల్‌ఏ బాలునాయక్. ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎలా అందుతున్నాయో తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ డబ్బులు అడిగితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా డబ్బులు అడిగితే నేనుగా తనకే ఫోన్ చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపిపిలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజయమ్మ పార్థివ దేహానికి కన్నీటి నివాళులు

ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలో దివంగత సీపీఐ సీనియర్ నాయకుడు పల్లె లక్ష్మారెడ్డి కుమార్తె గూడూరు విజయమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కన్నుమూయడంతో ఆమె పార్థివ దేహం పై సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పూలమాలలు వేసికన్నీటి నివాళులు అర్పించారు. విజయమ్మ తండ్రిని అనుసరిస్తూ పనిచేసిన గొప్ప మానవతామూర్తి అని అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం డి ఇమ్రాన్, సీపీఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, సీనియర్ నాయకులు దేశిడి నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రుద్ర రాములు, తోకల రాంరెడ్డి, సీపీఐ మండల కార్యవర్గసభ్యులు వీరమల్ల యాదయ్య, పల్లె మల్లారెడ్డి, పట్టణ సహాయ కార్యదర్శి పందుల యాదగిరి, సింగిల్ విండో డైరెక్టర్ ముత్యాల అంజయ్య, ఎర్రోళ్ల లింగస్వామి, పల్లె గోపాల్ రెడ్డి, ఎమ్మెల్యే గాలయ్య,పెంటయ్య, సింగపంగ రమేష్ సీపీఐ నాయకులు పాల్గొన్నారు.



# చదువుతోనే అన్నీ సాధ్యం

బాగా చదువుతే పోటీ పరీక్షలలో మంచి ర్యాంకు

నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



ప్రజాపక్షం/హాలియా(పెద్దవూర): చదువు ద్వారానే అన్ని సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె పెద్దవూర మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల స్టోర్ రూమ్, వంటగదిని,పరిసరాలను పరిశీలించారు. అనంతరం భోజనం చేస్తున్న విద్యార్థులతో ఆమె ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థినులు బాగా చదువుకోవాలని, తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తారని, తల్లిదండ్రుల కష్టానికి తగ్గట్టుగా విద్యార్థినిలు సైతం బాగా చదివితే భవిష్యత్తులో సమాజంలో మంచి స్థానంలో ఉంటారని, చదువుతోనే అన్ని సాధ్యమవుతాయని అన్నారు. ఇంగ్లీషు భాషపై పట్టు సాధించాలని,ఇంగ్లీష్ వల్ల ప్రపంచవ్యాప్తంగా ఎక్కడికి వెళ్లినా రాణించవచ్చని అన్నారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్ పెద్దవూర ఎంపిడిఓకార్యాలయంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద చేపట్టిన గృహ నిర్మాణం పై సమీక్ష నిర్వహించారు. శనివారం నాటికి పిఎం ఆవాస్ యోజన కింద 30 గ్రౌండింగ్ ను పూర్తిచేయాలని ఆదేశించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ చలకుర్తి జవహర్ నవోదయ విద్యాలయను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడి విద్యార్థులకు అందిస్తున్న భోజనము, విద్య, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. బాగా చదవడం ద్వారా ఇంటర్మీడియట్ తర్వాత నీట్ వంటి పోటీ పరీక్షలలో మంచి ర్యాంకులు సాధించవచ్చు అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, పెద్దవూర తహసిల్దార్ శాంతి లాల్, ఎంపిడిఓ ఉమాదేవి, ఎంఈఓ రాము, ఆర్ఐ శ్రీనివాస రెడ్డి, పాఠశాలల ప్రిన్సిపాల్స్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

**సదరం కేసులను వచ్చే నెలలోపు పరిష్కరించాలి**

పెండింగ్‌లో ఉన్న సదరం కేసులను వచ్చే నెలలోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డిని ఆదేశించారు.గురువారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్వహించే సదరం శిబిరాన్ని సందర్శించారు. సదరం క్యాంపు లను ఆసుపత్రిలోని పాత భవనంలో నిర్వహిస్తుండగా, నూతన భవనంలోకి మార్చాలని ఇదివరకే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అయితే కొత్త భవనానికి సంబంధించిన పార్టీషన్,ఎలివేషన్ పనులవల్ల శిబిరం మార్పు సాధ్య మా కాలేదని డిఆర్‌డిఓ శేఖర్‌రెడ్డి కలెక్టర్ దృష్టికి తెచ్చారు. పాత భవనంలోని ఇబ్బందులను దృష్టి లో ఉంచుకొని కొత్త భవనంలో సదరం క్యాంపుల నిర్వహణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అంతేకాక పెండింగ్ లో ఉన్న 2564 సదరం దరఖాస్తులను పరిశీలించి వచ్చే నెల నాటికి క్యాం పుల నిర్వహన,పరిష్కారం పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. జిజిహెచ్ డిప్యూటీ ఆర్ఎం ఓ డాక్టర్ నగేష్ ఉన్నారు.

## 19న జాతీయ సదస్సు

ప్రజాపక్షం/ రామన్నపేట: ఈనెల 19న స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య సాహిత్యం సమాలోచనం అనే అంశంపై జాతీయ సదస్సును నిర్వహించడం జరుగుతందని కళాశాల ప్రధానాచార్యులు రాహత్‌ఖానం, తెలుగు శాఖ అధ్యక్షుడు డాక్టర్ తండు కృష్ణకౌండిన్య తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిధులుగా హైకోర్టు న్యాయమూర్తి కూనూరు లక్ష్మ ణ్, ఎంజీ యూనివర్సిటీ వీసీ ఖాజా అల్తాఫ్‌హుస్సేన్, తెలంగాణ సాహిత్య అకాడమి కార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారి, హెచ్‌సీయు తెలుగు శాఖ అధ్యక్షుడు పిల్లలమర్రి రాములు, కమలాకర్,బెల్లి యాదయ్యలు హాజరవుతున్నట్లు తెలిపారు. ముఖ్య సమావేశానికి తెలుగు విశ్వ విద్యాలంయ వీసీ వెల్దంద నిత్యానందరావు, మహబూబ్ నగర్ అడిషనల్ కలెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డితోపాటు పలువురు పాల్గొంటారని తెలిపారుతెలిపారు.

## సౌత్‌జోన్ క్రీడలకు ఎన్‌జి కళాశాల విద్యార్థులు



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: నాగార్జున ప్రభుత్వ కళాశాల విద్యార్థులు అయిదు గురు వివిధ క్రీడల్లో సౌత్ జోన్ కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ తెలిపారు. బాలుర విభాగంలో కబడ్డీ క్రీడలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ జట్టులో పన్నెండు మందికి గాను అయిదుగురు కె. రాకేష్ బీఎస్సీ (ఎంపీసీఎస్) సెకండియర్, ఎం నాగరాజు బిఎస్‌సి(ఎంఎస్‌సిఎస్) ఫస్ట్ ఇయర్, బిబ్రహ్మీ బిఎస్‌సి (బిజెడ్‌సి) ఫస్ట్ ఇయర్ ,కే అనిల్ బి ఏ(ఈహెచ్ పి)ఫస్ట్ ఇయర్, కే సంపత్ బీకాం ఫస్ట్ ఇయర్ ఎంపికయ్యారని ఇంచార్జీ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ మల్లేశం తెలిపారు. వీరంతా మహాత్మా గాంధీ యూనివర్సిటీ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని త్వరలో కర్ణాటక రాష్ట్రంలో జరిగే సౌత్ జోన్ పోటీలలో వీరు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పరంగి రవికుమార్,పరీక్షల నియంత్రణ అధికారి బి. నాగరాజు, ఆఫీసు సూపరిండెంటెంట్ కోటేశ్వరరావు విద్యార్థులను అభినందించారు.

# ఆశ్రమంపై సర్వహక్కులు నావే..

కోర్టు తీర్పును గౌరవించాలి: ఈశ్వరి మాత



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: శ్రీశ్రీ జగద్గురు బాలయోగి మాణిక్యేశ్వరి మాత ఆశ్రమ నిర్వహణ పై సర్వహక్కులు తానే నిర్వహించే విధంగా కోర్టు జడ్జిమెంట్ ఇచ్చిందని దోమలపల్లి ఈశ్వరి మాత వెల్లడించారు. గురువారం నల్లగొండ పట్టణ పరిధిలోని గంధవారి గూడెంలో ఉన్న శ్రీ జగద్గురు బాలయోగి మాణిక్యేశ్వరి మాత ఆశ్రమంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మాత మాణికేశ్వరి ఆశ్రమం అనేది ఒక సొసైటీ అని.ఈ సొసైటీని తన తండ్రి దోమలపల్లి లక్ష్మీనరసింహారావు 1980 సంవత్సరంలో స్థాపించారని తెలిపారు.15 ఎకరాల 24 గంటల ఉన్నదని ఈ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి కొంతమంది కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.మాణిక్యేశ్వరి మాత ఆశ్రమ నెలకొల్పి ల్యాండ్ అగ్రిమెంట్ చేసుకునేంతవరకు తన తండ్రి ఫౌండర్‌గా పీఠాధిపతిగా ఉంటూ సొసైటీని ఏర్పాటు చేశారని తెలిపారు. నాన్న తర్వాత తానే పీఠాధిపతి వారసులుగా కోర్టు తీర్పునిచ్చిందని ఆశ్రమానికి ఎలాంటి సంబంధం లేని కొంత మంది వ్యక్తులు కోర్టులో కేసు వేశారని తెలిపారు. 25 సంవత్సరాల తర్వాత కోర్టు ఈ ఆశ్రమానికి తానే వారసత్వంగా కొనసాగాలని ఆశ్రమ సంరక్షణ బాధ్యతలు తానే నిర్వర్తించే విధంగా జడ్జిమెంట్ వచ్చిందన్నారు. లా ప్రకారం అక్కడ ఎవరు ఉండాలో కోర్టు తీర్పు ప్రకారం నడుచుకోవాల్సి ఉండగా కోర్టు తీర్పును ధిక్కరించే విధంగా దీనికి సంబంధం లేనివారు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఆశ్రమానికి సంబంధించిన ఆస్తులు పీఠాధిపతుల ఆధీనంలో ఉంటాయని సొసైటీ కి ట్రస్ట్ కు ఎలాంటి సంబంధం లేదన్నా రు. మాకు ఈ ఆస్తులు అమ్మే ఆలోచన లేదని భవిష్యత్తులో ఎక్కడ ఒక మంచి శివాలయాన్ని నిర్మించి భక్తులకు అందుబాటులో ఉంచుతామని నల్లగొండకు వన్నెతెచ్చే విధంగా ఆశ్రమాన్ని తీర్చిదిద్దుతామని తెలిపారు. కోర్టు తీర్పును ఎవరు ధిక్కరించవద్దని తనను ఇబ్బందులకు గురి చేస్తే ఇక్కడే మౌన పోరాటం చేస్తానని పేర్కొన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తన భూమిని తనకు ఇప్పించాలని తనకు తన కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని కోరారు. విలేకరుల సమావేశంలో మాణికేశ్వరి మాత సొసైటీ ప్రధాన కార్యదర్శి రణధీర్, ఉపాధ్యక్షులు సుభాష్ రెడ్డి పాల్గొన్నారు.



## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

ప్రజాపక్షం/దేవరకొండ: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని జెడ్పిహైస్కూల్‌లో 69వ ఎస్‌జిఎఫ్ స్కూల్ గేమ్ ఫెడరేషన్ దేవరకొండ నియోజకవర్గ స్థాయి అండర్ 1417 బాల, బాలికల క్రీడల పోటీలను అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి బాలు నాయక్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని సానుకూల దృక్పథంతో స్వీకరించాలన్నారు. విద్యార్థిని, విద్యార్థులు రాష్ట్రంలో నిర్వహించే పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఇండియన్ నేవి, ఎయిర్ ఫోర్స్‌లో లెఫ్టినెంట్ పైలెట్‌లో ఎంపికైన ముదిగొండ గ్రామానికి చెందిన అరవింద్ చౌహాన్‌ను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టణంలోని ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా మేదర సంఘం కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, పట్టణ ముఖ్య నాయకులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపిపిలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు

నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి

ప్రజాపక్షం/నందికొండ: అర్హులైన పేద రైతులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. గురువారం సాగర్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తిరుమలగిరి సాగర్ మండలాన్ని మాజీ మంత్రి జానారెడ్డి సలహా మేరకు భూభారతి పైలట్ ప్రాజెక్టు కింద ప్రతిష్టాత్మకంగాఎంపిక చేసిందని గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకుల అండతో సుమారు 3 వేల పైచిలుకు వ్యవసాయ భూమి సాగులో లేకున్నా పట్టాదార్ పాస్ బుక్ పట్టాలుగా చేసుకుని రైతుబంధు, రైతు భరోసా నిధులు కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడితే దానిని చక్కదిద్దే ప్రయత్నంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం భూసమస్యల పరిష్కారానికి దేశానికే మార్గదర్శంగా నిలిచే నూతన రెవెన్యూ చట్టాన్ని రూపొందించి ఈ పైలట్ ప్రాజెక్ట్ అమలు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్,హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి , డిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ గడ్డం సాగర్ రెడ్డి, రాజా రమేష్ పాల్గొన్నారు.

## సాదాబైనామా దరఖాస్తులను పరిశీలించి నోటీసులు జారీ చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు




ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :భూభారతి చట్టం అమలులో భాగంగా సాదాబైనామా దరఖాస్తులను పరిశీలించి నోటీసులు జారీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు అన్నారు. గురువారం ఆర్‌డిఓలు, తహశీల్దార్లతో రెవెన్యూ అంశాలపై వెబెక్స్ ద్వారా అదనపు కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం జూన్ 2, 2014కు ముందు సాదా కాగితం ద్వారా కొనుగోలు చేసి 2020 అక్టోబర్‌లో మీసేవ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసి వుండి, గత 12 సంవత్సరాలుగా భూమిని సాగు చేస్తున్న వారివి మాత్రమే పరిశీలించాలని ఆదేశించారు. తహశీల్దార్లు రెవెన్యూ గ్రామాల వారీగా దేవాదాయ, వక్ఫ్, ఇరిగేషన్, రోడ్లు, ఇంకా వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ భూముల వివరాలతో కూడిన 22ఏ రిజిస్టర్‌ను త్వరగా సమర్పించాలని, అలాగే అన్ని రకాల ప్రభుత్వ భూములను జియో ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ద్వారా సర్వే చేసి అక్షాంశాలు, రేఖాంశాలతో కూడిన సరిహద్దులతో భూమి పటం తయారు చేయాలని సూచించారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఆర్‌డిఓలు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

## వస్తువు తయారీలో నాణ్యతా ప్రమాణాలు

సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే చర్యలు

మున్సిపల్ కమిషనర్ మల్లేశం

ప్రజాపక్షం/చండూరు: మున్సిపాలిటీ పరిధిలోని వివిధ రకాలు దుకాణాదారులు వస్తువుల తయారిలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని , ఎవరైన దుకాణాదారులు సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ మల్లేశం తెలిపారు. గురువారం ఆయన మున్సిపాలిటీ పరిధిలోని హోటల్స్ , బేకరిలు , చికెన్ ,మటన్ షాపులు, ఫాస్ట్ ఫుడ్ షాపులను తనిఖీ చేశారు. హోటల్స్, బేకరి ,ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లలో తయారు చేసే తినుబండారాలు , ఆహార పదార్థాలను తనిఖీ చేసి ప్రతి వస్తువును నాణ్యత ప్రమాణాలతో తయారు చేయాలని అన్నారు. సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్న హోటల్స్, బెకరిలు, చికెన్,మటన్ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ యాజమానులకు, నాణ్యత పాటించని వారికి మున్సిపల్ కమీషనర్ మల్లేశం 13వేల 500వందల రూపాయల జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు శ్రీరాములు, సాయిరాం, సాయి భరద్వాజ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అరవింద్ రెడ్డి, బిల్ కలెక్టర్స్ మహేష్ ,రమేష్ తదితరులు పాలొన్నారు.



## రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి వంద పడకలు అయ్యేది ఎప్పుడు?

75 సంవత్సరాలు గడిచిన మారని తీరు

అత్యవసరమైతే హైదరాబాద్, నల్లగొండకు వెళ్లాల్సిందే





ప్రజాపక్షం/ రామన్నపేట: ఒకప్పుడు రామన్నపేట తాలూకాగా శాసనసభ నియోజకవర్గ కేంద్రంగా 25 సంవత్సరాలు ఉన్నప్పటికీ నేటికి మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మార్పు చెందలేదు. నియోజకవర్గ కేంద్రంలో నుంచి మండల కేంద్రం స్థితికి మారిన తరువాత ప్రభుత్వ వైద్యం అగమ్యగోచరంగా మారింది. ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య పెరిగి సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉన్నాయని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రామన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి మండల కేంద్రంతోపాటు మండలంలో ఉన్న చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు వైద్య కోసం నిత్యం ఆసుపత్రికి వస్తుంటారు. ఆసుపత్రి అవుట్ పేషెంట్ సంఖ్య 500 నుంచి 800 వరకు ఉంటుందని వైద్యులు పేర్కొంటున్నారు.

రామన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఏర్పాటు చేసి 75 సంవత్సరాలు అయినా పరిస్థితి మారలేదు. నేటికి కేవలం 50 పడకలతోనే కొనసాగుతుంది. వంద పడకల ఆసుపత్రిగా మారుస్తామని పాలకులు ఇచ్చిన హామీ నేటికి అమలు కాలేదు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అనుగుణంగా వైద్యులు గాని సౌకర్యాలు గాకి లేవని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 30 పడకల ఆసుపత్రి నుంచి 50 పడకల ఆసుపత్రిగా మారినప్పటికీ సౌకర్యాలు మెరుగుపడలేదు. రామన్నపేటలో పేరుకు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఉన్నప్పటికీ అత్యవసర పరిస్థితి ఏర్పడితే మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్, నల్లగొండ వంటి దూర ప్రాంతాలకు పరుగుతు తీయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆసుపత్రిలో వైద్యానికి కావాల్సిన సౌకర్యాలు లేకపోవడం అత్యవసర పరిస్థితి ఏర్పడితే సౌకర్యాలు లేమి కారణంగా రోగులకు శాపంగా మారుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి వేల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ ప్రయాణభారంతో ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వంద పడకల ఆసుపత్రిగా మార్చాలి**

**రెబ్బాస్ రాములు (కామ్రేడ్, రామన్నపేట)**

రామన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చి సౌకర్యాలను మెరుగుపరచాలి. ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు. అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డిలు స్పందించి ఆసుపత్రికి వందపడకలుగా మార్చాలి. లేనట్లయితే ఎంపీ, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాలను ముట్టడిస్తాం, నిరసన దీక్ష చేపడతాం.



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## 2011 నుంచి 840 మంది ఖైదీలను విడుదల చేశాం : మమతా బెనర్జీ

**కోల్‌కతా :** రాష్ట్ర ప్రభుత్వం 2011 నుండి జీవిత ఖైదు అనుభవిస్తున్న 840 మంది ఖైదీలను విడుదల చేసిందని, వీరందరూ 14 సంవత్సరాలకు పైగా శిక్ష అనుభవిస్తున్నవారేనని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చెప్పారు. న్యాయపరమైన ప్రక్రియ తర్వాత అదనంగా 45 మంది ఖైదీలను ఇప్పుడు విడుదల చేస్తున్నట్లు కూడా ఆమె ప్రకటించారు. విడుదలైన వ్యక్తులను, వారి కుటుంబాలను బెనర్జీ అభినందించారు. జైలు శిక్ష సమయంలో వారి మంచి ప్రవర్తన ఈ నిర్ణయంలో కీలకమైన అంశం అని పేర్కొన్నారు. 'మా ప్రభుత్వం ఇప్పటికే 14 సంవత్సరాలకు పైగా శిక్ష అనుభవించిన చాలా మంది జీవిత ఖైదీలను చట్టబద్ధంగా విడుదల చేసింది. 2011 నుండి అలాంటి 840 మందిని విడుదల చేశారు. మరో 45 మందిని చట్టబద్ధంగా విడుదల చేస్తున్నారు. నేను వారిని, వారి కుటుంబాలను అభినందిస్తున్నాను' అని బెనర్జీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. విడుదలైన ఖైదీలు సంస్కరించబడిన జీవితాలను గడుపుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. వారు కొత్త, స్వేచ్ఛా జీవితాలలో మంచి పౌరులుగా మారతారని ఆశిస్తున్నానని సిఎం పేర్కొన్నారు.

# ఉత్తరాఖండ్‌లో విరిగిపడిన కొండచరియలు

### ఒకరు మృతి, 11 మంది గల్లంతు, 20 మందికి గాయాలు

### 30కిపైగా ఇళ్లు నేలమట్టం





**గోపేశ్వర్ :** పర్వత రాష్ట్రమైన ఉత్తరాఖండ్‌లో గురువారం భారీవర్షాలు బీభత్సం సృష్టించాయి. చమోలి జిల్లాలోని నాలుగు గ్రామాల్లో భారీ వర్షం కారణంగా కొండచరియలు విరిగిపడి, వరదలు సంభవించడంతో ఒకరకు మృతి చెందగా శిథిలాల్లో 11మంది చిక్కుకున్నారు. మరో 20మంది గాయపడ్డారు. 30 ఇళ్లకుగా నేలమట్టమయ్యాయి. ఈ నాలుగు గ్రామాలు నందనగర్ ప్రాంతం పరిధిలోకి రాగా, డెహ్రాడూన్ నుండి దాదాపు 260 కి.మీ ఉన్నాయి. శిథిలాల నుంచి ఒక మృతదేహాన్ని వెలికితీయగా, కుంతరి లగఫలి గ్రామంలో ఇద్దరు మహిళలు, ఒక చిన్నారిని సజీవంగా రక్షించినట్లు డెహ్రాడూన్‌లోని రాష్ట్ర అత్యవసర ఆపరేషన్ సెంటర్ (ఎస్ఇఒసి) తెలిపింది. మృతుడిని నరేంద్ర సింగ్ (42)గా గుర్తించారు. కుంతరి లగఫలి చెందిన ఏడుగురు, కుంటారి లగసర్వాని, దుర్మాకు చెందిన ఇద్దరు చొప్పున పదకొండు మంది గల్లంతయ్యారని ఎస్ఇఒసి పేర్కొంది. అంతకు ముందు తాజా విపత్తు కుంతరి లగఫలి, కుంతరి లగసర్వాని, సెరా, ధుర్మాలను తాకిందని ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి పరిస్థితిని సమీక్షించిన తర్వాత విలేకరులకు తెలిపారు. భారీ వర్షం కారణంగా కుంతరి లగఫలి, కుంతరి లగసర్వాని, సెరా, ధుర్మా గ్రామాల్లో కొండచరియలు విరిగిపడడంతో 33 ఇళ్ళు, అనేక దుకాణాలు, గోశాలలు ధ్వంసమయ్యాయని, 14మంది గల్లంతయ్యారని, దాదాపు 20 మంది గాయపడ్డారని ఆయన చెప్పారు. వర్ష సంబంధిత సంఘటనలలో 200 మందికి పైగా ప్రజలు ప్రభావితమయ్యారన్నారు. జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్‌డిఆర్ఎఫ్), రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్‌డిఆర్ఎఫ్) బృందాలు ప్రభావిత ప్రాంతాలకు చేరుకున్నాయని, గాలింపు, రక్షణ చర్యలు కొనసాగుతున్నాయని ధామి చెప్పారు. తలకు గాయమైన చిన్నారితో సహా తీవ్రంగా గాయపడిన వారిని రిషికేశ్‌లోని ఎయిమ్స్‌కు విమానంలో తరలిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. డెహ్రాడూన్‌లోని రాష్ట్ర అత్యవసర ఆపరేషన్స్ సెంటర్‌లో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా చమోలి జిల్లా మేజిస్ట్రేట్ (డిఎం) సందీప్ తివారీతో మాట్లాడి ధామి నందనగర్‌లోని పరిస్థితిని సమీక్షించారు. ప్రభావిత ప్రాంతాల్లో సహాయ, రక్షణ చర్యలను వేగవంతం చేయాలని ఆయనను కోరారు. వర్షం ప్రభావిత ప్రాంతాల్లో రోడ్లు, తాగునీటి సరఫరా, విద్యుత్, నెట్‌వర్క్ కనెక్టివిటీని వెంటనే పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. విపత్తు బాధితులకు ఆశ్రయం, ఆహారం, స్వచ్ఛమైన తాగునీరు, ఇతర అవసరమైన సౌకర్యాల కోసం తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. సత్వర వైద్య సహాయం అందించడానికి ప్రతి ప్రభావిత ప్రాంతంలో తగినంత సంఖ్యలో వైద్యులు మరియు మందులు అందుబాటులో ఉంచాలని ధామి అన్నారు. మోఖ్ లోయ ప్రాంతంలో భారీ వర్షం కారణంగా మోక్ష నదిలో వరదలు సంభవించాయి. దుర్మా నుండి సెరా వరకు కోతకు గురైంది. కనీసం 60 ఇళ్లు సహా డజన్ల కొద్దీ భవనాలు దెబ్బతిన్నాయని అధికారులు తెలిపారు. చమోలి డిఎం తివారీ మాట్లాడుతూ కుంటారి లగాఫలి గ్రామంలో కొండచరియలు విరిగిపడి దాదాపు అరడజను ఇళ్ళు దెబ్బతిన్నాయని, దుర్మా గ్రామంలో ఇద్దరు వ్యక్తులు తప్పిపోయారని, మోక్ష నది ఉధృతంగా ప్రవహిస్తున్న నీరు బహుళ భవనాలను దెబ్బ తీసిందని ఆయన అన్నారు. నందనగర్‌కు వెళ్లే రహదారి శిథిలాల ద్వారా మూసుకుపోయిందని చెప్పారు. తప్పిపోయిన వారందరి వివరాలు తెలియాల్సి ఉందని, దెబ్బతిన్న భవనాల శిథిలాల కింద వారు చిక్కుకుపోయి ఉండవచ్చని అధికారులు తెలిపారు. సహాయ, రక్షణ కార్యకలాపాల్లో పాల్గొన్న కుంటారి లగాఫలి నివాసి, ఇండియన్ రెడ్‌క్రాస్ జిల్లా శాఖ ఉపాధ్యక్షుడు నందన్ సింగ్ మాట్లాడుతూ చిత్తడి నేల సహాయ చర్యలకు ఆటంకం కలిగిస్తోందని అన్నారు. కుంటారి లగాఫలిలోని మూడు ప్రదేశాలలో కొండల నుండి బురద, బండ రాళ్లు దొర్లడంతో దారిలో ఉన్నవన్నీ ధ్వంసమయ్యాయన్నారు. కొండచరియలు ఇళ్లపై పడినప్పుడు లోపల ఉన్న కొందరు తప్పించుకోగలిగారని సింగ్ చెప్పారు. ఆగస్టులో నందనగర్‌లోని కొన్ని ప్రాంతాల్లో భూమి కుంగిపోవడంతో అనేక ఇళ్ల గోడలలో పగుళ్లు ఏర్పడ్డాయి. అక్కడి నివాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. డెహ్రాడూన్, సమీప ప్రాంతాలలో భారీ వర్షం, మేఘావిస్ఫోటనం కారణంగా అనేక రోడ్లు తెగిపోయాయి. వంతెనలు కొట్టుకుపోవడం, ఇళ్లు దెబ్బతినడం వల్ల 21 మంది మరణించగా, 17 మంది గల్లంతైన రెండు రోజుల తర్వాత కొండచరియలు విరిగిపడ్డాయి.

## ఒడిశాలో బిజెపి ప్రభుత్వంపై కాంగ్రెస్ అవిశ్వాస నోటీసు

**భువనేశ్వర్ :** ఒడిశాలో వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు గురువారం ప్రారంభమయ్యాయి. అయితే సమావేశాల తొలి రోజున కాంగ్రెస్ 15 నెలల బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా అవిశ్వాసం నోటీసు ఇచ్చింది. శాసనసభా పక్ష నాయకుడు రామ చంద్ర కదమ్ నేతృత్వంలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేల ప్రతినిధి బృందం అసెంబ్లీ కార్యదర్శి సత్యబ్రత రౌత్‌ను కలిసి రాష్ట్ర ప్రభుత్వంపై 'అవిశ్వాస తీర్మానం' ప్రవేశపెట్టాలని కోరుతూ నోటీసు అందజేసింది. అసెంబ్లీ విధానాలలోని నిబంధన అమలు చేస్తూ, కాంగ్రెస్ శాసనసభాపక్షం నోటీసులో మోహన్ చరణ్ మాఝీ నేతృత్వంలోని ప్రస్తుత మంత్రి మండలిపై ఈ సభ అవిశ్వాసం వ్యక్తం చేస్తున్నదని పేర్కొంది. అనంతరం ప్రతినిధి బృందం విలేకరులతో మాట్లాడుతూ స్పీకర్‌కు, అసెంబ్లీ కార్యదర్శికి నోటీసు సమర్పించామని, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడానికి అంగీకరించమని కోరామన్నారు.


## దక్షిణ మధ్య రైల్వే

Follow us on @SCRailwayindia దక్షిణమధ్య రైల్వే టెండరు నోటీసుల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడగలరు.

**No. Y/C. e-Auction/HYB/2025-26**
**Date 16.09.2025**

PUB/1149

దక్షిణ మధ్య రైల్వేలోని హైదరాబాద్ డివిజన్‌పై పార్కింగ్ మొబైల్ ఆస్తులు, ATM & Misc. Static Service, పే అండ్ యూజ్ టాయిలెట్స్ కేటగిరీ ద్వారా వాణిజ్య ప్రచార కాంట్రాక్టుల కేటాయింపు. ఇ-వేలం షెడ్యూల్ ఈ దిగువన ఇవ్వబడింది:

| క్ర. సం. | కేటగిరి | కేటలాగ్ నెం. | వివరాలు | వేలం తేదీ | వేలం ప్రారంభ సమయం | వేలం ఆఖరి సమయం |
|---|---|---|---|---|---|---|
| 1 | పార్కింగ్ | HYB-MIXED-046 | 6 స్టేషన్లలో పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయడం. అవి : సిద్దిపేట్, మిర్జాపల్లి, అల్వాల్ (అదర్ సైడ్) గుండ్లపోచంపల్లి, అక్కన్నపేట్ & ఆర్ట్స్ కాలేజీ రైల్వే స్టేషన్లు. | 27.09.25 | 11:30 | 15:40 |
| 2 | ADVT-Int-202068-1-25-1 (రైలు ఇంటీరియర్ గురించి ప్రకటన) | HYB Mixed-046 | రైలు నెం.12789/12790 వెలుపలి భాగం కాచిగూడ-ముద్రేశ్వర్- కాచిగూడ మరియు 22715/22716 కాచిగూడ- మధురై- కాచిగూడ ఎక్స్‌ప్రెస్ | 27.09.25 | 12.30 | 13.00 |
| 3 | ADVT-EFF-S1-MMTS-24-1 రైలు వెలుపలి భాగం అడ్వర్టైజింగ్ ఫుల్ ఫేస్ | HYB-Mixed-046 | MMTS రైళ్ల బాహ్య అడ్వర్టైజింగ్ హక్కులు | 27.09.25 | 12.40 | 13.10 |
| 4 | ADVT-HYB-MDAK-OH-119-25-1 (ఇంటి బయట అడ్వర్టైజింగ్) | HYB-Mixed-046 | మెదక్, గజ్వేల్, సిద్దిపేట రైల్వే స్టేషన్లలో అవుట్ ఆఫ్ హోమ్ కేటగిరీ కింద అడ్వర్టైజింగ్ హక్కులు | 27.09.25 | 12.50 | 13.20 |
| 5 | ADVT-HYB-MDAK-OSN-118-25-1 (స్టేషన్ ప్రాంగణంలో నాన్ డిజిటల్ అడ్వర్టైజింగ్) | HYB-Mixed-046 | మెదక్, గజ్వేల్, సిద్దిపేట రైల్వే స్టేషన్లలో RDN కేటగిరీ కింద అడ్వర్టైజింగ్ హక్కులు | 27.09.25 | 13.00 | 13.30 |
| 6 | ADVT-HYB-TMX-OSN-123-25-1 (స్టేషన్ ప్రాంగణంలో నాన్ డిజిటల్ అడ్వర్టైజింగ్) | HYB-Mixed-046 | తిమ్మాపూర్, షాద్‌నగర్, జడ్చర్ల రైల్వే స్టేషన్లలో RDN కేటగిరీ కింద అడ్వర్టైజింగ్ హక్కులు | 27.09.25 | 13.10 | 13.40 |
| 7 | ATM-HYB-GWD-Gen-48-25-1 (ATM General) | HYB-Mixed-046 | హైదరాబాద్ డివిజన్‌పై గద్వాల్ రైల్వే స్టేషన్‌లో ఆటోమేటెడ్ టెల్లార్ మిషన్ (ATM) ఏర్పాటు | 27.09.25 | 13.20 | 13.50 |
| 8 | ATM-HYB-SHNR-Gen-45-25-1 (ATM General) | HYB-Mixed-046 | హైదరాబాద్ డివిజన్‌పై షాద్‌నగర్ రైల్వే స్టేషన్‌లో ఆటోమేటెడ్ టెల్లార్ మిషన్ (ATM) ఏర్పాటు | 27.09.25 | 13.30 | 14.00 |
| 9 | ATM-HYB-STPD-Gen-3-25-1 (ATM General) | HYB-Mixed-046 | హైదరాబాద్ డివిజన్‌పై సీతాఫల్‌మండీ రైల్వే స్టేషన్‌లో ఆటోమేటెడ్ టెల్లార్ మిషన్ (ATM) ఏర్పాటు | 27.09.25 | 13.40 | 14.10 |
| 10 | ATM-HYB-VDI-Gen-49-25-1 (ATM General) | HYB-Mixed-046 | హైదరాబాద్ డివిజన్‌పై వెల్దుర్తి రైల్వే స్టేషన్‌లో ఆటోమేటెడ్ ఆటోమేటెడ్ టెల్లార్ మిషన్ (ATM) ఏర్పాటు | 27.09.25 | 13.40 | 14.20 |
| 11 | ATM-HYB-JCL-Gen-46-25-1 (ATM General) | HYB-Mixed-046 | హైదరాబాద్ డివిజన్‌పై జడ్చర్ల రైల్వే స్టేషన్‌లో ఆటోమేటెడ్ టెల్లార్ మిషన్ (ATM) ఏర్పాటు | 27.09.25 | 14.00 | 14.30 |
| 12 | ATM-HYB-STPD-Gen-50-25-1 (ATM General) | HYB-Mixed-046 | హైదరాబాద్ డివిజన్‌లోని తార్నాక సమీపంలో IRSET వద్ద ఆటోమేటెడ్ టెల్లార్ మిషన్ (ATM) ఏర్పాటు | 27.09.25 | 14.10 | 14.40 |
| 13 | MSS-HYB-DYE-BS-95-25-1 (Misc. Static Services- బ్యాటరీ మార్పిడి స్టేషన్లు) | HYB-Mixed-046 | దయానంద్‌నగర్‌లో బ్యాటరీ మార్పిడి కాంట్రాక్ట్ | 27.09.25 | 14.20 | 14.50 |
| 14 | MSS-HYB-NZB-Hlthk-8-24-1 (Misc. Static Services- Health Kiosk) | HYB-Mixed-046 | నిజామాబాద్ రైల్వే స్టేషన్ వద్ద హెల్త్ కియోస్క్ మెయింటెనెన్స్ మరియు ఆపరేషన్ | 27.09.25 | 14.30 | 15.00 |
| 15 | MSS-HYB-MJF-GZ-91-25-1 (Misc. Static Services- గేమింగ్ జోన్) | HYB-Mixed-046 | మెట్టుగూడ రైల్ కళారంగ్ వద్ద స్నాక్స్ బార్ తో కూడిన టెన్నిస్ అకాడమీ ఏర్పాటు. | 27.09.25 | 14.40 | 15.10 |
| 16 | MSS-HYB-JOO-SS-93-25-1 (Misc. Static Services- సెలూన్ సర్వీస్) | HYB-Mixed-046 | జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ వద్ద యూనిసెక్స్ సెలూన్ ఏర్పాటు | 27.09.25 | 14.50 | 15.20 |
| 17 | MSS-HYB-VAR-THDPK-92-25-1 (Misc. Static Services-ట్రావెలర్స్ హెల్ప్ డెస్క్ / ట్రావెలర్స్ సమాచారం మరియు ప్రమోషనల్ కియోస్క్) | HYB-Mixed-046 | విద్యానగర్ రైల్వే స్టేషన్ వద్ద ఆఫీస్ ప్రాంగణం/ సపోర్ట్ డెస్క్ / ట్రావెల్ డెస్క్ ఏర్పాటు | 27.09.25 | 15.00 | 15.30 |
| 18 | MSS-HYB-KCG-Mobstore-96-25-1 (Misc. Static Services- మొబైల్స్ మరియు యాక్సెస్సరీస్ కియోస్క్) | | కాచిగూడ రైల్వే స్టేషన్ వద్ద ఆపరేషన్ సెట్టింగ్ అప్, మొబైల్ కియోస్క్ యొక్క మెయింటెనెన్స్ మరియు యాక్సెస్సరీస్ ఏర్పాటు | 27.09.25 | 15.10 | 15.40 |
| 19 | పార్కింగ్ | HYB-Parking-044 | మహబూబ్‌నగర్ & బాసర్ వంటి స్టేషన్‌లలో పార్కింగ్ స్థలాలు, 2 స్టేషన్లు ఏర్పాటు | 30.09.25 | 12:00 | 12:40 |
| 20 | పే అండ్ యూజ్ టాయిలెట్స్ | HYB-PNU-FM-02 | ఫలక్‌నుమా రైల్వే స్టేషన్ వద్ద పే అండ్ యూజ్ టాయిలెట్ల మెయింటెనెన్స్ మరియు ఆపరేషన్ | 30.09.25 | 11:30 | 12:00 |

A1452 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్


# అన్ని మతాల పట్ల గౌరవం ఉంది

### సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయ్

### లార్డ్ విష్ణు విగ్రహ పునర్నిర్మాణంపై తన వ్యాఖ్యలను విమర్శిస్తూ సోషల్‌మీడియా పోస్టులపై స్పందన

### ఏ ఒక్క దైవాన్ని సిజెఐ అవమానకరంగా చూడలేదని సమర్థించిన సొలిసిటర్ జనరల్



**న్యూఢిల్లీ :** అన్ని మతాలపట్ల తనకు గౌరవం ఉందని గురువారం భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) బి.ఆర్.గవాయ్ నొక్కిచెప్పారు. లార్డ్ విష్ణు విగ్రహ పునర్నిర్మాణంపై తన వ్యాఖ్యలపై ఆన్‌లైన్ విమర్శలు వెల్లువెత్తిన నేపథ్యంలో సిజెఐ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. 'నేను చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చిత్రీకరించబడ్డాయని ఎవరో నాకు చెప్పారు. అయితే నేను అన్ని మతాలను గౌరవిస్తాను' అని భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ ధృవీకరించారు. మధ్యప్రదేశ్‌లోని ప్రపంచ వారసత్వ ఖజురహో ఆలయ సముదాయంలో భాగమైన జవారీ ఆలయంలో విష్ణువు విగ్రహాన్ని పునర్నిర్మించడానికి, ఏడు అడుగుల విగ్రహాన్ని ప్రతిష్ఠించడానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సిజెఐ బి.ఆర్.గవాయ్ జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం మే 16న డిస్మిస్ చేసింది. ఈ పిటిషన్‌ను 'ప్రచార ప్రయోజన వ్యాజ్యంగా' పేర్కొన్న సిజెఐ 'ఇది పూర్తిగా ప్రచార ప్రయోజన వ్యాజ్యం. వెళ్లి దేవుడిని ఏదైనా చేయమని అడగండి. మీరు బలమైన విష్ణు భక్తుడని చెబుతుంటే అప్పుడు మీరు ప్రార్థన, కొంత ధ్యానం చేయండి' అని పిటిషనర్‌కు సూచించారు. అదే సమయంలో, మీరు శైవమతం పట్ల విముఖత గనుక చూపకపోతే మీరు అక్కడకు వెళ్లి పూజలు చేసుకోవచ్చు. ఖజురహోలోనే పెద్ద శివలింగాలలో ఒక అతిపెద్ద శివలింగం అక్కడ ఉన్నదని బి.ఆర్.గవాయ్ సూచించారు. ఛత్తర్‌పూర్ జిల్లాలోని జవారి దేవాలయంలో దెబ్బతిన్న విగ్రహాన్ని భర్తీచేసి తిరిగి ప్రతిష్ఠించాలంటూ రాకేష్ దలాల్ అనే వ్యక్తి దాఖలు చేసిన ఒక పిటిషన్‌ను విచారించడానికి సిజెఐ బి.ఆర్.గవాయ్ నిరాకరించారు. సిజెఐ వ్యాఖ్యలు సోషల్ మీడియా పోస్ట్‌ల్లో విమర్శనాత్మక పరిణామాలకు దారితీశాయి. ఖజురహోలోని లార్డ్ విష్ణుకు సంబంధించి తాను ఎలా విమర్శలకు గురవుతున్నానో అనే విషయాన్ని ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ ప్రస్తావించినప్పుడు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ తాను సిజెఐని గత పది సంవత్సరాలుగా ఎరుగుదునని, ఆయన అన్ని మతపరమైన స్థలాలకు సమాన ప్రాధాన్యతను ఇస్తూ సందర్శిస్తుంటారని , ఏ ఒక్క దైవాన్ని అవమానకరంగామాట్లాడిన సందర్భాలను తాను చూడలేదని అన్నారు. ప్రతిచర్యకూ సమానమైన మరియు వ్యతిరేక చర్యను మనం న్యూటన్ సిద్ధాంతం నుంచి నేర్చుకుని ఉన్నది ఉపయోగిస్తామని, ఇప్పుడు సోషల్ మీడియా అత్యుత్సాహంతో తప్పుడు దారిలో వెళుతుంటే చర్యకు సమానమైన ప్రతిచర్యను ఉపయోగించాల్సి వస్తుందని తుషార్ మెహతా పేర్కొన్నారు. ఖజురహో కేసులో కోర్టుకు హాజరైన సీనియర్ న్యాయవాది సంజయ్ నూల్‌కూడా సిజెఐపై సోషల్ మీడియాలో విమర్శనాత్మక పోస్టులు పెట్టడం పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేశారు. నేపాల్‌లో ఇటీవల జరిగిన హింసాత్మక నిరసనలను కూడా సిజెఐ ఈ సందర్భంగా ప్రస్తావించారు.

## పిజి మెడికల్‌లో ట్రాన్స్‌జెండర్ల రిజర్వేషన్ ఉత్వర్వుకు తొందరలేదు

**న్యూఢిల్లీ:** పి.జి మెడికల్ కోర్సుల్లో ట్రాన్స్‌జెండర్ల ప్రవేశానికి రిజర్వేషన్లు ఇచ్చే విషయంపై కేసు విచారణను సుప్రీంకోర్టు ఈనెల 23వ తేదీకి వాయిదా వేసింది. అఖిలభారత కోటా కింద ఇద్దరు ట్రాన్స్‌జెండర్లకు, రాష్ట్ర కోటా కింద ఇద్దరు ట్రాన్స్ జెండర్లకు పి.జి మెడికల్ కోర్సుల్లో సీట్లను రిజర్వు చేయాలని సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్ చేసిన విజ్ఞప్తిని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రలతో కూడిన ధర్మాసనం ప్రస్తుత దశలో అంగీకరించడానికి తిరస్కరించింది. ఈ కేసును వాయిదా వేసింది. పి.జి. మెడికల్ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన కౌన్సిలింగ్‌కు ఇంకా చాలా సమయం ఉందని, అందువల్ల అలాంటి ఉత్తర్వు జారీ చేయడానికి అప్పుడే ఎలాంటి తొందరా లేదని పేర్కొంటూ ధర్మాసనం సీనియర్ న్యాయవాది విజ్ఞప్తిని అంగీకరించలేదు. ''మనం సీట్లను రిజర్వుచేసి వాటిని అనిశ్చితస్థితిలో ఉంచేయలేం, అఖిల భారత కోటాల్లో సీట్లు రిజర్వు చేయమని మీరు అడుగుతున్నారు, కౌన్సిలింగ్ ఇంకా ప్రారంభం కాలేదు, అందువల్ల ఈ విషయాన్ని మేం వచ్చే వారానికి వాయిదా వేస్తున్నాం'' అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. కిరణ్ ఎ.ఆర్‌తోపాటు మరికొందరు కేంద్ర ప్రభుత్వంపై దాఖల చేసిన కేసుపై విచారణ జరుగుతోంది. 2014లో ఇచ్చిన మైలురాయి వంటి ''నల్సా'' తీర్పు తరహాలో ట్రాన్స్‌జెండర్లకు కూడా రిజర్వేషన్లు ఇస్తూ తీర్పు ఇవ్వాలని పిటిషనర్లు కోరారు. ట్రాన్స్‌జెండర్ల హక్కులు గుర్తించాలని పిటిషనర్లు కోరుతున్నారు. ఈ కేసులో కేంద్ర ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టుకు హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ అర్చనాపాథక్ దేవ్ మాట్లాడుతూ, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వ్యక్తిగతంగా ఈ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరుకుంటున్నారని చెప్పారు. ఇంతకుముందు విచారణ సందర్భంగా ట్రాన్స్‌జెండర్లకు రిజర్వేషన్లు న్యాయబద్ధమా?కాదా? అని ప్రశ్నించినప్పుడు సుప్రీంకోర్టు ఏది చెబితే అదే ఖరారని ధర్మాసనం వ్యాఖ్యానించింది. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన ఇద్దరూ ట్రాన్స్‌జెండర్లే. వీరిద్దరూ పి.జిమెడికల్స్ ఎంట్రన్స్ రాశారు.

### డ్రోన్ల పర్యవేక్షణ, ప్రశాంత వాతావరణం మధ్య

## ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థి ఎన్నికలు

**న్యూఢిల్లీ:** ఢిల్లీ విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం (డియుఎస్‌యు) ఎన్నికల పోలింగ్ గురువారం రెండు విడతలుగా జరిగింది. శుక్రవారం ఎన్నికల ఫలితాలు వెలువడతాయి. ఈ సారి ఎన్నికలు క్యాంపస్‌లోగానీ, హాస్టల్ ప్రాంగణాలలో గోడలపైన గానీ ఎలాంటి పోస్టర్ల హంగామా లేకుండా ప్రశాంత వాతావరణంలో జరిగాయంటూ విద్యార్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. మైదానం అంతా ఎలాంటి అలజడీ లేకుండా మొదటిసారి ప్రశాంతంగా క్రమ పద్ధతిలో కనిపించిందని హర్షం ప్రకటించారు. ఉదయం 8.30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ, తిరిగి సాయంత్రం 3 గంటల నుండి రాత్రి 7.30 గంటలవరకూ రెండు విడతలుగా ఈ ఎన్నికల పోలింగ్ నిర్వహించారు. దాదాపు 2.80 లక్షలమంది అర్హులైన విద్యార్థి ఓటర్లు ఈ ఎన్నికల్లో పాల్గొన్నారు. అధికారుల సమాచారం ప్రకారం ఈ ఎన్నికల నిర్వహణకు 160 మంది పోలీసులను ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన భద్రత సమకూర్చారు. పోలీసులు తమ వెంట బోడీ కెమేరాలను ఉంచుకున్నారు. వీటితోపాటు సిసిటివిలను కూడా ఏర్పాటు చేశారు. డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ చేశారు.

ముఖ్యంగా మూడు విద్యార్థి బృందాలు ఈ ఎన్నికల్లో పోటీ చేశాయి. ఆర్ఎస్ఎస్ అనుబంధం అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఎబివిపి), కాంగ్రెస్ మద్దతు ఉన్న నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యుఐ), వామపక్షాల మద్దతు ఉన్న ఎస్ఎఫ్ఐ—ఎఐఎస్ఎ కూటమి సంఘాలు ఈ ఎన్నికల్లో ప్రధానంగా పోటీలో ఉన్నాయి. లైబ్రరీసైన్స్ విభాగం నుండి ఆర్యన్‌మాన్‌ను ఎబివిపి పోటీలో నిలబెట్టగా, ఎన్ఎస్‌యుఐ తరపున బుద్ధిజం అధ్యయనం చేస్తున్న పోస్టుగ్రాడ్యుయేషన్ విద్యార్థిని జోస్లియన్ నందితాచౌధురి, ఎస్ఎఫ్ఐ—ఎఐఎస్ఎ తరపున ఇంద్రప్రస్థ మహిళా కాలేజీ విద్యార్థిని అంజలి ప్రధానంగా పోటీ పడ్డారు. నిర్ణీత మార్గదర్శకాల ప్రకారం ఎన్నికల ప్రచారాన్ని అనుమతించారు. ''రెండోసారి నేను డియుఎస్‌యు ఎన్నికల్లో ఓటు వేశాను, ఈసారి ఎన్నికలు ఎంతో ప్రశాంతంగా, ఎలాంటి హడావుడి, సమస్యలు లేకుండా జరిగాయి, యూనివర్సిటీలో కఠిన నిబంధనలు అమలు చేశారు,

# పెట్టుబడులు పెట్టేందుకు సందేహించొద్దు

### భారత వాణిజ్యరంగానికి నిర్మలా సీతారామన్ పిలుపు



**న్యూఢిల్లీ:** మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు సందేహించవద్దని, పెట్టుబడుల శక్తిసామర్థ్యాలను మరింతగా విస్తరించుకోవాలని భారత వాణిజ్య, పారిశ్రామిక, కార్పొరేట్ రంగ సంస్థలను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కోరారు. మోదీ ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలను, అనుసరిస్తున్న ఆర్థిక విధానాలను ఉపయోగించుకోవాలని, ఇంకెంతోకాలం సంకోచించకుండా పెట్టుబడులు విస్తరించి వాటి సామర్థ్యాలను పెంచాలని కోరారు. దేశంలో సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమలే భారత స్థూలజాతీయోత్పత్తికి అత్యంత గణనీయంగా దోహదం చేస్తున్నాయన ఆమె అన్నారు. పరస్పర సంభాషణలు, ప్రశ్నలు, సమాధానాలతో కూడిన సదస్సును న్యూఢిల్లీలో గురువారం ఐఎఫ్‌క్యూఎం (భారత నాణ్యతా ప్రమాణాల నిర్వహణాసంస్థ) నిర్వహించింది. ఈ సదస్సులో నిర్మలాసీతారామన్ మాట్లాడుతూ, దేశ యువతరంలో నైపుణ్యం పెంపొందించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిలో భారత పరిశ్రమలు ఒక భాగస్వామిగా చేరాలని, కేవలం బడ్జెట్ తయారు చేయడానికి ముందుగా మాత్రమే కాకుండా ఏడాది అంతటా ఈ కార్యకలాపాలలో కలిసి ముందుకుసాగాలని కోరారు. దేశ తయారీరంగంలో, సేవల విభాగంలో, వివిధ స్థాయిలలో ఉన్న పలు రంగాలలో సంస్థలను గుర్తించి నాణ్యతా ప్రమాణాల నిర్వహణకు పూనుకోవాలని, ఎక్కడ ఎక్కువగా జోక్యం అవసరమో గుర్తించి అక్కడ జోక్యం చేసుకోవాలని కోరారు. టాటా సన్స్ సంస్థ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ అడిగిన కొన్ని ప్రశ్నలపై ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మరిన్ని పెట్టుబడులు పెట్టండి, యువతకు నైపుణ్యం సమకూర్చడం లో ప్రభుత్వంతో కలిసి భాగస్వాములుగా చేరండి, బడ్జెట్ సమయంలో కాకుండా ఏడాది అంతటా ప్రభుత్వంతో కలిసి ముందుకు నడవండి అనే మూడు అంశాలను గట్టిగా ఉద్ఘాటించి చెప్పారు. దేశ వాణిజ్యరంగ ప్రయోజనాలకోసం సంస్కరణలు తీసుకురావడానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎప్పుడూ సందేహించబోరని ఆమె చెప్పారు. ఈ అవకాశాలను దేశ పారిశ్రామిక,వాణిజ్య రంగాలు ఉపయోగించుకోవాలన్నారు. దేశంలో ప్రధానంగా ప్రైవేటు రంగం ముందుకు వచ్చి యువతరాన్ని నిపుణులుగా తీర్చిదిద్దడంలో, వారికి శరవేగంగా ఉద్యోగావకాశాలు ఇవ్వడంలో ప్రభుత్వంతో భాగస్వాములు కావాలని మంత్రి కోరారు. దీనిపై ఎన్.చంద్రశేఖరన్ స్పందిస్తూ, దేశీయంగాను, విదేశీ మార్కెట్ పరంగాను ప్రభుత్వం అపారమైన అవకాశాలు ఇచ్చిందన్నారు. ఇప్పుడు ప్రపంచదేశాలన్ని సరఫరా వ్యవస్థ నిలదొక్కుకునే విషయంపై దృష్టి సారించాయని, దానికి ప్రత్యామ్నాయ వనరులను అన్వేషిస్తున్నాయని మంత్రి చెప్పగా ఈ సమస్య పరిష్కారానికి భారతదేశం అత్యుత్తమైన కేంద్రంగా ఉండగలదని చంద్రశేఖరన్ బదులిచ్చారు. కేంద్ర ప్రభుత్వం 2025—26 ఆర్థిక సంవత్సరంలో రూ.11.21 ట్రిలియన్లు పెట్టుబడి వ్యయాలుగా లక్ష్యం నిర్దేశించుకుందని, ఈ ఆర్థిక సంవత్సరం మొదటి నాలుగు నెలల్లోనూ ఈ మూలపెట్టుబడి వ్యయాలను 33 శాతం వరకూ పెంచిందని, గత ఏడాది ఇదే నాలుగు నెలలకాలంలో ఈ వ్యయాలు రూ.3.47 ట్రిలియన్‌లుగా ఉన్నాయని చెప్పారు. పెట్టుబడుల విస్తరణకు ప్రభుత్వం ప్రైవేటు రంగాన్ని ఎక్కువగా ప్రోత్సహిస్తోందని చెప్పారు. కేంద్ర గణాంకాలు, కార్యాచరణ అమలు మంత్రిత్వశాఖ (ఎంఓఎస్‌పిఐ) ఏప్రిల్ నెలలో విడుదల చేసిన సర్వే నివేదిక ప్రకారం, దేశంలో ప్రైవేటు పెట్టుబడులు 2026 ఆర్థిక సంవత్సరంలో 26 శాతం మేరకు తక్కువగా ఉందని అంచనావేసింది. ఈ పెట్టుబడులు రూ.4.29 లక్షలకోట్లుగా ఉంది.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్ మహిళా నక్సలైట్ మృతి

**సుక్మా :** ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో గురువారం భద్రతా సిబ్బందితో జరిగిన ఎన్‌కౌంటర్‌లో తొమ్మిది హింసాత్మక సంఘటనల్లో నిందితురాలిగా, తలపై రూ.5 లక్షల బహుమతిని ప్రకటించిన మహిళా నక్సలైట్ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. గదిరాస్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుప్టి, పెర్మాపర గ్రామాల మధ్య ఉన్న అటవీ కొండపై ఉదయం కాల్పులు జరిగాయని, రాష్ట్ర పోలీసు యూనిట్ అయిన డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డిఆర్‌జి) బృందం ఆపరేషన్‌కు బయలుదేరిందని ఇక్కడి అధికారి ఒకరు తెలిపారు. ఈ ప్రాంతంలో నక్సలైట్లు ఉన్నారనే సమాచారం ఆధారంగా ఈ ఆపరేషన్ ప్రారంభించినట్లు పోలీసు అధికారి తెలిపారు. కాల్పులు ఆగిపోయిన తర్వాత, ఎన్‌కౌంటర్ స్థలం నుండి బుస్కి నుప్పో (35) గా గుర్తించబడిన ఒక మహిళా నక్సలైట్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన చెప్పారు. 315 బోర్ రైఫిల్, దాని ఐదు కార్ట్రిడ్జ్‌లు, ఒక వైర్‌లెస్ సెట్, ఎనిమిది డిటోనేటర్లు, కార్డెక్స్ వైర్ (సుమారు 10 మీటర్లు), నాలుగు జెలటిన్ రాడ్‌లు, గన్‌పౌడర్, ఒక రేడియో, మావోయిస్టు సాహిత్యం, ఇతర సామగ్రిని కూడా సంఘటనా స్థలం నుండి స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. మావోయిస్టుల మలంగిర్ ఏరియా కమిటీ సభ్యురాలు నుప్పో, సుక్మా, దంతేవాడలోని మూడు పోలీస్‌స్టేషన్లలో 9తీవ్రమైన నక్సల్ సంబంధిత కేసుల్లో వాంటెడ్‌గా ఉన్నారని, ఆమె తలపై రూ.5 లక్షల రివార్డు ఉందని అధికారి తెలిపారు. తాజా ఘటనతో ఇప్పటివరకు ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 247 మంది నక్సలైట్లు మరణించారు.

### పోలీసు ఇన్ఫార్మర్ నెపంతో

## వ్యక్తిని హత్యచేసిన మావోయిస్టులు

**బాలాఘాట్ :** మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్ జిల్లాలో పోలీసు ఇన్ఫార్మర్ అనే అనుమానంతో మావోయిస్టులు 25 ఏళ్ల వ్యక్తిని కిడ్నాప్ చేసి చంపారని గురువారం ఒక అధికారి తెలిపారు. మంగళవారం రాత్రి కిడ్నాప్ చేయబడిన బాధితుడు దేవేంద్ర యాదవ్ మృతదేహాన్ని గురువారం ఉదయం లంజి పోలీస్ స్టేషన్ పరిధిలోని చౌరియా అడవుల నుండి స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. నేరం జరిగిన ప్రదేశంలో ఎర్ర బ్యానర్, రెండు కరపత్రాలు లభించాయని, ప్రభుత్వం యువకులను ఇన్ఫార్మర్లుగా మార్చడం ద్వారా వారి జీవితాలను 'నాశనం' చేస్తోందని ఆరోపించారని స్థానిక నివాసితులు తెలిపారు.

ప్రజాపక్షం
శుక్రవారం, 19 సెప్టెంబరు

## మరొక అడుగు ముందుకు పడాలి..

ఎట్టకేలకు వారం రోజులుగా తెలంగాణ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన 'సెప్టెంబర్ 17' అంశం బుధవారంతో వచ్చే ఏడాది వరకు తాత్కాలిక విరామం తీసుకుంది. అయితే, ఈ సారి రాష్ట్ర ప్రభుత్వ అధికారిక వేడుకల్లో విశేష అంశం చోటు చేసుకున్నది. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్‌లో సెప్టెంబర్ 17న ప్రభుత్వం 'ప్రజా పాలన దినోత్సవం' పేరుతో అధికారికంగా నిర్వహించిన ఉత్సవాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ''నిజాం నియంతృత్వంపై సామాన్యుడు సాయుధ పోరాటంతో సాధించుకున్న విజయం ఈ రోజు అనుభవిస్తోన్న ప్రజాస్వామ్యం. ప్రపంచ ఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించ దగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిది. 1948 సెప్టెంబర్ 17.. ఈ పోరాటంలో ప్రజలు విజయం సాధించి, స్వేచ్ఛాపతాకను ఎగురవేసిన రోజు'' అని ఆయన అన్న మాటలు అక్షర సత్యాలు నేడు తెలంగాణ ప్రజలు అనుభవిస్తున్న ప్రజాస్వామ్యం, స్వేచ్ఛలను నాటి తెలంగాణ సాయుధ పోరాట ఫలంగా ప్రస్తుతించటం ప్రభుత్వం వైపు నుంచి ముందడుగు. ఇదేదో అధికారిక గుర్తింపునకు తహతహలాడడం కాదు. తెలంగాణ ప్రజలు ఏనాడో ఆ పోరాటాన్ని గుండెల్లో గూడు కట్టుకొని ఆరాధిస్తున్నారు. అయితే, వ్యవస్థ మార్పునకు దారి తీసిన నాటి పోరాట ప్రాముఖ్యతను ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి చాటడమే కాకుండా, భవిష్యత్తుకు కూడా అదే పోరాటం స్ఫూర్తి అనడం నాలుగున్నర వేల బలిదానాలకు దక్కాల్సిన గౌరవమే.

ఇది సత్పరిణామమే, అయినప్పటికీ సరిపోదు. 'సెప్టెంబర్ 17'ను 'తెలంగాణ విలీన దినం' గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నాడు పరిపూర్ణమవుతుంది. ఎందుకంటే, 'సెప్టెంబర్ 17'ను ఏ పేరుతో నిర్వహించాలనే దానిపై ఎన్నో ఏళ్ళుగా చర్చోపచర్చలు సాగుతున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, నాటి తెలంగాణ ఉద్యమంలో ఇదొక ప్రధాన అంశంగా ఉండేది. 1948లో హైదరాబాద్ సంస్థానం నిజాం రాచరికం వ్యవస్థ నుంచి భారత యూనియన్‌లో విలీనమైందనేది చారిత్రక వాస్తవం. స్థూలంగా తెలంగాణలో అన్ని పార్టీలు, ముఖ్యంగా నాటి ప్రజా పోరాటానికి నేతృత్వం వహించిన సిపిఐ, నిజాం వ్యతిరేక పోరాటంలో పాల్గొన్న స్టేట్ కాంగ్రెస్ వారసత్వం పుణికిపుచ్చుకున్న కాంగ్రెస్ 'సెప్టెంబర్ 17'ను తెలంగాణ దినోత్సవంగా నిర్వహించడంపై ఆమోదానికి వచ్చాయి. కమ్యూనిస్టు పార్టీ అనేక దశాబ్దాలుగా సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు సాయుధ పోరాట వారోత్సవాలను ఏటా నిర్వహిస్తూ, ముగింపు రోజున జాతీయ జెండాను ఎగురవేసి, భారీ సభను నిర్వహిస్తోంది. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి దాదాపు అన్ని పార్టీలు తమ తమ కార్యాలయాలలో ఆ రోజున జాతీయ జెండాను విధిగా ఎగురవేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తమ కార్యాలయం కొలువై ఉన్న గాంధీభవన్‌లో ఈసారి కూడా తెలంగాణ విలీన దినోత్సవం పేరుతో ఉత్సవాలు నిర్వహించింది. అలాంటప్పుడు ఆ పార్టీ నేతృత్వం వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం 'సెప్టెంబర్ 17'ను ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహించడంలో ఔచిత్యమేమిటి? తెలంగాణ విలీన దినంగా అధికారికంగా ప్రకటించి నిర్వహించడంలో మీనమేషాలు ఎందుకు? తెలంగాణలో ఇదొక విచిత్ర పరిస్థితి. ప్రతిపక్షంలో ఉండగా తెలంగాణ విలీన దినోత్సవంగా పాటించిన బిఆర్ఎస్, కాంగ్రెస్‌లో అధికారంలోకి వచ్చాక వేరు పేర్లతో నిర్వహించడం వైరుధ్యం. వారికి ఆయా కాలాలలో మిత్రపక్షంగా ఉన్న ఎంఐఎంను నొప్పించ కూడదనే ఇలాంటి వెసులుబాటు ఇస్తున్నాయనేది జనాంతికంగా వినిపించే అభిప్రాయం. చారిత్రక వాస్తవాలను కప్పిపుచ్చితే, వాస్తవాలను వక్రీకరించి లబ్ధి పొందాలనుకునే శక్తులకు ఊతమిస్తున్నట్లవుతుంది.

ఎందుకంటే నాటి మహోజ్వల పోరాట చరిత్రను ముస్లిం రాజు, హిందూ ప్రజలకు జరిగిన మత పోరాటంగా చిత్రీకరించేందుకు దాదాపు మూడు దశాబ్దాలుగా బిజెపి , ఆర్ఎస్ఎస్ కిందా మీదా పడుతున్నాయి. 1998 సెప్టెంబర్ 17న నాటి కేంద్ర హోం మంత్రి అద్వానీని నిజాం కాలేజీకి పిలిపించి 'తెలంగాణ విమోచన దినోత్సవం' నిర్వహించింది. నాటి నుంచి చరిత్ర వక్రీకరించి, ప్రజలను విభజించి రాజకీయ లబ్ధి పొందేందుకు తీవ్ర ప్రయత్నాలను సాగిస్తున్నది సంఘ్ పరివార్. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా 2023 నుంచి సెప్టెంబర్ 17న 'జాతీయ సమైక్యత దినోత్సవం'గా అధికార వేడుకలను నిర్వహించడం ప్రారంభించారు. అదే ఏడాది నుంచి సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లో 'తెలంగాణ విమోచన దినం' పేరిట బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉత్సవాలను కొనసాగిస్తున్నది. ఆ సందర్భంగా నాటి పోరాట కీర్తిని తొలి హోం మంత్రి సర్దార్ వల్లభ్ బాయ్ పటేల్‌కు కట్టబెట్టి, ప్రజా పోరాటానికి దిక్సూచిగా నిలిచిన కమ్యూనిస్టుల పాత్రను కుదించే ప్రయత్నం నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. ఈసారి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేంద్ర రక్షణశాఖామాత్యులు రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగం అదే బాటలో సాగింది.హైదరాబాద్ సంస్థానంలో జరిగినది మత పోరాటం కాదు, ప్రజల పోరాటమని తెలియజేసేందుకు నాటి పోరాట చరిత్రకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ప్రచారం కల్పించాలి. పాఠ్యాంశాలలో చేర్చి, సాయుధ పోరాటం, వీరుల చరిత్రతో మ్యూజియం లేదా స్మారక కేంద్రం ఏర్పాటు చేయడం సముచితం. నాటి ప్రముఖ వీర యోధుల విగ్రహాలను ఏర్పాటు చేయడం, ప్రధాన ప్రాంతాలు, పథకాలు, ప్రాజెక్టులకు పేర్లు పెట్టడం ద్వారా భవిష్యత్తు తరాలు చరిత్ర వక్రీకరణలకు లోనవకుండా దోహదం చేసినట్లవుతుంది. అన్నిటికి మించి మరొక అడుగు ముందుకు వేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం వచ్చే ఏడాదికల్లా 'సెప్టెంబర్ 17' ను విలీన దినోత్సవంగా నిర్వహించడం ద్వారా ఈసారి ఆయన ప్రసంగంలో చేసిన వ్యాఖ్యలకు సార్థకత లభిస్తుంది.

## ప్రజాస్వామ్యం కోసం వేదిక ఇచ్చారు... స్పందన ఎక్కడ?

లేఖ

ప్రభుత్వాన్ని మనం ప్రజల సేవకుడిగా చూడాలని నేర్పారు. దేశ అభివృద్ధికి, సంక్షేమానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిని అందించాల్సిందేనని భావిస్తాం. అందుకే ప్రతి కుటుంబం తన ఆదాయంలో కొంత భాగాన్ని పన్నుల రూపంలో చెల్లించి, ప్రభుత్వంపై నమ్మకంతో జీవిస్తోంది. తన సమస్యను చెప్పుకునేందుకు, తన కష్టాలను వినిపించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వేదికలు ఉన్నాయని నమ్ముతూ ముందడుగు వేస్తుంది. గ్రామాల్లో నీటి సమస్య వచ్చినా, పట్టణాల్లో విద్యుత్ నిలిచిపోయినా, ఆసుపత్రిలో మందులు అందక బాధపడుతున్నా, స్కాలర్‌షిప్ అందక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నా ఇలా ఎన్ని సమస్యలు ఉన్నా ఇవన్నీ ప్రభుత్వానికి తెలియజేసేందుకు ఇ–మెయిల్ ఐడిలు, టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేశారు. కానీ వాటి వలన ఎటువంటి స్పందన ఉండటం లేదు. ఫిర్యాదు చేసిన తర్వాత రోజులు, వారాలు గడిచినా పరిష్కారం లేకపోవడం అనుభవంగా మారుతోంది. సమస్య ఎక్కడికి వెళ్లిందో కూడా తెలియని పరిస్థితులు చాలాచోట్ల కనిపిస్తున్నాయి. ప్రభుత్వం అందిస్తున్న సేవలు పేరుకోసం మాత్రమేనా? సమస్యను వినేందుకు ఉన్న నెంబర్లు కేవలం రూపకల్పనగా మిగిలిపోయాయా? అనే ప్రశ్నలు ప్రతి ఒక్కరి మనసులో కలుగుతున్నాయి. ప్రజల బాధను పట్టించుకోకుండా ప్రభుత్వ కార్యాలయాలు వ్యవహరించడంతో నమ్మకం క్రమంగా తగ్గుతోంది. ప్రతి వ్యక్తి చెల్లించే పన్నుల ద్వారా ప్రభుత్వ సేవలపై ఆధారపడుతూ జీవిస్తాడు. అలాంటి సమయంలో స్పందన లేకపోతే నిరాశ.. ప్రభుత్వంపై నమ్మకం పోతుంది. అలాంటప్పుడు సమస్యను పరిష్కరించుకునేందుకు మధ్యవర్తులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది, వ్యవస్థపై అసహనం పెరిగి, సామాజిక సంక్షోభంగా మారుతుంది. ప్రజాస్వామ్యం కేవలం ఎన్నికలతో మాత్రమే పరిమి తం కాదు. రోజువారీ సేవల ద్వారా, సమస్యలపై స్పందించే విధానాల ద్వారా ప్రజల భాగస్వామ్యం పెరుగుతుంది. అధికారుల పని కేవలం ఆదేశాలు ఇవ్వడం కాదు ప్రజల మాట విని, తక్షణంగా స్పందించి, అవసరమైన చర్యలు తీసుకోవడం ముఖ్యమైన బాధ్యత. ఒక ఫోన్ కాల్‌కు కూడా సమాధానం అందని పరిస్థితిలో ఉన్న కార్యాలయాలు ప్రజల సమస్యలను పరిష్కరించగలవా? అనే ప్రశ్న ఎన్నో చోట్ల మారుమ్రోగుతోంది. స్పందించకపోవడం వల్ల ప్రజలు అసహనంతో నిండిపోతున్నారు. మధ్యవర్తుల వద్దకు వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

సేవలపై విశ్వాసం తగ్గిపోతోంది. ఇది వ్యక్తిగత సమస్యగానే కాదు, సమాజ స్థాయిలో ప్రభావాన్ని చూపే పెద్ద సంక్షోభంగా మారుతోంది. న్యాయంగా సేవలు అందకపోతే సామాజిక అసమానతలు, అసంతృప్తి, నిరుత్సాహం పెరిగే ప్రమాదం ఉంది. ప్రభుత్వానికి ప్రజల నుండి వినిపిస్తున్న సమస్యను వినాలి సమస్యను తెలిపిన తర్వాత కనీసం స్పందన ఇవ్వడం కూడా కష్టంగా మారితే, ప్రభుత్వం నిజంగా ప్రజల కోసం పనిచేస్తుందా? పేరు కోసం మాత్రమే ఈ సేవలను అందిస్తున్నదా? అనే ప్రశ్నలు సామాన్యుల మనసుల్లో కలుగుతున్నాయి. ఫిర్యాదులను సమయానికి స్వీకరించేలా, పారదర్శకంగా వాటి స్థితిని తెలియజేసే లా వ్యవస్థను బలపరచాలి. అందుబాటులో ఉన్న నెంబర్లు పనిచేస్తున్నాయా? సమాధానాలు అందుతున్నాయా? సమస్యలను వినేందుకు అధికారులు శ్రద్ధ చూపుతున్నారా? అన్నది కేవలం కార్యాలయాల పనిగా కాకుండా సామాజిక బాధ్యతగా చూడాలి. ప్రజల సమస్యలను పరిష్కరించడం ద్వారా ప్రభుత్వానికి గౌరవం పెరుగుతుంది. ప్రజలు కూడా నమ్మకంతో ముందడుగు వేయగలరు. ఇప్పటికైనా ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించి, ప్రతి ఫిర్యాదును గౌరవంగా స్వీకరించేలా వ్యవస్థను నిర్మించాల్సిన అవసరం ఉంది. ప్రజల మాట వినాలి టోల్ ఫ్రీ నెంబర్లు కు మెయిల్స్ కి వెంటనే స్పందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అప్పుడే ప్రభుత్వం నిజమైన సేవకుడిగా నిలబడగలదు. లేనిపక్షంలో నిరాశతో ప్రభుత్వంపై నమ్మకాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుంది.

సోరుపాక అనిల్ కుమార్
7997894505

# నిరుద్యోగంపై ఏ నివేదికలను నమ్మాలి?

నంటూ బెనర్జీ

భారతదేశ కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవియా ఇటీవలే చేసిన ప్రకటన ప్రకారం జి–20 దేశాలలో భారతదేశ నిరుద్యోగిత రేటు రెండు శాతంతో అత్యల్పంగా ఉంది. అయితే, వివిధ ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల రికార్డుల ప్రకారం ఈ ప్రకటన విశ్వసనీయతను కోల్పోయింది. జాతీయ కెరీర్ సర్వీస్ పోర్టల్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు, ఉపాధి సామర్థ్యాన్ని పెంపొందించడం గురించి 'మెంటార్ టుగెదర్' అనే డిజిటల్ మెంటార్‌షిప్ ప్లాట్‌ఫామ్, అలాగే 'క్వికర్' అనే క్లాసిఫైడ్స్ ఆన్‌లైన్ సైట్‌తో తన మంత్రిత్వ శాఖ ఎంఒయుపై సంతకం చేసిన సందర్భంలో మాండవియా ఈ విషయాన్ని ప్రస్తావించారు.

మరో ప్రభుత్వ విభాగం గణాంక, కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ (ఎంఒఎస్‌పిఐ) విడుదల చేసిన సర్వే రికార్డుల గురించి మాండవియా ఆధీనంలోని కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖకు పూర్తిగా తెలిసి ఉండకపోవచ్చు. ఎంఒఎస్‌పి ఐ గత సంవత్సరం నిరుద్యోగితను 3.2 శాతంగా నమోదు చేసింది. ఇది చాలా ఎక్కువ. ఈ రెండు గణాంకాల మధ్య వ్యత్యాసం 60 శాతంగా ఉంది. పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పిఎల్ఎఫ్ఎస్) డేటా ప్రకారం, 2024లో భారతదేశ అధికారిక నిరుద్యోగిత రేటు 3.2 శాతం, ఇది అంతకు ముందు సంవత్సరం 3.1 శాతం కంటే స్వల్పంగా పెరిగింది. ఈ అధిక నిరుద్యోగిత రేటుకు ప్రధాన కారణం, మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు స్వల్పంగా తగ్గడం. అయితే, పురుషుల భాగస్వామ్య రేటు మాత్రం స్వల్పంగా పెరిగింది.





పిఎల్ఎఫ్ఎస్ డేటా ప్రకారం, మొత్తం నిరుద్యోగిత రేటు 3.2 శాతం కాగా, శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు (ఎల్ఎఫ్‌పిఆర్) 59.6 శాతానికి తగ్గింది. మహిళా ఎల్ఎఫ్‌పిఆర్ గత సంవత్సరం 41.3 శాతం నుంచి 40.3 శాతానికి పడిపోయింది. పురుషుల ఎల్ఎఫ్‌పిఆర్ 78.3 శాతం నుంచి 79.2 శాతానికి పెరిగింది. గణాంక, కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ నిర్వహించే ముఖ్య సర్వేలలో ఎల్ఎఫ్‌పిఆర్ ఒకటి. దీని పద్ధతి ప్రిన్సిపల్, సబ్సిడరీ స్టేటస్‌పై ఆధారపడి ఉంటుంది. ఇది కరెంట్ వీక్లీ స్టేటస్ (సిడబ్ల్యుఎస్)తో పోలిస్తే భిన్నమైన చిత్రాన్ని చూపిస్తుంది. సిడబ్ల్యుఎస్ ప్రకారం 2024లో నిరుద్యోగిత రేటు 4.9 శాతానికి తగ్గింది. ఈ డేటా వివిధ ప్రాంతాలు, లింగాలలో భిన్నమైన ధోరణులను చూపిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో మొత్తం నిరుద్యోగిత తగ్గుముఖం పట్టినా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళల భాగస్వామ్యం తగ్గింది.

అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఒ) నివేదికల ప్రకారం 2024 లో భారతదేశ మొత్తం నిరుద్యోగిత రేటులో తగ్గుదల కనిపించినప్పటికీ, కచ్చితమైన సంఖ్య, పురుషులు, మహిళల ధోరణులపై నివేదికలు భిన్నంగా ఉన్నాయి. ఐఎల్ఒ నివేదిక ప్రకారం సాధారణ, స్వయం ఉపాధి కార్మికులకు నిజ వేతనాలు తగ్గాయి. అయితే, సంస్థాగత రంగంలో యువతకు ఉపాధి పెరగడం, ఎక్కువమంది మహిళలు శ్రామిక శక్తిలో చేరడం కనిపించింది. ఈ–శ్రమ్ పోర్టల్ అసంఘటిత కార్మికుల డేటాబేస్‌ను రూపొందించడం, సామాజిక భద్రతా పథకాలను అనుసంధానించడం కొనసాగిస్తోంది. 2024 డిసెంబర్ నాటికి 30.5 కోట్లకు పైగా కార్మికులు ఇందులో నమోదయ్యారు.

ఈ–శ్రమ్ పోర్టల్ వివిధ సామాజిక భద్రతా పథకాలను అనుసంధానించే సెంట్రల్ హబ్. ఐఎల్ఒ నివేదికలోని ముఖ్య అంశాలు: ఇపిఎఫ్ఒ (ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ) సభ్యత్వాలలో నికర పెరుగుదల, ఇది సంఘటిత ఉపాధి వైపు మళ్లడాన్ని సూచిస్తుంది. (29 ఏళ్ల లోపు) యువకులు సంఘటిత రంగంలో నికర వేతన పెరుగుదలలో అధిక భాగం ఉన్నారు. మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు (ఎఫ్ఎల్ఎఫ్‌పిఆర్)లో చెప్పుకోదగిన పెరుగుదల. స్వయం ఉపాధి కార్మికుల సంఖ్య ఎక్కువగా ఉండడం వ్యాపార కార్యకలాపాలు, సులభమైన పని వైపు చూస్తున్న ధోరణిని సూచిస్తుంది. సాధారణ, స్వయం ఉపాధి కార్మికులకు నిజ వేతనాలు స్తంభించడం లేదా తగ్గడాన్ని పరిశీలిస్తే కేవలం రోజువారీ కూలీలకే స్వల్పంగా వేతనం పెరుగుతున్న ధోరణికి కనపడుతోంది.

పరస్పర విరుద్ధమైన నిరుద్యోగ గణాంకాలు, దేశంలో ఏటా 100 రోజులు మాత్రమే ఉద్యోగ హామీ లభిస్తున్న నిరుద్యోగుల సంఖ్య పెరుగుదలను గురించి వివరించలేదు. 2024–25లో ఈ పథకం కింద కనీస సగటు దినసరి వేతనం కేవలం రూ. 279. మరి మిగిలిన 265 రోజులు ఈ ఉద్యోగార్థులు ఏం చేస్తారు? వారికి ఎక్కడ ఉపాధి దొరుకుతుంది? వారు ఇంకా ఎన్ని రోజులు పని చేయగలుగుతారు? గత ఆర్థిక సంవత్సరంలో, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (మహాత్మాగాంధీ నరేగా) కోసం ప్రభుత్వం రూ.86,000 కోట్లను కేటాయించింది. ఇది ఈ పథకం చరిత్రలోనే అత్యధిక బడ్జెట్ అంచనా. ఆర్థిక సంవత్సరం మొదటి ఐదు నెలల్లోనే, బడ్జెట్‌లో దాదాపు 60 శాతం ఖర్చయింది. ఇది తక్కువ వేతనం ఉన్న ఈ ఉద్యోగాలకు ఎంత డిమాండ్ ఉందో సూచిస్తుంది.

మరోవైపు, దేశంలోని ప్రముఖ ప్రభుత్వేతర సంస్థలలో ఒకటైన సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సిఎంఐఇ) భారతదేశంలో నిరుద్యోగం గురించి పూర్తిగా భిన్నమైన చిత్రాన్ని అందిస్తుంది. సిఎంఐఇ అంచనా ప్రకారం, భారతదేశ ప్రస్తుత నిరుద్యోగ రేటు 7.1 శాతం. సిఎంఐఇ నెలవారీ నిరుద్యోగ రేటు డేటా ప్రకారం, ఈ సంవత్సరం మార్చిలో ఇది 7.6 శాతం, ఏప్రిల్‌లో 7.7 శాతం, మేలో 6.9 శాతం, జూలైలో 6.8 శాతం, ఆగస్టులో 7.1శాతంగా ఉంది. ఈ సంవత్సరం మార్చిలో, భారతదేశ కార్మిక మార్కెట్ కుంచించుకు పోయిందని, సుమారు 4.2 మిలియన్ల మంది ఉద్యోగాలను కోల్పోయారని లేదా ఉద్యోగం కోసం వెతకడం మానేశారని సిఎంఐఇ ఇటీవల ఉపాధి ధోరణులపై నివేదించింది. గత జూన్‌లో కనిపించిన నిరుద్యోగ పెరుగుదల గ్రామీణ భారతదేశంలో కేంద్రీకృతమై ఉంది. నిరుద్యోగ రేట్లు హెచ్చుతగ్గులకు లోనవుతూ ఉంటాయి. ఉదాహరణకు, గత సంవత్సరం జూన్‌లో గ్రామీణ, పట్టణ రంగాలలోని సమస్యల కారణంగా నిరుద్యోగ రేటు 9.2 శాతానికి పెరిగింది. తర్వాత నవంబర్ నాటికి స్వల్పంగా తగ్గి ఎనిమిది శాతానికి చేరింది.

వాస్తవానికి, సిఎంఐఇ ఇటీవల వెలువరించిన డేటా మరింత తీవ్రమైన ఉద్యోగలేమి పరిస్థితిని చూపిస్తుంది. దాని ప్రకారం, 20–24 ఏళ్ల మధ్య వయస్సు గల భారతీయులలో 44.5 శాతం మందికి ఉద్యోగం లేదు. వారిలో చాలామందికి గ్రాడ్యుయేట్ లేదా పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీలు కూడా ఉన్నాయి. 'ఇండియా స్కిల్స్' నివేదిక – 2025 ప్రకారం, భారతీయ గ్రాడ్యుయేట్లలో కేవలం 54.8 శాతం మంది మాత్రమే ఉద్యోగానికి అర్హులు. నిరుద్యోగంపై అధికారిక, స్వతంత్ర డేటా మధ్య ఉన్న వైరుధ్యాలు తరచుగా సమస్య వాస్తవ పరిస్థితిని కప్పిపుచ్చుతాయి. దురదృష్టవశాత్తూ, వివిధ ప్రభుత్వ సంస్థల నుండి వచ్చే నిరుద్యోగ డేటా ఈ తీవ్రమైన, క్లిష్టమైన సమస్య తీవ్రతను తక్కువ చేసి చూపిస్తున్నట్లు స్పష్టమవుతోంది. తీవ్రమైన యువ నిరుద్యోగం లేదా అండర్ ఎంప్లాయ్‌మెంట్(అర్హత కంటే తక్కువ స్థాయి ఉద్యోగాలు) గురించి చాలా తక్కువగా ప్రస్తావిస్తున్నారు. జూన్ 2025 లో 15–29 ఏళ్ల మధ్య వయస్సు గల యువత నిరుద్యోగ రేటు 15.3 శాతంగా ఉంది. పట్టణ యువత నిరుద్యోగ రేటు 18.8 శాతానికి చేరుకుంది. గత మేలో ఒక నివేదిక ప్రకారం, చాలామంది నిరుద్యోగ యువకులు 'నిరుత్సాహపడిన కార్మికులు'గా మారి, ఉద్యోగాల కోసం వెతకడం పూర్తిగా మానేశారు. 2023లో గ్రాడ్యుయేట్ల నిరుద్యోగ రేటు 29.1శాతం కాగా, చదవడం, రాయడం తెలియని వారిలో ఇది కేవలం 3.4 శాతంగా ఉంది.

సంఘటితరంగంలో కొత్త ఉద్యోగాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఉద్యోగ మార్కెట్‌లో అనియుత రంగం ఆధిపత్యం పెరిగింది. ఇక్కడ ఎక్కువ మంది కార్మికులకు తక్కువ వేతనాలు, ఉద్యోగ భద్రత లేకపోవడం వల్ల అధిక స్థాయిలో అండర్ ఎంప్లాయ్‌మెంట్ లేదా కనిపించని నిరుద్యోగం ఉంది. భారీ, అస్తవ్యస్తమైన అనియుత రంగం కారణంగా నిరుద్యోగాన్ని కచ్చితంగా కొలవడం దాదాపు అసాధ్యం. ఆశ్చర్యకరంగా అధికారిక డేటా పూర్తిగా భిన్నమైన చిత్రాన్ని చూపిస్తుంది. 2023–24 లో 4.67 కోట్ల ఉద్యోగాలతో ఉపాధి కల్పనలో అధిక వేగాన్ని, 2024–25లో కూడా అదే వేగాన్ని కొనసాగిస్తూ, సంఘటిత, అనియుత రంగాలలో వృద్ధి కనిపిస్తున్నట్లు పేర్కొంటోంది. అదే సమయంలో భారతదేశ ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఇపిఎఫ్ఒ)లో రిజిస్ట్రేషన్‌లు మాత్రం తగ్గుతున్నాయి. ఇది చాలా గందరగోళంగా ఉంది. వివిధ అధికారిక, ప్రభుత్వేతర సంస్థల నుండి వచ్చే ఉద్యోగ డేటా సరిపోలడం లేదు. బహుశా, దేశంలోని నిరుద్యోగ పరిస్థితిపై కొంత విశ్వసనీయమైన అంకెలను అందించేందుకు ఉపాధి మంత్రి మన్‌సుఖ్ మాండవియా పార్లమెంటులో ఒక ప్రకటన చేయాల్సిన సమయం ఆసన్నమైంది.

(ఐపిఎ సర్వీస్)

# కెటిఆర్ కు 'జూబ్లీహిల్స్' పరీక్ష?



ఎస్.కె. జకీర్

''జూబ్లీహిల్స్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం కావాలి'' అని కెటిఆర్ పిలుపు నిచ్చారు. ఈ ఉప ఎన్నికను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు బాధ్యతను కెటిఆర్ తన భుజాన ఎత్తుకున్నారు.

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో అనుకున్న ఫలితం రాని పక్షంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి రాజీనామా చేస్తానని కెటిఆర్ సవాలు చేస్తారేమో తెలియదు. నిజానికి ఈ ఉపఎన్నిక కెటిఆర్ నాయకత్వ పటిమకు, ప్రతిభకు పరీక్ష.


''కొన్నిబస్తీల్లో వెనుకంజలో ఉన్నాం. కలిసికట్టుగా పనిచేసి పార్టీ గెలుపుకోసం కృషి చేయాలి'' అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో అన్నారు. ''ప్రతి కుటుంబంలో గొడవలు సహజం. వాటిని వీధుల్లోకి తీసుకురాం. ఒక గదిలో కూర్చొని పరిష్కరించుకుంటాం. అంతేకానీ బజారుకెక్కుతామా!'' అని మరో సభలో ఆయన చెప్పారు. ఈ వ్యాఖ్యలు జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత కుటుంబసభ్యుల మధ్య జరుగుతున్న ఘర్షణల గురించి చేసి ఉండవచ్చు. కానీ తన సోదరి కవితతో తలెత్తిన విబేధాలను పరిష్కరించుకోలేకపోయిన కెటిఆర్ వ్యాఖ్యలు హాస్యాస్పదంగా కనిపిస్తున్నవి. 'కొన్ని బస్తీల్లో వెనుకంజలో ఉన్నా మ'ని కెటిఆర్ స్వయంగా ఒప్పుకోవ డం వలన బిఆర్ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బలహీనంగా ఉన్నట్టు అర్థమవుతోంది. ఈ ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో పార్టీని గెలిపించడమే గోపీనాథ్‌కు సరైన నివాళి అని కెటిఆర్ పేర్కొన్నారు.

ఓటుకు రూ.5 వేలు పంచితే గెలుస్తామని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారని విమర్శించారు. అసలు ఓటర్లకు ప్రత్యక్షంగా, పరోక్షంగా డబ్బు పంపిణీ చేసే సంస్కృతిని తెలంగాణ అంతటా విస్తరింపజేసిన ఘనత కెసిఆర్ పార్టీకి దక్కుతుందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. హుజురాబాద్, మునుగోడు, దుబ్బాక ఉపఎన్నికల్లో డబ్బు ఎలా ప్రవహించిందో బిజెపి ఎంపిలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు వంటి వారు లెక్కలతో సహా చెప్పగలరు. ఎన్నికల్లో డబ్బు ప్రభావం చంద్రబాబు, వైఎస్.రాజశేఖరరెడ్డి హయాంలోనూ ఉన్నప్పటికీ 'ధనబలాన్ని' ఎక్కువగా ప్రదర్శించిన పార్టీగా బిఆర్ఎస్ కు అపకీర్తి ఉన్నది. పైగా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలో ఉండిన బిఆర్ఎస్ కనుసన్నల్లో 'ఫోన్ ట్యాపింగ్' జరిపి ప్రత్యర్థి పార్టీ కాంగ్రెస్ అభ్యర్థులకు డబ్బు చేరకుండా వలపన్ని పట్టుకున్న ఘటనలు కోకొల్లలు. ఫోన్ ట్యాపింగ్ కేసులోని నిందితులే ఈ విషయాలను 'సిట్' కు ఇచ్చిన వాంగ్మూలంలో తెలిపినట్టు కథనాలు వచ్చాయి. అప్పటి ఎస్ఐబి చీఫ్, మాజీ ఐపిఎస్ అధికారి ప్రభాకరరావు సారథ్యంలో పోలీసు అధికారులే ఒక 'ముఠా' గా, ప్రయివేటు సైన్యంగా ఏర్పడి ఎంతగా స్వైరవిహారం చేశారో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ 'సిట్' కు తెలిపారు.

సార్వత్రిక ఎన్నికల అగ్ని పరీక్షలో విఫలమై 'ఫామ్ హౌస్ వాసం' చేస్తున్న బిఆర్ఎస్‌కు ఇప్పుడు అన్నీ అగ్ని పరీక్షలే. అన్నీ సవాళ్ళే. ఇందులో కెసిఆర్ కుటుంబంలో రచ్చకెక్కిన రాజకీయ విభేదాల నుంచి ఆ పార్టీ బయటపడలేకపోతున్నది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు అగ్ని పరీక్ష మాత్రమే కాదు, బిఆర్ఎస్ కు జీవన్మరణ పరీక్ష. ఈ ఉప ఎన్నికలో నెగ్గితే పార్టీకి జీవకళ రానుంది. కంటోన్మెంటులాగా ఓడిపోతే పార్టీ పరిస్థితి మరింత దిగజారిపోతుందని కెసిఆర్, కెటిఆర్ వణికిపోతున్నారు. బిఆర్ఎస్ ముఖ్య నాయకులపై కవిత అవినీతి ఆరోపణలు ఒక పక్క, పార్టీ నుంచి కవిత సస్పెన్షన్ బిఆర్ఎస్ ను నైతికంగా కుంగదీస్తున్నది. కనుక జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం బిఆర్ఎస్‌కు రాజకీయంగా 'ప్రాణభిక్ష' పెడుతుందో, లేదో చూడవలసి ఉన్నది. ఈ ఉప ఎన్నికలో బిఆర్ఎస్ విజయం గులాబీ జెండాకు ప్రాణ వాయువు. కెసిఆర్ కారుకు రాజకీయంగా బుల్లెట్ ప్రూఫ్ అవుతుంది.

''బిఆర్ఎస్, బిజెపిలో విలీనం కాబోతుంది. బిఆర్ఎస్ లో కాంగ్రెస్ కోవర్టుల రాజకీయమే నడుస్తుంది'' అని కవిత బిఆర్ఎస్ ఉనికి మీదే అనుమానాలు రేకెత్తించేలా రాజకీయ ఆరోపణలు చేసారు. అధికార కాంగ్రెస్ పార్టీ సైతం కెసిఆర్, కెటిఆర్ ల అవినీతికి బిజెపి రక్షణ కవచంలా నిలుస్తుందని, బిజెపి, బిఆర్ఎస్ తెరచాటు రాజకీయాలు నడుపు తున్నారంటూ విమర్శిస్తోంది. ఇక బిజెపి విషయానికొస్తే తెలంగాణలో బిఆర్ఎస్ గులాబీ ఎప్పుడో వాడిపోయిందని, కెసిఆర్ కారు పార్టీ ఓటమితోనే కుదేలయింది బిఆర్ఎస్ చచ్చిన పాము అంటూ గులాబీ పార్టీ అస్తిత్వాన్ని సవాల్ చేస్తున్నారు. ఇలా బిఆర్ఎస్ పార్టీ చుట్టూ కవిత, రేవంత్, బిజెపి లు ఆరోపణలతో, విమర్శలతో, సవాళ్లతో ముప్పేట దాడి చేస్తున్న ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ కు ముఖ్యంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు ఈ జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో పార్టీ గెలుపు అత్యంత కీలకమైనది.






ఈ ఉప ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ తన మునపటి హవాను కొనసాగించగలిగితే అది అధికార కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు అవుతుంది. కానీ బిఆర్ఎస్ పై, ఆ పార్టీ ముఖ్య నాయకులపై కవిత చేసిన అవినీతి ఆరోపణలు జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ప్రభావం చూపవచ్చు. బిఆర్ఎస్ విజయం సాధించగలిగితేనే ప్రత్యర్థుల అవినీతి ఆరోపణలకు, అక్రమాల విమర్శలకు,'విలీన' ప్రచారానికి చెక్ పెట్టినట్టవుతుంది. బిఆర్ఎస్ భవిష్యత్ నాయకత్వం మీద కూడా పార్టీ క్యాడర్‌లో భరోసా అందించినట్టవుతుంది. అలాకాకుండా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రజామోదం పొందకపోతే ఇక రానున్న రోజులలో బిఆర్ఎస్ మనుగడకు 'తీవ్ర ప్రమాదం' ఎదురు కానుంది.

జూబ్లీహిల్స్ సిట్టింగ్ స్థానాన్ని ఎలాగైనా కైవసం చేసుకోవాలని బిఆర్ఎస్ పట్టుదలగా ఉంది. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ భార్య మాగంటి సునీతను అభ్యర్థిగా బరిలోకి దించుతున్నారు. నియోజకవర్గంలోని పార్టీ కేడర్ కూడా ఆమె అభ్యర్థిత్వానికి ఆమో దం తెలిపింది. అయితే, అధికార కాంగ్రెస్ పార్టీ ఎత్తుగడలు, బిఆర్ఎస్‌పై కేసులు, కవిత ఎపిసోడ్ పార్టీకి ఇబ్బందికరంగా మారాయి. పార్టీ పరిస్థితి నానాటికీ దిగజారుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ఉప ఎన్నికలో కచ్చితంగా గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించిన జస్టిస్ పిసి.ఘోష్ కమిషన్ కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నివేదికలో కెసిఆర్‌ను ప్రధాన బాధ్యుడ్ని చేసింది. ఈ కేసుపై సిబిఐ విచారణకు కేంద్రప్రభుత్వం ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపించింది.

ఫార్ములా ఈ కార్ రేసు కేసులో కెటిఆర్ క్విడ్ ప్రోకోకు పాల్పడ్డారని ఎసిబి ఆధారాలు సమకూర్చి పెట్టుకుంది. ఈ రెండూ బిఆర్ఎస్ కు ఇబ్బందికరంగా మారాయి. ఇవి పార్టీ ఇమేజ్‌ను దెబ్బతీశాయి. అయితే 'హైడ్రా'ను అస్త్రంగా మలుచుకునేందుకు బిఆర్ఎస్ సిద్ధమవుతున్నప్పటికీ అది పెద్దగా వర్కవుట్ అయ్యేలా లేదు. హైడ్రా ద్వారా రేవంత్ ప్రభుత్వం బిల్డర్లను బెదిరిస్తోందని, వాళ్ల నుంచి డబ్బులు వసూలు చేస్తోందని కెటిఆర్ ఆరోపిస్తున్నారు.

పేదల ఇళ్లను కూల గొడుతోందని, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటేస్తే పేదల ఇళ్లు ఉండవని చెప్తున్నారు. ఈ మాటల్ని జనం పెద్దగా పట్టించుకోవడం లేదు. హైడ్రా బతుకమ్మ కుంట వంటి చెరువులను, జలవనరులను కాపాడింది. దాదాపు రూ.500కోట్లకు పైగా విలువచేసే ఆస్తులను ఆక్రమణదారుల నుంచి రక్షించింది. కనుక హైడ్రా ట్రాక్ రికార్డును కాంగ్రెస్ పార్టీ తనకు అనుకూలంగా మలచుకుంటోంది.

అయితే ఎలాగైనా జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలవాల్సిన పరిస్థితి బిఆర్ఎస్ కు ఏర్పడింది. పార్టీమారిన ఎమ్మెల్యేల స్థానాల్లో ఉపఎన్నికలు వస్తాయని, కేడర్ సిద్ధంగా ఉండాలని బిఆర్ఎస్ ఎప్పటినుంచో చెప్తూ వస్తోంది. సుప్రీం కోర్టు తీర్పుతో బిఆర్ఎస్‌లో ఆ నమ్మకం కూడా కలిగింది. కానీ జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలిస్తేనే కేడర్‌లో ఆ నమ్మకం వస్తుంది. అప్పుడు పార్టీ మారిన ఎమ్మెల్యేల స్థానాల్లో ఉపఎన్నికలు వచ్చినా తమదే గెలుపు అని చెప్పుకునేందుకు వీలవుతుంది. అందుకే ముందు జూబ్లీహిల్స్ బైపోల్‌లో గెలవాల్సిన ఆవశ్యకత బిఆర్ఎస్‌కు ఏర్పడింది.

బిఆర్ఎస్ పార్టీకి జూబ్లీహిల్స్ ఎన్నిక అత్యంత ప్రతిష్ఠాత్మకమే. అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాల్లో ఫలితాలు ప్రతికూలంగా వచ్చినప్పటికీ, హైదరాబాద్,ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో మాత్రం అనుకూల ఫలితాలు వచ్చాయి.

కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, ఎన్నికలు ఎప్పుడు జరిగినా కెసిఆర్ నేతృత్వంలో వంద స్థానాలు ఖాయమని కెసిఆర్ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్‌లో బిఆర్ఎస్ బలంగా ఉందని, ప్రజల నుంచి పూర్తి మద్దతు ఉంటుందని అంటున్నారు.

ఇదిలాఉండగా బిఆర్ఎస్ అభ్యర్థిగా ఖరారు అయిన మాగంటి సునీత కుటుంబ సభ్యుల మధ్య గతంలో ఎప్పుడో నెలకొన్న విభేధాలు ఇప్పుడు ఎన్నికల వేళ బయటపడుతుండడం పట్ల కెటిఆర్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మాగంటి గోపీనాథ్ సోదరుడు వజ్రనాథ్ కొన్ని చానళ్లలో సునీతను ఉద్దేశించి ''ఆమె పొటెన్షియల్ అభ్యర్థి కాదు'' అన్న వ్యాఖ్యలు వైరల్ అవుతున్నవి. వజ్రనాథ్ కూడా బిఆర్ఎస్ టికెట్టు ఆశించారు. కానీ పార్టీ హైకమాండ్ సునీత అభ్యర్థిత్వం వైపు మొగ్గు చూపింది. దీంతో ఆ కుటుంబంలో పరిణామాలు పార్టీపై ఎంత ప్రభావం చూపుతాయో వేచి చూడాలి.

ఇక కవిత తరపున 'తెలంగాణ జాగృతి' అభ్యర్థి రంగంలో దిగబోతున్నారు. మరోవైపున చింతపండు నవీన్ సెప్టెంబర్ 17 న ప్రకటించిన 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' అభ్యర్థి కూడా బరిలో దిగడం తథ్యం. దీంతో జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బహుముఖ పోటీ జరిగే అవకాశాలు కనిపిస్తున్నవి. తెలంగాణ రాజ్యాధికార పార్టీ, కవిత అభ్యర్థి బిఆర్ఎస్ విజయానికి గండికొట్టే అవకాశాలపై చర్చ జరుగుతోంది.

## అకాల వర్షాలతో చెరువులు, కుంటలకు జలసిరి

ప్రజాపక్షం /శివ్వంపేట: ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాల లోని చెరువులు, కుంటలు జలసిరి సంతరించు కుంటున్నా యి. బంగాళాఖాతం లో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ప్రతిరోజు వ ర్షాలు కురుస్తూ జనజీవనాన్ని అతలాకుతలం చేస్తు ఎప్పుడు వానొస్తుందో ఎప్పుడు ఎండకొడు తుందో కూడా తెలియని విభిన్న వాతావ రణం కనిపిస్తుంది. ఎండలు దంచి కొట్టుడు వానలు ఉరికి కొట్టుడు అన్నట్టుగా విచిత్ర పరిస్థితులు ప్రస్తుతం ఏర్పడుతుంది. అకాల వర్షాలకు దాదాపుగా అన్ని గ్రామాలలోని చెరువులు, కుంటలు జల సిరితో కళకళలాడు తున్నాయి.



## నిజాంపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్‌పి ఆకస్మిక తనిఖీ

ప్రజాపక్షం/నిజాంపేట్:నిజాంపేట పోలీస్ ను గురు వారం రోజున మెదక్ జిల్లా ఎస్‌పి డి.వి.శ్రీనివాస రావు, సందర్శించి, పోలీస్ స్టేషన్ రికార్డు లను పరిశీ లించి, పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండల పరిధి లో గల ప్రతి గ్రామాలలో సైబర్ నేరాల పట్ల అవగాహనా కల్పించి, సైబర్ నేరాల భారిన ఎవరు పడకుండా చూడాలని సూచించినారు. ఎస్‌పి తో పాటు తూప్రాన్ డిఎస్‌పి నరేందర్ గౌడ్, రామాయంపేట సిఐ వెంకట రాజా గౌడ్, ఎస్‌బి సిఐ సందీప్ రెడ్డి, నిజాంపేట ఎస్‌ఐ రాజేష్, ఏఎస్ఐ జైపాల్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్, ప్రకాష్, మురళీధర్, సుధాకర్, సునీత, రైటర్ రాజు, కోర్ట్ పిసి మహేష్, సిబ్బంది దయా నంద్, విజయ్, హరీష్, విజయ్, మానస ఉన్నారు.



## భూసేకరణ పనులు వేగవంతం చేయాలి : కలెక్టర్ ప్రావీణ్య



ప్రజాపక్షం/సంగారెడ్డి:జిల్లాలో జరుగుతున్న భూసేకరణ పనుల వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశమందిరంలో రెవెన్యూ అధికారులతో రీజినల రింగ్ రోడ్డు ,రోడ్ ఓవర్ బ్రిడ్జీలు నేషనల్ ఇన్‌వెస్ట్‌మెంట్ మాన్యు ఫ్యాక్చరింగ్ జోన్ (ఎన్‌ఐఎమ్‌జి) కోసం జరుగుతున్న భూ సేకరణ అంశాలను సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూసేకరణలో ప్రజల న్యాయమైన హక్కులు కాపాడబడేలా రైతులకు న్యాయం జరిగేలా అలాగే అభివృద్ధి ప్రాజెక్టులు ఆలస్యం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రీజినల్ రింగ్‌రోడ్డు భూసేకరణ విషయమై భూముల సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. భూ సేకరణలో న్యాయం జరిగేలా విక్రయ విలువలను ఆధారంగా పరిగణించాల్సిందిగా పేర్కొన్నారు. అదే విధంగా జహీరాబాద్ పరిధిలో ఏర్పాటు చేయబోతున్న నేషనల్ ఇన్‌వెస్ట్‌మెంట్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్‌కు సంబందించిన భూసేకరణ పురోగతిని కూడా కలెక్టర్ సమీక్షించారు. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్మెంట్ కార్పొరేషన్ తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల మౌళిక వసతుల అభివృద్ధి సంస్థ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం మేరకు నీమ్జ్‌లో భాగంగా జహీరాబాద్ స్మార్ట్ ఇండస్ట్రియలల్ కారిడార్ అభివృద్ధి చేయబడనున్నది. ఈ నేపథ్యంలో పారిశ్రామిక కారిడార్ కోసం అవసరమైన భూములు సేకరణపై అధికారులు సమగ్ర నివేదికను సమర్పించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ మాధురి రెవెన్యూ అధికారులు నేషనల్ ఇన్‌వెస్ట్‌మెంట్ మాన్యుఫాక్చరింగ్ జోన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్‌కు ఎరువుల కొరత.. రైతుల ఇబ్బందులు

### మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఇదే దుస్థితి



ప్రజాపక్షం / మంచిర్యాల :ఖరీఫ్ సీజన్‌లో యూరియా కోసం రైతులు పడుతున్న కష్టాలు అన్నీ ఇన్నీ కావు. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం సిర్సా గ్రామంలో యూరియా దొరకక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే పరిస్థితి జిల్లా వ్యాప్తంగా ఉంది. కోటపల్లి మండలం సిర్సాలో గురువారం తెల్లవారుజాము నుంచే రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద బారులు తీరారు. గంటల కొద్దీ నిలబడినా యూరియా లభించకపోవడంతో అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు నేరుగా క్యూలైన్‌లో నిలబడగా, మరికొందరు గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట చెప్పులతో క్యూ కట్టి తమ స్థానం నిర్ధారించుకోవడం సమస్య తీవ్రతకు అద్దం పడుతోంది.

**పంటల ఎదుగుదల ఆగిపోతుంది..**

యూరియా లేకపోవడంతో పంటల ఎదుగుదల ఆగిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజంతా క్యూలైన్‌లో నిలబడటం వల్ల పొలం పనులు, ఇంటి పనులు ఆగిపోతున్నాయని వాపోయారు. యూరియా పంపిణీకి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి రావడం ఈ సమస్య ఎంత తీవ్రంగా ఉందో తెలియజేస్తోంది. రైతులు ఇంత కష్టపడుతున్నా ఎరువుల కొరత ఎందుకు ఏర్పడుతోందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వాలు యూరియా పంపిణీ చేయడంలో విఫలమయ్యాయని రైతులు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యవేక్షణ లోపమా లేక కేంద్ర ప్రభుత్వం నుంచి సరైన సాయం అందడం లేదా అనేది చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఉన్న ప్రజా ప్రభుత్వంలో కూడా రైతులు ఇలాంటి కష్టాలు పడటం పట్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే పంటలపై ప్రభావం చూపుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చెప్పులతో క్యూ కట్టే పరిస్థితి రావడంతో రైతుల దయనీయస్థితి ఏర్పడింది. అధికారులకు సరైన ప్రణాళిక లేకపోవడం వల్లనే ఈ పరిస్థితి తలెత్తిందని, తక్షణమే యూరియా అందుబాటులోకి తీసుకొని రావాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## మైనర్ బాలికపై లైంగిక దాడి.. నిందితుడికి 20 ఏళ్ల జైలుశిక్ష

ప్రజాపక్షం /ఆసిఫాబాద్ :మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధిస్తూ ఆసిఫాబాద్ జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంవి. రమేష్ తీర్పు ఇచ్చారని జిల్లా ఎస్‌పి కాంతిలాల్ పాటిల్ తెలిపారు. జిల్లాలోని ఒక మండలానికి చెందిన ఎనిమిదేళ్ల బాలికపై రామేశ్వర్ (23) అనే వ్యక్తి మాయమాటలు చెప్పి లైంగిక దాడికి పాల్పడ్డాడు. కడుపు నొప్పి రావడంతో బాలిక తల్లికి విషయం చెప్పగా, ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. అప్పటి జైనూర్ ఎస్‌ఐ సందీప్ కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించారు. ప్రాసిక్యూషన్ తరఫున పిపి జగన్మోహన్ రావు సాక్షులను విచారించగా, నేరం రుజువైనట్లు జడ్జి నిర్ధారించారు. దీంతో నిందితుడికి శిక్ష విధించారు. కేసులో కృషి చేసిన డిఎస్‌పి చిత్తరంజన్, జైనూర్ సిఐ రమేష్, ఎస్‌ఐ రవికుమార్, కోర్టు పోలీస్ సిబ్బందిని ఎస్‌పి అభినందించారు.

## లారీ డ్రైవర్ నిర్లక్ష్యం .. మహిళ ప్రాణం బలి



ప్రజాపక్షం/సంగారెడ్డి : ఓ లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా మహిళ నిండు ప్రాణం బలైపోయ్యాయి . సంగారెడ్డి పట్టణం పోతిరెడ్డి పల్లి చౌరస్తా వద్ద రెడ్ సిగ్నల్ పడిన కూడా ఓ లారీ డ్రైవర్ లారీని ముందుకు అతివేగంగా తీసుకోచ్చాడు. అప్పుడే రోడ్డు దాటుతున్న ముగ్గురిని ఢీ కొటింది. ఈ ఘటనలో సదాశివపేటకు చెందిన విజయలక్ష్మి (56) లారీ వెనుక భాగంలో టైరు కింద పడి శరీరం నుజ్జు నుజ్జయి అక్కడికక్కడే మృతి చెందింది. మరో ఇద్దర వ్యక్తులకు స్వల్ప గాయాలు అయ్యాయి. గాయపడ్డ ఇద్దరిని సంగారెడ్డి రూరల్ పోలీసులు ఆసుపత్రికి తరలించారు. అలాగే ఈ ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని సంగారెడ్డి సంగారెడ్డి రూరల్ పోలీసులు పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది. ఘటన అనంతరం జాతీయ రహదారిపై భారీగా ట్రాపిక్ జామ్ అవ్వగా పోలీసులు ట్రాఫిక్ ను పునరుద్దరించారు.

## ప్లాస్టిక్ వస్తువులు వద్దు, వెదురు వస్తువులు ముద్దు...



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :గురువారం రోజున నిర్మల్ జిల్లా కేంద్రంలోని పిఆర్టీయు భవన్ లో జిల్లా అధ్యోక్షుడు సిలివేలి లక్ష్మి నర్సయ్య ,ఆధ్వర్యంలో ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ముందుగా మేదరి కులస్తులు వారి కుల దైవం అయిన కంకాలమ్మ కు పూజ చేసి సమావేశాన్ని ప్రారంభించారు.అనంతరం జిల్లా అధ్యక్షుడు లక్ష్మి నర్సయ్య మాట్లాడుతూ,మేదరులు అన్నీ రంగాల్లో వెనుకబడ్డారని, దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని,ప్రభుత్వ పథకాలలో మేధారులకు అ వకాశాలు కల్పించి తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు.దేశంలోని 29 రాష్ట్రాలలో ఎస్సీ,ఎస్టీ జాబితాలో మహేంద్రులు ఉన్నారని,ఉమ్మడి రాష్ట్రాల్లో బీసీ ఏలో ఉన్నారన్నారు.తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.వెదురుకు ప్రపంచంలో ఎంతో గుర్తింపు ఉందన్నారు.ప్రతీవ్యక్తి నిత్యవసరాలవలే వెదురు వస్తువులు కూడాఎంతో అవసరం అన్నారు.ఇలాంటివి తయారు చేసే కార్మికులను ప్రతి ఒ క్కరూ అభినందించాలన్నారు.ప్రజలు ప్లాస్టిక్ వస్తువులకు బదులు వెదురు వస్తువులను వాడాలన్నారు.ఈ కార్యక్రమంలో మేదరి సంఘం జిల్లా ప్ర ధాన కార్యదర్శి ఊరే దశరథ్,రాష్ట్ర,జిల్లా నాయకులు,మేదరికులస్తు లు, తదితరులు పాల్గొన్నా రు.

# పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా జరగాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..



ప్రజాపక్షం/నిర్మల్ :పత్తి కొనుగోళ్లు సాఫీగా జరిగేందుకు చర్యలు చేపట్టాల ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ,మార్కెటింగ్,ప్రణాళిక శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా జరిగేలా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.రైతులకు మద్దతు ధర(ఎంఎస్‌పి) కింద తగిన ధర లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో తూకం,చెల్లింపుల్లో పారదర్శకత పాటించాలని,రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.అలాగే పత్తి మార్కెటింగ్ సీజన్ 2025–26 లో జిల్లా సగటుదిగుబడి అంచనాకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్టు కలెక్టర్ తెలిపారు.ఈ కమిటీ మండలాల వారీగా పత్తి సాగు విస్తీర్ణం,అంచనా ఉత్పత్తి వివరాలు సేకరించి వాస్తవికంగా సగటు దిగుబడిని లెక్కించనుందని తెలిపారు.రాష్ట్ర సగటు క ంటే 10 శాతం మించితే ప్రత్యేక ధ్రువీకరణతో మాత్రమే ఆమోదం ఉంటుందని స్పష్టం చేశారు.రైతులు సహకరించి కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా ఎం.ఎస్.పి వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.అనంతరం సిఎంఆర్(కస్టమ్ మిల్లింగ్ రైస్) పై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్,సిపిఒ జీవరత్నం,ఎడి మార్కెటింగ్ గజానన్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్,డిఎస్ఒ రాజేందర్,డిఎం సుధాకర్,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పెంపు కోరుతూ ఎంఆర్‌ఒ కార్యాలయం ముట్టడి




ప్రజాపక్షం/ఎడపల్లి:దివ్యాంగులకు రూ.6వేలు, వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలకు రూ. 4వేల చొప్పున పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వీహెచ్‌పీఎస్, ఎంఆర్‌పీఎస్ అనుబంధ సంఘాలు ఎడపల్లిలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి ఎమ్మార్వోకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ మాట్లాడారు. కండరాల క్షీణత ఉన్న వారికి రూ. 15వేల పెన్షన్ ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. పెన్షన్ పెంపు హామీని నెరవేర్చకపోతే రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కొత్త పెన్షన్ మంజూరు చేయకపోతే రాజకీయంగా కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారి భూమయ్య మాదిగ, ఎంఎంఎస్ జిల్లా సీనియర్ నాయకురాలు పిల్లంగోలి సావిత్రి మాదిగ, ఎంఆర్‌పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాడెం అబ్బయ్య, పిల్లంగోయి సాయమ్మ, ముంతాజ్ బేగం, నూర్జాహాన్ బేగం, లక్ష్మి , కళావతి, సవిత, సుమలత పాల్గొన్నారు.

## లాభాల వాటాకోసం నేడు సింగరేణి కార్మికుల ధర్నా



ప్రజాపక్షం /కాసిపేట:సింగరేణి సంస్థ కు వచ్చిన లాభాల్లో 35 శాతం వాటాను కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం మందమర్రి ఏరియా జిఎం కార్యాలయం ఎదుట చేప ట్టే ధర్నాను కార్మికులు విజయవంతం చే యాలని యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ముస్కే సమ్మయ్య పిలుపునిచ్చా రు. గురువారం కాసిపేట 2 గనిపై ఏర్పా టు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన ప్రసంగించారు. స్ట్రక్చర్ స్థాయి సమావేశాల్లో యాజమాన్యం అంగీకరించిన అంశాల ను అమలు చేయడంలో విఫలమైందని పేర్కొన్నారు. సొంత ఇల్లు పథకం, పె ర్క్స్‌పై ఆదాయ పన్నును కంపెనీ భరించాలని, మైనింగ్ స్టాఫ్, ట్రేడ్ మెన్‌లకు ఉద్యోగాలు కల్పించాలని, డిస్మిస్ అయిన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి బకాయి ఉన్న రూ.43 వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని కోరారు. కొ త్త బొగ్గు బావులను తెరిచి, సంస్థ అభివృ ద్ధి, కార్మిక సంక్షేమంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికుల సంక్షేమం కోసం వారి ఉద్యోగ భద్రత దృ ష్టిలో ఉం చుకొని చేపట్టే ధర్నా కార్యక్రమానికి సింగరేణి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కో రారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వస్త్ నారి సశక్త్ పరిహారాల శిబిరాలకు స్పందన



ప్రజాపక్షం/పాపన్నపేట: స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. పాపన్నపేట మండల కేంద్రం లోని పిహెచిసి లో నిర్వహిస్తున్న స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని పరిశీలించి,వైద్య సౌకర్యాలు గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన కుటుంబమే దేశ సంక్షేమం అని అన్నారు. మహిళలు తమ కుటుంబం బాగుండాలని నిరంతరం సేవలందిస్తూ తన ఆరోగ్యంపై అశ్రద్ధ చూపుతున్నదని, అటువంటి మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని దేశవ్యాప్తంగా మహిళలకు పెద్దపీట వేస్తూ స్వస్థనారి సశక్త్ పరివార్ అభియాన్‌కు రూపకల్పన చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం సెప్టెంబ ర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు 15 రోజులు పా టు ప్రతి వైద్య కేంద్రం లోనూ నిరంతరం సేవలందించనున్నట్లు తెలిపారు. ఈ వైద్య సేవలను ప్రతి మహిళ తప్పనిసరిగా వినియోగించుకొని సమాజానికి సంపూర్ణ ఆరోగ్యవంతమైన శిశువును అందించాలని కోరారు. మహి ళా శిశు ఆరోగ్యం కొరకు 14 రకాల సేవలు ఈ మెగా శిబిరం ద్వారా అం దిస్తున్నట్లు తెలిపారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలు ఆరోగ్యవంతమైన శిశువు ను అందించేందుకు తీసుకోవలసిన పౌష్టికాహారం పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లావైద్యాధికారులుసి బ్బందితదితరులుపాల్గొన్నారు.

# రేషన్ బియ్యంతో అక్రమ దందా

### సిర్పూర్ టి రైస్ మిల్లులో 50 క్వింటాళ్ల బియ్యం పట్టివేత



ప్రజాపక్షం / సిర్పూర్ టి :ప్రజలకు ప్రభుత్వం అందించే ఉచి త రేషన్ బియ్యాన్ని అక్రమంగా రైస్ మిల్లుల్లో నిల్వ చేసి అ క్రమ దందా సాగిస్తున్న వ్యవహారం వెలుగులోకి వచ్చింది. మండల కేంద్రంలోని దత్తసాయి రైస్ మిల్లుపై పోలీసులు, త హసీల్దార్ రాహిముద్దీన్ సంయుక్తంగా దాడి చేయగా, 50 క్వి ంటాళ్లకు పైగా రేషన్ బియ్యం పట్టుబడింది. ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. ప్రభుత్వ పథకాలకు చెందిన బి య్యం అక్రమ నిల్వలు పట్టబడటంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, సివిల్ సప్లైస్ శాఖ నిబంధనలు పట్టించుకోకుండా మిల్లర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గతంలో నిబంధనలు ఉల్లంఘించిన మిల్లర్లపై సరైన చర్యలు తీసుకోకపోవడం, బ్యాంక్ గ్యారంటీలు రద్దు చేయకపోవడం వల్ల ఇలాంటి అక్రమాలకు ప్రోత్సాహం లభిస్తోందని ప్రజా సంఘాలు విమర్శిస్తున్నాయి.

**అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

ప్రభుత్వ బియ్యం అక్రమ నిల్వలు భవిష్యత్తులో మరిన్ని సమస్యలకు దారితీస్తాయని ప్రజా సంఘాల నేతలు హెచ్చరిస్తున్నా రు. అక్రమాలకు పాల్పడుతున్న మిల్లుల యజమానులపై తక్షణమే చట్టపరమైన కేసులు నమోదు చేయాలని, సివిల్ సప్లై ఎ న్ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు ముమ్మరం చేసి అక్రమాలను అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## త్యాగాలు స్మరించుకుంటూ వారు చూపిన బాటలో సాగుదాం: ఎమ్మెల్యే




ప్రజాపక్షం/నిజామాబాద్ :నిజాం నిరంకుశ పాలనలో తమ మాన, ప్రా ణాలను పణంగా పెట్టి పో రాడిన వారి త్యాగాలను స్మరించుకుంటూ వారు చూపిన బాటలో సాగుదామని అర్బన్ ఎమ్మెల్యే ధ న్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. గురువారం కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, ఫీల్డ్ ఆఫీస్ నిజామాబాద్ ఆధ్వర్యంలో గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన హైదరాబాద్ విమోచన దినోత్సవం మూడవ రోజు ఛాయాచిత్ర ప్రదర్శనకు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ హాజరై మాట్లాడారు. సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ విమోచన దినోత్సవం ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. నిజాం నిరంకుశ పాలన నుంచి హైదరాబాద్ సంస్థానాన్ని విముక్తి చేసేందుకు పోరాడిన రామ్ జీ గోండు, కొమురం భీమ్, చాకలి ఐలమ్మ, బండి యా దగిరి, భాగ్యరెడ్డివర్మ, కోదాటి నారాయణరావు, వందేమాతరం రామచంద్రరావు తదితరుల ప్రముఖుల ఫొటోలను ఏర్పాటు చేశారన్నారు. అదేవిధంగా స్వచ్ఛభారత్ భాగంగా అర్బన్ ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సెం ట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆ ఫీసర్ ధర్మనాయక్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామ్మోహన్‌రెడ్డి, పిఆర్‌ఒ డాక్టర్ దండుస్వామి, లెఫ్టినెంట్ ఎన్‌సిసిఆఫీసర్ ఎం.రామస్వామి, సిబిసి ఎపిఎ రషీద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెన్షన్లు పెంచాలని తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత

ప్రజాపక్షం/దిలావర్‌పూర్:పెన్షన్లు పెంచాలని రోజున ఎం.ఆర్.పి ఎస్ ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ర్యాలీ నిర్వహించి తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ రమేష్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నందకుమార్ మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ 6000 అందిస్తామని అలాగే వృద్ధుల వితంతువుల పెన్షన్లు 4000 కు పెంచుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగిందని,ఎలక్షన్ మేనిఫెస్టోలో కూడా చెప్పడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరాలు గడుస్తున్నా పెన్షన్లు డబ్బులు పెంచడం లేదని దివ్యాంగులకు,వృద్ధులకు వికలాంగులకు పెరిగిన రేట్ల ప్రకారం పెన్షన్ డబ్బులు సరిపోవడం లేదని ప్రభుత్వం తక్షణమే పెన్షన్లు పెంచి దివ్యాంగులను వృద్ధులను ఆదుకోవాలని,కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సాయి చందు మాదిగ, సాగర్ ,ముత్యం,గజేందర్,దిలావర్పూర్ ఇంచార్జ్,లక్ష్మ ణ్,మహిళలు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల విభాగం...పరిష్కారం ఎక్కడా ?




ప్రజాపక్షం/నిర్మల్ :ప్రతి సోమవారం జిల్లాలో నిర్వహిం చే ప్రజా ఫిర్యాదుల స్వీకరణ ఇప్పుడు ప్రజలకు భరోసా ఇవ్వాల్సిన వేదికగా కాకుండా,సమస్యల భారాన్ని పోగు చేసే వేదికగా మారింది.వందల సంఖ్యలో ప్రజలు జిల్లా కేంద్రానికి చేరుకుంటారు.చిన్న చిన్న సమస్యల నుంచి పెద్ద సమస్యల వరకు ఫిర్యాదులు కుప్పలు కుప్పలుగా పోతున్నాయి.కానీ ఆ ఫిర్యాదుల పరిష్కారంపై గణాంకా లు బహిర్గతం కావడం లేదు.ప్రతి వారం వందల సంఖ్యలో సమస్యలు జి ల్లా స్థాయికి చేరుకోవడం ఒకవై పు స్థానిక అధికారుల ని ర్లక్ష్యాన్ని,మరోవైపు ప్రభుత్వ ని ర్వీర్యతను బహిర్గతం చేస్తోంది.మండల తహసీల్దార్ ,ఎ ంపిడిఒ,గ్రామస్థాయి అధికారుల వద్ద పరిష్కరించగలిగే సమస్యలే ఎక్కువగా జిల్లా కేంద్రానికి చేరుకోవడం పరిపాలనా వైఫల్యానికి నిదర్శనం.ప్రజలు స్థానిక అధికారులపై నమ్మకం కోల్పోయారు.ఫిర్యాదులు పరిష్కారం కాకపోవడం వల్ల చివరకు జిల్లా కేంద్రానికి రావడం తప్ప మరో మార్గం కనిపించడం లేదు.ప్రజా ఫిర్యాదుల విభాగం ఒక నామమాత్రపు ప్రదర్శన వేదికగా మారిపోయింది.అధికారులు"స్వీకరిస్తున్నాం" అని చెప్పే తీరుకే పరిమితం అవుతున్నా రు.కానీ పరిష్కారం చేసే తీరులో నిర్లక్ష్యం,పారదర్శకత లేకపోవడం స్పష్టంగా కనిపిస్తోంది.ప్రభుత్వం కూడా ఈ కార్యక్రమాన్ని ఒక చట్ర ంలో పెట్టి మానిటరింగ్ చేయడ ంలో విఫలమైంది.ప్రతి సోమవారం ఎన్ని ఫిర్యాదులు వ చ్చాయి.ఎన్ని పరిష్కా రం అయ్యాయి.ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి.అన్న గణా ంకాలను బహిర్గతం చేయకపోవ డం అనుమానాలకు తా విస్తోంది.నిజంగా పరిష్కారం అ వుతున్నాయా..?లేక ప్రజల విన్నపాలు కాగితాలకే పరిమితం అవుతున్నాయా..?అన్న ప్రశ్నలు వినిపిస్తున్నా యి.ప్రజా ఫిర్యాదుల విభాగం అసలు లక్ష్యం ప్రజలకు వేగవంతమైన పరిష్కారం అందించడం.కానీ వాస్తవానికి ఇది ప్రజల ఆశలను వాయిదా వేస్తూ,సమస్యలను లా క్కుంటూ వెళ్ళే విధానంగా మారింది.స్థానిక స్థాయి లో పాలు సరిదిద్దకపోతే,డిజిటల్ ట్రాకింగ్ వ్యవస్థలు లేకపో తే,వారానికో సారి గణాంకాలు ప్రకటించకపోతే,ఈ కార ్యక్రమం ప్రజలకు దిక్కు కాకుండా ఒక నిరాశా కేంద్రమే అవుతుంది.

## విత్తనోత్పత్తి క్షేత్రాలను పరిశీలించిన అధికారులు




**ప్రజాపక్షం/ముత్తారం:** 'ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం' కార్యక్రమంలో భాగంగా ఈ వానకాలం సాగుకి ప్రతి గ్రామానికి ముగ్గురు రైతులకు వరి, పెసర విత్తనాలను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు వ్యవసాయ శాఖ ద్వారా పంపిణీ చేయడం జరిగింది. గురువారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న వరి, పెసర విత్తనోత్పత్తి క్షేత్రాలను తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ శాస్త్రవేత్త డా. ఎం. రాజేందర్ ప్రసాద్, మండల వ్యవసాయ అధికారిని అనూష, విస్తరణ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ క్షేత్ర సందర్శనలో భాగంగా శాస్త్రవేత్త డాక్టర్ ఎం. రాజేంద్రప్రసాద్ రైతులకు విత్తనోత్పత్తిలో మెళకువలను వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులతో పాటు రైతులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనం రైతన్నకు ఆపన్న హస్తం



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** నాణ్యమైన విత్తనం రైతన్నకు ఆపన్న హస్తమని వ్యవసాయ పరిశోధన కరీంనగర్ ప్రధాన శాస్త్రవేత్త డా.బి.రామ్ ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి రెవెన్యూ గ్రామంలో ము గ్గురు రైతులకు, పరిశోధనా కేంద్రాల్లో అభివృద్ధి చేసిన నాణ్యమైన విత్తనాన్ని సరఫరా చేసి విత్తనోత్పత్తిని గ్రామంలోనే ప్రోత్సహించేందుకు గ్రామగ్రామాన నాణ్యమైన విత్తనం అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు, వంతడ్పుల గ్రామాలలో వరి క్షేత్రాలను పరిశీలించి బెరుకులు తీసివేయాలని సూచించారు. శాస్త్రవేత్తలు డా.జి.ఉషారాణి, ఇ.ఉమారాణి, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మండల ఎఒ సూర్యనారాయణ, ఎఇఒ మమత, రాకేష్, రైతులు బైరెడ్డి మరణారెడ్డి, యాళ్ల తిరుపతిరెడ్డి, దేవేందర్‌రెడ్డి, శివ, మహేందర్‌రెడ్డి తదితరులున్నారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



**ప్రజాపక్షం/జమ్మికుంట:** ఇసుక అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హుజురాబాద్ ఎసిపి మాధవి హెచ్చరించారు. ఈ మేరకు జమ్మికుంట రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎసిపి మాధవి మాట్లాడారు. కరీంనగర్ సిపి గౌష్ ఆలం ఆదేశాల మేరకు జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో గురువారం తెల్లవారుజామున స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సబ్ డివిజన్ పరిధిలోని పోలీసుల ఆధ్వర్యంలో కార్డెన్‌సర్చ్ నిర్వహించినట్లు తెలిపారు. గ్రామంలో ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న 15 ఇసుక ట్రాక్టర్లు , ఎలాంటి పత్రాలు లేని 15 ట్రాక్టర్లను గుర్తించి పట్టుకుని సీజ్‌చేసి జమ్మికుంట రూరల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా సహించేది లేదన్నారు. గుట్కా, గంజాయి తదితర నిషేధిత క్రయవిక్రయాలు జరిగే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎసిపి మాధవి వెంట జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ, జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మి నారాయణ, హుజురాబాద్ డివిజన్ ఎస్ఐలు, ఎఐఎస్ఐలు, హెడ్‌కానిస్టేబుల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్‌జిఎఫ్ఐ జోనల్ స్థాయి క్రీడలలో గాయత్రి విద్యానికేతన్‌కు బంగారు పతకాలు



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** సోమవారం రోజున పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జిఎఫ్ఐ )జోనల్ స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు ,కె . శ్రీనాథ్ 1500మీ బంగారు పతకం, బి. అక్షిత 400 మీ బంగారు పతకం, ఎస్. లోహిక 800 మీ కాంస్య పతకం, ఎస్.వరసిద్ధు డిస్కస్ త్రో , షార్ట్ పుట్ కాంస్య పతకాలు సాధించి ప్రతిభ చాటారు. గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యాధికారి సురేందర్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ ఎంపిక పట్ల గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ చదువుతో పాటు క్రీడలను ప్రోత్సహిస్తున్నామని అందుకే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని మంచి ఫలితాలు సాధిస్తున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రజనీదేవి,ప్రిన్సిపాల్ విజయ్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎ. అజయ్ కుమార్,బి.మంజుల సంతోషాన్ని వ్యక్తం చేసి అభినందించారు.

## ఆల్ఫోర్స్ మహిళా కళాశాలలో నెలసరి ఆరోగ్య పరిశుభ్రత అవగాహన




**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** కరీంనగర్ పట్టణంలోని ఆల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ పిజి కళాశాలలో ఎడబ్ల్యుడిసి ఉమెన్ ఎంపవర్‌మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో మాసిక శుద్ధి, పిసిఒఎస్‌పై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కరెస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డి, రెనే హాస్పిటల్ ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ బంగారి రజిని ప్రియదర్శిని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తమ విద్యార్థులు వారి నెలసరి పరిశుభ్రత ఆరోగ్య విధివిధానాలను తెలుసుకోవాలన్న సదుద్దేశ్యంతో డా.బంగారి రజిని ప్రియదర్శిని ఆహ్వానించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ముఖ్యంగా అనియత రుతుక్రమం ఉన్నవారు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలని సూచించారు. నాణ్యమైన ఉత్పత్తులు వాడడం, ప్రతి 4 నుంచి 6 గంటలకు ఒకసారి ప్యాడ్ మార్చడం అలవాటు చేసుకోవాలని, వాడిన ప్యాడ్స్‌ను ఫ్లష్ చేయరాదని తెలియజేశారు. కఠినమైన సబ్బులు ఉపయోగించకుండా మైల్డ్ సోప్ వాడాలని, ప్రతి రోజు తగినంత నీరు తాగుతూ సరైన ఆహారపు అలవాట్లు పాటించాలని సూచించారు. అదనంగా కాటన్ శానిటరీ ప్యాడ్స్‌తో పాటు కాటన్‌లోదుస్తులు ధరించడం ఆరోగ్యపరిరక్షణకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, ఉమెన్స్ ఎంపవర్‌మెంట్ క్లబ్ ఆర్గనైజర్స్, కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా ప్రశాంత్

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండల యువజన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా ముత్తారం గ్రామానికి చెందిన అను ప్రశాంత్‌ని నియమించారు. ఈ సందర్భంగా అను ము ప్రశాంత్ ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బా బుకి, జనరల్ సెక్రెటరీ శ్రీను బాబుకి, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ్ రె డ్డి, అలాగే తనను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తున్న పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, మాజీ జడ్‌పిటిసి చొ ప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్ల బాలాజీ, పిఎసిఎస్ చైర్మన్ అ ల్లాడి యాదగిరిరావు ,ఎస్‌సి సెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు , మా ర్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, ముత్తారం గ్రామ మాజీ సర్పంచ్ తూటి రజితరఫీ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బక్కతట్ల వినీత్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరికీమండల యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనుము ప్రశాంత్ కృతజ్ఞతలు తెలిపారు.

# సైగల భాష అందరూ నేర్చుకోవాలి

### కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి




**ప్రజాపక్షం/కరీంనగర్:** సైగలభాష అందరూ నేర్చుకోవాలని, ప్రపంచమంతా యూనివర్సల్‌గా ఒకే సైన్ లాంగ్వేజ్ ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. అంతర్జాతీయ సైన్ లాంగ్వేజీ వారోత్సవాలు ఈ నెల 22 నుంచి 28 వరకు ఈ నెల 22 నుంచి 28 వరకు నిర్వహించనున్నారు. విద్యానగర్‌లోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో ముందస్తు అంతర్జాతీయ సైన్ లాంగ్వేజీ దినోత్సవం గురువారం జరిగింది. హాజరై కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ భాషలు లేని కాలంలో సైగల ద్వారానే కమ్యూనికేషన్ ఉండేదని తెలిపారు. అందువల్ల సైన్ లాంగ్వేజీని చిన్నచూపు చూడొద్దని అన్నారు. ప్రపంచమంతా ఒకే సైన్ లాంగ్వేజ్ ఉండడం ద్మవారా అంతర్జాతీయంగా దివ్యాంగులకు ఎంతో మేలు జరుగుతుందని సూచించారు. దివ్యాంగుల భావాలను అర్థం చేసుకుని వారితో మెరుగైన కమ్యూనికేషన్ ఉండాలనే ఉద్దేశ్యంతో జిల్లాలో అక్షయ్ ఆకృతి ఫౌండేషన్ ద్వారా అధికారులకు, ఉత్సాహం ఉన్నవారికి సైన్ లాంగ్వేజీ నేర్పిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ భాష నేర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తమ సర్వీసులో ఒకసారైనా అంధుల, బధిరుల పాఠశాల్లో విధులు నిర్వహించాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వెంకటేష్, కార్యక్రమంలో ఎన్ఐఇపిఇడి బాధ్యులు డా.హిమాన్షు, ప్రియాంక, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జిసిడిఓ కృపారాణి, తహసీల్దార్ నరేందర్, బధిరుల పాఠశాల ప్రిన్సిపాల్ కమల పాల్గొన్నారు.

## ధర్మపురిలో 'స్వచ్ఛ తా హీ సేవ' ర్యాలీ




**ప్రజాపక్షం / ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పురపాలక సంఘం ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అధికారులు, నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. ముందుగా పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించిన అనంతరం స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎం. శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు నేటి నుండి గాంధీ జ యంతివరకు పక్షం రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాత్మా గాంధీ స్వతంత్ర భారత దేశం కోసం మాత్రమే కాకుండా స్వచ్ఛమైన అభివృద్ధి చెందిన దేశం కోసం కలలు కన్నారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, డిటి తిరుపతి, పశు వైద్యాధికారి డా. వేణుగోపాల్, దేవస్థానం అధ్యక్షులు జక్కు రవీందర్, నాయకులు ఎస్. దినేష్, వేముల రాజేష్, చీపిరిశెట్టి రాజేష్, ఇందారపు రామయ్య, అయ్యోరి వేణు, బండారి అశోక్, గరిగే రమేష్, గాజు భాస్కర్, మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ గంగాధర్ పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపోటములు సహజం




**ప్రజాపక్షం/రామగిరి:** క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలని ఒసిపి1 ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్ అన్నారు. రామగుండం 3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ & గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని సి.ఇ.ఆర్ క్లబ్ నందు ఆర్.జి3, ఎ.పి.ఎ, భూపాలపల్లి ఏరియాల క్రీడాకారుల మధ్య రీజినల్ స్థాయి క్యారమ్స్, చెస్ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలను ఒసిపి1 ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా కంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన రీజియన్ పేరు నిలబెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, సీనియర్ పిఓ పి.రాజేశం, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, స్పోర్ట్స్ అసిస్టెంట్ సూపర్వైజర్ పర్నా శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజిఅంజయ్య,ఇతర నిర్వాహకులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

# కిశోర బాలికల సంఘాలు ఏర్పాటు

### సిద్దిపేట కలెక్టర్ హైమావతి ఆదేశం




**ప్రజాపక్షం/ సిద్దిపేట :** జిల్లాలో మహిళ స్వయం సహాయక బృందాల తరహాలో 14 నుండి 18 సంవత్సరాల వయస్సు గల కిషోర బాలికల సంఘాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత కార్యాలయ సముదాయంలో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, పాఠశాల ఇంటర్మీడియట్, లెబర్, ఇండస్ట్రీస్, మెడికల్ అండ్ హెల్త్ శిశుసంక్షేమ శాఖ,సంబధిత ఇతర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళ శిశుసంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లాలో కిషోర బాలికల సంఘాల ఏర్పాటు ప్రక్రియ గురించి దిశానిర్దేశం చేశారు. కిషోర బాలికల సంఘాల ఏర్పాటుతో ఏన్నో సామాజిక రుగ్మతలను రూపుమాపవచ్చని తెలిపారు. 14 నుండి 18సంవత్సరాలమధ్య వయస్సు జీవితంలో అత్యంత కీలక దశ అని, ఈ దశలోసరైన మార్గదర్శకం ఇస్తే కౌమార బాలికలు సమాజానికి దారి, దీపమవుతారన్నారు. బాల్యవివాహాలు, చదువు, మానేయటం, రక్తహీనత, పౌష్టికాహారలోపం, వేధింపులు వంటి ఏన్నో సవాళ్లు కౌమార దశలో బాలికలు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రతి బాలికకు అవకాశాలు కల్పించటమే కాకుండ నిజమైన సాధికారత అని స్పష్టం చేశారు. డిఆర్‌డిఎ, డిడబ్లుఓలు. ఈ సంఘాల ఏర్పాటుతో భాగస్వాములు కావాలన్నారు. ఈలాంటి సంఘాల ద్వారా బాలికల సమస్యలను గుర్తించి అవగాహన కార్యక్రమాలను చేపట్టి అవకాశం ఉంటుందన్నారు. కిషోర బాలికల భద్రత, పోషకాహారం, ఆరోగ్య. నైపుణ్య శిక్షణ.,ఉపాధి కల్పనలో ఈ సంఘాల కీలక పాత్ర పోషిస్తాయన్నారు. పట్టణ, గ్రామీణ, అటవి ప్రాంతాల బాలికల సమస్యలను వేర్వేరుగా ఉంటాయన్నారు. వాటి స్వభానుసారం నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమాజంలో వ్యాప్తిస్తున్న అనేక రుగ్మతలను రుపుమాపగలిగే శక్తి కిషోర బాలికల్లో ఉందన్నారు. వీరిచే సంఘాలను ఏర్పాటు చేసి వీటిని బలోపేతం చేస్తే బాలికలు ఎదుర్కోంటున్న సమస్యలను సమగ్ర పరిష్కారం లభిస్తుందన్నారు. గ్రామాల వారిగా సెర్ప్, ఎపిఎం, సిసిలు, విఓఎ లు ఈ సంఘాలను ఏర్పాటు చేయాలని ఆదేవిధంగా జిల్లా అధికారులకు అవగాహన కల్పించాలన్నారు.

**ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలి**

ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియ గురించి మున్సిపల్ కమిషనర్లు,హౌజింగ్ ఎఈలు, జిల్లా అదపు కలెక్టర్‌తో సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్కింగ్ చేసాక బెస్‌మెంట్ లెవెల్‌లోకి రాని వారి వివరాలు తమవద్దకు తీసుకరావాలన్నారు. బెస్‌మెంట్ లెవెల్ అయ్యాక ఇంజనీరింగ్ అధికారులు విజిట్ చేయాలని.పెండింగ్‌లో పెట్టవద్దని సూచించారు. మండలాల్లో ఇసుక కొరత లేకుండ చూసుకోవాలన్నారు. మున్సిపాల్టీలో సైతం ఇందిరమ్మ ఇండ్ల వేగం పెంచాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈసమావేశంలో డిఆర్ఓ జయదేవ్, ఆదనపు డిఆర్ఓ సుదీర్, డిఎంహెచ్ఎం జిఎం ఇండస్ట్రీస్ గణేశ్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవీందర్‌రెడ్డి. లెబర్ అధికారి శ్రీనివాస్. జిల్లా మహిళ సమాఖ్య అధ్యక్షురాలు రేణుక. సెర్ప్ డిపిఎం వాసుదేవ్. విద్యాసాగర్. డాకయ్య, రాకేశ్.హౌజింగ్ పిడిజయదేవ్, డిపిఓ దేవకిదేవి ఇతర శాఖల అధికారులు.తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్‌లో ఉత్తీర్ణత మరింత పెరగాలి

### సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ కళాశాలల్లో ఉత్తీర్ణత మరింత పెరగాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఇంటర్మీడియట్ విద్య, రానున్న పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయడం, వివిధ అంశాలపై జిల్లాలోని ప్రభుత్వ జూనియర్, సోషల్, బిసి, ట్రైబల్, మైనార్టీ సంక్షేమ కళాశాలలు, టిజి రెసిడెన్షియల్, మోడల్ స్కూల్, కెజిబివి కళాశాలల ప్రిన్సిపాళ్లతో గురువారం కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని కళాశాలల్లో గత ఏడాది ఎంత మంది విద్యార్థులు పాస్ అయ్యారో.. కళాశాల వారిగా సమీక్షించారు. ఉత్తీర్ణత తక్కువ ఉన్న కళాశాలల ప్రిన్సిపాళ్ల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కళాశాలల్లో యూడైస్, ఎఫ్ ఆర్ ఎస్ వచ్చే వారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని రెసిడెన్షియల్ కళాశాలల్లో ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అన్ని సబ్జెక్టులపై పట్టు వచ్చేలా తీర్చిదిద్దాలని, గత ప్రశ్న పత్రాలు తీసుకొని విద్యార్థులతో ప్రాక్టీస్ చేయించాలని, అన్ అకాడమీ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని ఆదేశించారు. రానున్న పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. జిల్లా ఇంటర్ విద్యాధికారి ప్రతి కళాశాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి శ్రీనివాస్, ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చేప పిల్లలను పంపిణీ చేయాలని మంత్రికి వినతి



**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల కోసం అందించే ఉచిత చేప పిల్లల పంపిణీ ఆలస్యం అవుతున్నందున మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారని త్వరగా చేప పిల్లల పంపిణీ జరిగేలా చూడాలని మత్స్య శాఖ జిల్లా డైరెక్టర్ గురువారం పోతరవేణి క్రాంతి మంత్రికి వినతిపత్రం అందజేశా రు. లేనిపక్షంలో నగదు బదిలీ చేపించాలని అలాగే మత్స్యకారులకు నూతన పథకాలు పెట్టి ఆర్థికంగా ప్రోత్సహించాలని గురువారం హైదరాబాద్ లోని మంత్రి నివాసంలో కలిసి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి వినతి పత్రం అందజేశారు.

# ఇందిరమ్మ ఇళ్లు వేగంగా పూర్తి

### కలెక్టర్ బి. సత్యప్రసాద్



**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** ఇందిరమ్మ ఇళ్లను లబ్దిదారులతో వేగవంతంగా పూర్తి చేయించే విధంగా చూడాలని అధికారులను కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆదేశించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు మండలంలోని తిమ్మాపూర్ తండా, యామాపూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను అధికారులతో కలిసి కలెక్టర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మొదటి విడత బిల్లులు పడ్డాయా లేదా అని లబ్ధిదారుల నుండి వివరాలు అడిగి తెలుసుకుని మొదటి విడత బిల్లులు రాని వారికి త్వరగా చెల్లించే విధంగా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుందని, కేవలం లబ్దిదారులు రవాణా ఖర్చులు కూలీల ఖర్చులు చెల్లిస్తే సరిపోతుందని కలెక్టర్ అన్నారు. అనంతరం ఇబ్రహీంపట్నంలోని లైబ్రరీ పనులను, తిమ్మాపూర్ తండాలోని నూతన గ్రామపంచాయతీ భవన పనులను, యామాపూర్ గ్రామంలోని ప్రయిమరీ స్కూల్లోని వంట గది నిర్మాణ పనులను అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి నిర్మాణ పనులను సంబంధిత గుత్తేదారు త్వరగా పూర్తి చేసి బిల్లులు పొందాలని అన్నారు. అనంతరం ఆయా గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలను కలెక్టర్ సందర్శించి నాణ్యతతో కూడిన పోషక ఆహారాన్ని విద్యార్థులకు గర్భిణులకు బాలింతలకు అందించాలని అంగన్‌వాడీ టీచర్లను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట మెట్‌పల్లి ఆర్‌డిఒ శ్రీనివాస్, ఇపిఆర్ఒ లక్ష్మణ్ రావు, హౌసింగ్ పిడి ప్రసాద్, తహసీల్దార్ బిఎస్ వరప్రసాద్, ఎంపిడిఒ మహమ్మద్ సలీం, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 'ఆల్ఫోర్స్ టైనీటాట్స్'లో బతుకమ్మ సంబరాల జోష్



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్‌లోని వావిలాలపల్లిలో గల అల్ఫోర్స్ టైనీటాట్స్ ప్రాంగణంలో తెలంగాణ కళావైభవాన్ని చాటేలా బతుకమ్మ సంబరాలు జోష్ నింపాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి హాజరై దుర్గామత చిత్రపటానికి పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బతుకమ్మ ఉత్సవాలు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటి చెబుతుందని, సమాజంలో ఆనంద ఉత్సవాలకు బీజం వేస్తుందని తెలిపారు. ఈ పండుగకు తెలంగాణలో ప్రత్యేక ఉందని, ఈ పండుగ దేశ విదేశాల్లో రెట్టింపు ఉత్సాహంతో నిర్వహించుకోవడం చాలా హర్షణీయమన్నారు. ఈ పండుగ పల్లె వాతావరణం కళ్లకు కట్టే విధంగా కళకు నిదర్శనమని అభివర్ణించారు. బతుకమ్మ పండుగ అనగానే అందరికీ గుర్తుకొచ్చేది పల్లె పాటలు, కోలాటాలని తెలిపారు. నేటి కాలంలో సాంకేతిక పరిజ్ఞానం పెరిగినప్పటికీ బతుకమ్మ ఉత్సవాల వైభవం తరగకపోవడం పండుగ గొప్పతనమన్నారు. ఇంటి ఆడబిడ్డగా కొలిచే బతుకమ్మను వాడవాడలా, పల్లెల్లో, పట్టణాల్లో, నగరాల్లో ,మహానగరాల్లో మహిళలందరూ చాలా చక్కగా సమూహంగా ఏర్పడి దేదీప్యమానంగా బతుకమ్మ దీవెనలు వెల్లివిరిసే విధంగా, అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆశయంతో బతుకమ్మ ఉత్సవాలను వైభవోపేతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

## విద్యార్థుల, మహిళల భద్రత కోసమే షీ టీమ్స్



**ప్రజాపక్షం/వీర్నపల్లి:** విద్యార్థులు, మహిళల భద్రత కోస మే షీ టీమ్‌లు పని చేస్తున్నాయని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డాకె అశోక్ అన్నారు. గురువారం పా ఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థులకు షీటీం సభ్యులు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సైబర్ మోసల గురించి క్లుప్తంగా వివరించారు. మహిళలను, విద్యార్థినిలను ఎవరైన ఆకతాయిలు వేధించిన, అసంభ్యకరంగా ప్రవర్తించిన భయపడకుండా వెంటనే షీ టీంకు ఫోన్ చేసి సమస్య ను తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నా రు. ఏదైన ప్రమాదం ఉన్న, బెదిరింపులకు గురైన 100 నంబర్‌కు, ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నం 1930కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు ప్రమీల, వీరయ్య, శ్రీనివాస్,శ్రీలత, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# భావితరాలకు స్ఫూర్తినిచ్చేది ఉపాధ్యాయులే

### మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** తమ బోధనా,జ్ఞానం ద్వారా గణనీయమైన ప్రభావాన్ని చూపి భావి తరాలకు స్ఫూర్తినిచ్చేది ఉపాధ్యాయులేనని మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ వర్గాన్ని ప్రోత్సహిస్తూ తెలంగాణా ప్రజా ప్రభుత్వం ఆదేశాల మేరకు మంథని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మండల విద్యాధికారి దాసరి లక్ష్మి ఆధ్వర్యంలో రాష్ట్ర, మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు సాధించిన పలు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న హాజరై ఉత్తమ ఉపాధ్యాయులకు మేమంటో, జ్ఞాపికలు, ప్రశంశా పత్రాలు అందించి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, పాఠశాలల్లో అధునాతన బోధనా పద్ధతులు అవలంఇంచి ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డు సాధించడం అభినందనియమన్నారు. మండల విద్యాధికారి దాసరి లక్ష్మి మాట్లాడుతూ, ఉపాధ్యాయులంతా పాఠశాల స్థాయిలో చేస్తున్న కృషి ఫలితంగా జిల్లా విద్యారంగంలో మంథని మండలం ముందుకెళ్తుందని వారికి అభినందనలు తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు గెలుచుకున్న వారిని ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందించారు.

# క్రీడ

## సూపర్ 4 బెర్తు ఎవరిదో!

### శ్రీలంకపై టాస్ గెలిచిన అఫ్ఘనిస్థాన్..




ఆసియా కప్‌లో గ్రూప్ బీ సూపర్ 4 బెర్తులు మరికొన్ని గంటల్లో తేలిపోనున్నాయి. రేసులో ఉన్న శ్రీలంక, అఫ్ఘనిస్థాన్ మ్యాచ్ ఫలితంతో ముందంజ వేసే రెండు జట్లు ఖరారవుతాయి. చివరి లీగ్ మ్యాచ్ కావడంతో విజయంతో ముగించాలని ఇరుజట్లు భావిస్తున్నాయి. అబుదాబీ స్టేడియంలో జరుగుతున్న పోరులో టాస్ గెలిచిన రషీద్ ఖాన్ బ్యాటింగ్ తీసుకున్నాడు.లీగ్ దశలో హాంకాంగ్‌పై విజయంతో టోర్నీ ఆరంభించిన అఫ్ఘనిస్థాన్ రెండో మ్యాచ్‌లో బంగ్లాదేశ్ చేతిలో కంగుతిన్నది. గ్రూప్ బీ నుంచి సూపర్ 4 పై కన్నేసిన రషీద్ సేన ఈ మ్యాచ్‌లో రెండు మార్పులతో ఆడుతోంది అఫ్ఘనిస్థాన్. ఘజన్‌ఫర్, గుల్బదిన్ నయూబ్ స్థానంలో సీనియర్లు ముజీబ్ రెహ్మాన్, రసూలీ జట్టులోకి వచ్చారు. వరుసగా రెండో మ్యాచ్‌లోనూ అతికష్టమ్మీద గట్టెక్కిన చరిత అలసంక టీమ్ సైతం ఒక మార్పు చేసింది. థీక్షణ బదులు దునిత్ వెల్లలాగే ఎంపికయ్యాడు. టీ20ల్లో ఇరుజట్లు ఎనిమిదిసార్లు తలపడగా.. లంక ఐదు విజయాలతో పైచేయి సాధించింది.

**అఫ్ఘనిస్థాన్ తుది జట్టు :** సెడీఖుల్లా అటల్, రహ్మానుల్లా గుర్బాజ్(వికెట్ కీపర్), ఇబ్రహీం జద్రాన్, మొహమ్మద్ నబీ, డార్విస్ రసూలీ, అజ్మతుల్లా ఒమర్‌జాయ్, కరీం జనత్, రషీద్ ఖాన్(కెప్టెన్), ముజీబ్ రెహ్మాన్, నూర్ అహ్మద్, ఫజల్‌హక్ ఫారూఖీ.

**శ్రీలంక తుది జట్టు :** పథుమ్ నిశాంక, కుశాల్ మెండిస్ (వికెట్ కీపర్), కమిల్ మిశారా, కుశాల్ పెరీరా, చరిత్ అసలంక(కెప్టెన్), దసున్ శనక, కమిందు మెండిస్, హసరంగ, వెల్లలాగే, చమీర, నువాన్ తుషార.

## నీరాశపరచిన నీరజ్ చోప్రా కల


### కాంస్యం చేజార్చుకున్న సచిన్




వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో టైటిల్ నిలబెట్టుకోవాలనుకున్న నీరజ్ చోప్రా కల చెదిరింది. గత సీజన్‌లో విజేతగా నిలిచిన భారత బడిసె వీరుడు ఈసారి దారుణంగా విఫలమయ్యాడు. గురువారం జరిగిన జావెలిన్ త్రో ఫైనల్లో అతడు 85 మీటర్ల మార్క్‌నుఅందుకోలేకపోయాడు. ఐదు ప్రయత్నాల్లోనూ నీరజ్ ఆకట్టుకోలేకపోయాడు. టోక్యో వేదికగా జరిగిన జావెలిన్ త్రో ఫైనల్లో నీరజ్ ఫేవరెట్‌గా బరిలోకి దిగాడు. కానీ.. అంచనాలను అందుకోలేకపోయాడు. కానీ.. ఈ ఏడాది ఆసియా ఛాంపియన్‌షిప్స్‌లో వెండి పతకంతో మెరిసిన సచిన్ యాదవ్ మాత్రం అదరగొట్టాడు. నీరజ్ జావెలిన్‌ను 85 మీటర్ల దూరం విసరలేకపోయిన చోట సచిన్ ఏకంగా 86 మీటర్ల మార్క్ అందుకొని అబ్బురపరిచాడు. కానీ.. 86.27 మీటర్లతో నాలుగో స్థానంతోనే సరిపెట్టుకున్నాడు. గత ఏడేళ్లలో పోటీపడిన ప్రతి ఈవెంట్లో మెడల్ గెలుపొందిన చోప్రా.. పతకం లేకుండా తిరిగి రావడంఇదే మొదటిసారి. ఆద్యంతం ఉత్కంఠగా సాగిన టైటిల్ పోరులో ట్రినిడాడ్ వీరుడు కెషార్న్ వాల్‌కాట్ స్వర్ణం కొల్లగొట్టాడు. టోక్యో ఒలింపిక్స్‌లో పతకంతో మెరిసిన కెషార్న్.. వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో మెడల్ సాధించడం ఇదే తొలిసారి. ఫైనల్లో అతడు 88.16 మీటర్ల దూరం ఈటెను విసిర అగ్రస్థానంతో అందర్నీ ఆశ్చర్యపరిచాడు. గ్రెనెడాకు చెందిన అండర్సన్ పీటర్స్ 87.36 మీటర్లతో రెండో స్థానంలో నిలవగా.. అమెరికా అథ్లెట్ కర్టిస్ థాంప్సన్ 86.67 మీటర్ల దూరంలో కాంస్యం గెలుపొందాడు. వరుసగా రెండు ఒలింపిక్స్‌లో మెడల్స్‌తో చరిత్ర సృష్టించిన నీరజ్ మాత్రం.. 84.03 మీటర్లతో ఎనిమిదో స్థానంలో నిలిచాడు. పారిస్‌లో 90 మీటర్లతో గోల్డ్ మెడల్ పట్టేసిన పాక్ అథ్లెట్ అర్షద్ నదీమ్ సైతం పేలవ ఫామ్(82.75)తో పదో స్థానం సాధించాడు.

## ఐపిఎల్ ఫ్రాంచైజీకి జహీర్ ఖాన్ గుడ్ బై..

ఐపిఎల్ పంతొమ్మిదో సీజన్ ముందు ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కొందరు ఆటగాళ్లు జట్టు మారేందుకు సిద్ధమవుతుండగా.. కొందరేమో మేము మీతో కొనసాగలేం అంటూ ఫ్రాంచైజీలను వీడుతున్నారు. టీమిండియా పేస్ దిగ్గజం జహీర్ ఖాన్ ఐపిఎల్ జట్టుకు బై బై చెప్పేశాడు ఏడాది క్రితం లక్నో సూపర్ జెయింట్స్‌కు మెంటార్‌గా నియమితుడైన జహీర్ గురువారం తన బాధ్యతల నుంచి వైదొలిగాడు. ఫ్రాంచైజీ యజమాని సంజీవ్ గొయెంకా, కోచ్ జస్టిన్ లాంగర్‌తో పొసగకే అతడు రాజీనామాకు సిద్ధపడినట్టు సమాచారం. ఐపిఎల్ 2022 ఎడిషన్‌లో అరంగేట్రం చేసిన లక్నో.. వస్తూ వస్తూనే ప్లే ఆఫ్స్ చేరింది. ఆ తర్వాత సీజన్‌లోనూ ప్లే ఆఫ్స్‌తోనే సరిపెట్టుకున్న లక్నో పదిహేడో సీజన్‌లో మాత్రం నిరాశపరిచింది. దాంతో.. మెంటార్‌గా జహీర్ ఖాన్‌ను నియమించుకుంది లక్నో. అనుభవజ్ఞుడైన ఈ దిగ్గజ పేసర్ రాకతోనైనా తమ జట్టు తొలి ఐపిఎల్ టైటిల్ పట్టేస్తుందని ఫ్రాంచైజీ భావించింది. కానీ, జహీర్ పెద్దగా ప్రభావం చూప లేకపోయాడు. పద్దెనిమిదో సీజన్‌లో లక్నో పేస్ దళం వైఫల్యం కారణగా ప్రత్యర్థికి భారీ స్కోర్లు సమర్పించుకోవడంతో యజమాని సంజీవ్ గొయెంకా జహీర్‌పై తీవ్ర అసంతృప్తిగా ఉన్నాడు. అయితే.. కెప్టెన్ రిషభ్ పంత్‌తో జహీర్‌కు అతడికి మంచి అనుబంధమే ఉండేది. కానీ.. కోచ్ లాంగర్, గొయెంకా తీరుతోనే అతడు విసిగిపోయాడు. 14 మ్యాచుల్లో కేవలం ఆరు విజయాలకే పరిమితమైన లక్నో ఏడో స్థానంలో నిలవడంతో జహీర్‌ను తప్పించాలని మేనేజ్‌మెంట్ అనుకుంది. ఈ వెటరన్ పేసర్ నిష్క్రమణతో ఎల్‌ఎస్‌జీ కొత్త మెంటర్ వేటను ప్రారంభించనుంది. విదేశీ లీగ్స్‌లోని తమ సిస్టర్ ఫ్రాంచైజీ బాధ్యతలు కూడా చూసుకోగల.. సమర్థుడైన వ్యక్తి కోసం లక్నో వెతుకుతోంది.



## ఫోకస్

### వైకల్యం అంటే?

దివ్యాంగులకు సంబంధించి వైకల్యం అంటే శారీరక లోపాలు మాత్రమేనన్న అభిప్రాయం చాలా మందిలో ఉంది. కానీ, అది అర్ధ సత్యం మాత్రమే. వైకల్యాలున్న వ్యక్తి (సమాన అవకాశాలు, హక్కుల రక్షణ, పూర్తి భాగస్వామ్యం) చట్టం 1995, ఆటిజం, సెరిబ్రల్ పాల్సీ, మెంటల్ రిటార్డేషన్ మరియు బహుళ వైకల్యాలున్న వ్యక్తుల సంక్షేమం కోసం నేషనల్ ట్రస్ట్ చట్టం, 1999, వైకల్యాలు ఉన్న వ్యక్తుల హక్కుల చట్టం, 2016 ఈ విషయంపై స్పష్టతనిస్తాయి. ఈ చట్టాలను అనుసరించి 'వైకల్యం ఉన్న వ్యక్తి' అంటే దీర్ఘకాలిక శారీరక, మానసిక, మేధో లేదా ఇంద్రియ బలహీనత ఉన్న వ్యక్తి, ఇది అడ్డంకులతో పరస్పర చర్యలో, ఇతరులతో సమానంగా సమాజంలో అతని భాగస్వామ్యాన్ని పూర్తిగా లేదా పాక్షికంగా నిలుపుదల చేస్తుంది. కాగా, 'బెంచ్‌మార్క్ వైకల్యం ఉన్న వ్యక్తి' అంటే నలభై శాతం ఎక్కువ వైకల్యంగల వ్యక్తి. వైకల్యం కొలవదగిన నిబంధనలలో లేకపోవడం వంటి అంశాలను కూడా పరిగణలోకి తీసుకుంటారు. వైకల్యం ఎలాంటిదైనా, అందరికీ సమాన హక్కులు, అవకాశాలు అనే రాజ్యాంగ స్ఫూర్తిని అనుసరించి, వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత.





### మంచి నిర్ణయం..

పారిస్ (ఫ్రాన్స్)లో ఒక బస్సు డ్రైవర్ తీసుకున్న నిర్ణయాన్ని ఇప్పుడు సోషల్ మీడియాలో నెటిజన్లు విపరీతంగా పొగుడుతున్నారు. అతను తీసుకున్న నిర్ణయం సరైనదేనని అంటున్నారు. వివరాల్లోకి వెళితే, పారిస్‌లో ఒక బస్సు ఆగినప్పుడు, అందులో ఎక్కడానికి వీల్‌చైర్‌లో ఉన్న వ్యక్తి ప్రయత్నించాడు. అయితే, అతను బస్సులోకి వస్తే, సీటు ఇవ్వబోమని ప్రయాణికులు భీష్మించుకున్నారు. పరిస్థితిని గమనిస్తున్న డ్రైవర్ బస్సును నిలిపివేసి, ప్రయాణికులు అందరినీ తిగిపోవాలని సూచించాడు. వారంతా దిగిన తర్వాత, వీల్‌చైర్ యూజర్ ఒక్కడినే ఎక్కించుకొని వెళ్లిపోయాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వీల్‌చైర్ యూజర్స్‌కు స్థలం ఇవ్వడానికి ప్రయాణికులు నిరాకరించడం, ఆ వెంటనే వారందరినీ డ్రైవర్ దింపేయడం అందరినీ ఆకట్టుకుంది. ఒకే ఒక్క ప్రయాణికుడితో డ్రైవర్ వెళ్లినప్పటికీ, అతను చేసిన పనిని చాలా మంది సమర్థిస్తున్నారు. అతను మంచి నిర్ణయమే తీసుకున్నాడని అంటున్నారు. ఈ డ్రైవర్ చేసిన చర్య ద్వారా వివిధ సామాజిక మాధ్యమాల్లో అందరికి ఒకటి సైతం మార్పు తీసుకురావాలని, ముఖ్యంగా దివ్యాంగుల హక్కులు మరియు గౌరవం పట్ల మరింత జాగ్రత అవసరమని తెలియజేసింది. ఈ సంఘటన ప్రజలలో దయ, సహానుభూతి మరియు సమాజంలో జీవించే వారందరి అవసరాలను గౌరవించాలని ఒక సంకేతంగా మారింది.

### దివ్యాంగులు

### శారీరక వైకల్యం

కండరాల లేదా నాడీ వ్యవస్థ లేదా రెండింటి సమస్యల ఫలితంగా పూర్తిగా లేదా పాక్షికంగా కదలలేకపోవడం, సమస్యలు ఎదుర్కోవాల్సి రావడం, విలక్షణమైన కార్యకలాపాలను నిర్వర్తించడానికి శరీరం అనుకూలించకపోవడం వంటి లోకోమోటర్ వైకల్యాలను శారీరక వైకల్యంగా పేర్కొంటారు. కుష్టి వ్యాధి నయమైనప్పటికీ, ఆ కారణంగా చేతులు లేదా పాదాలలో స్పర్శను... చలనాన్ని కోల్పోవడం, కన్ను లేదా దృష్టి దెబ్బతినడం లేదా కనురెప్పలు మూయలేకపోవడం కూడా శారీరక వైకల్యం కిందకు వస్తుంది. కాగా, విపరీతమైన శారీరక వైకల్యం అలాగే ముదిరిన వయస్సు అతని లేదా ఆమె ఎలాంటి లాభదాయకమైన వృత్తిని చేపట్టకుండా అడ్డుకుంటుంది. 'కుష్టు వ్యాధి నయమవుతుంది' అనే పదాన్ని తదనుగుణంగా అర్థం చేసుకోవాలి. కుష్టు వ్యాధి వల్ల శరీరానికి జరిగిన నష్టాలను ఈ విభాగంలో చేర్చారు. శరీర కదలికలు, కండరాల సమన్వయాన్ని ప్రభావితం చేసే నాన్‌ప్రోగ్రెసివ్ న్యూరోలాజికల్ కండిషన్ యొక్క సమూహమైన 'మస్తిష్క పక్షవాతం' కూడా శారీరక వైకల్యం జాబితాలో ఉంటుంది. మెదడులోని ఒకటి లేదా అంతకంటే ఎక్కువ నిర్దిష్ట ప్రాంతాలకు నష్టం వాటిల్లడం వలన, సాధారణంగా పుట్టుకకు ముందు లేదా కొంతకాలం తర్వాత ఈ మస్తిష్క పక్షవాతం సోకుతుంది. 'మరుగుజ్జు ' అంటే 4 అడుగుల 10 అంగుళాలు (147 సెంటీమీటర్లు) లేదా అంతకంటే తక్కువ ఎత్తులో ఉండే వైద్య లేదా జన్యుపరమైన స్థితి. ఈ సమస్యలు ఎదుర్కొంటున్న వారిని కూడా శారీరక వైకల్యంగల వారిగా గుర్తిస్తారు. 'కండరాల బలహీనత'... అంటే మానవ శరీరాన్ని కదిలించే కండరాలను బలహీనపరిచే వంశపారంపర్య జన్యు కండరాల వ్యాధి, బహుళ డిస్ట్రోఫీ ఉన్న వ్యక్తులను శారీరక వైకల్యంతో బాధపడుతున్న వారిగా పేర్కొంటారు. వీరి జన్యువులలో లోపాలు ఉంటాయి. ఈ పరిస్థితి ఆరోగ్యకరమైన కండరాలకు అవసరమైన ప్రోటీన్‌లను తయారు చేయకుండా నిరోధిస్తుంది. తీదిది క్రమంగా పెరిగే అస్థిపంజర కండరాల బలహీనత, కండరాల ప్రోటీన్లలో లోపాలు, కండరాల కణాలు, కణజాలం మరణం ద్వారా కూడా వర్గీకరిస్తారు. 'యాసిడ్ దాడి బాధితులు' సైతం శారీరక వైక ల్యం కింద అన్ని రకాల హక్కులకు అర్హులే. 'అంధత్వం'.. అంటే దృష్టి పూర్తిగా లేకపోవడం లేదా దృశ్య తీక్షణత 3/60 కంటే తక్కువ లేదా 10/200 (స్నెల్లెన్) కంటే తక్కువగా ఉండడం లేదా 10 డిగ్రీల కంటే తక్కువ కోణాన్ని తగ్గించే దృష్టి క్షేత్రం పరిమితి. కాగా, దృశ్య తీక్షణత 6/18 మించకుండా లేదా 20/60 కంటే తక్కు వ 3/60 వరకు లేదా 10/200 (స్నెల్లెన్) వరకు ఉత్తమమైన దిద్దుబాట్లతో మెరుగైన కంటి లో; 'చెవిటి' అంటే రెండు చెవుల్లో స్పీచ్ ఫ్రీక్వెన్సీలో 70 డిబి ఉంటే, వినికిడి లోపం. 'వినికిడి కష్టం' అంటే రెండు చెవులలో స్పీచ్ ఫ్రీక్వెన్సీలలో 60 డిబి నుండి 70 డిబి వరకు వినికిడి లోపం ఉన్న వ్యక్తి అని అర్థం.

*'స్పీచ్ అండ్ లాంగ్వేజ్ డిజెబిలిటీ' అంటే లారింజెక్టమీ లేదా అఫాసియా వంటి పరిస్థితుల నుండి ఉత్పన్నమయ్యే శాశ్వత వైకల్యం. మరోరకంగా చెప్పాలంటే, సేంద్రియ లేదా నాడీ సంబంధిత కారణాల వల్ల మాట లేదా భాష లేదా ఈ రెండింటిలోనూ సమస్యలు ఎదుర్కోవడం. ఈ రకంగా 'శారీరక వైకల్యం' జాబితాలోకి చేరే వారంతా ప్రత్యేక హక్కులకు అర్హులు. వారిపట్ల జాలిచూపించడం కాదు.. వారిని ప్రోత్సహించడం, ఉన్నతంగా తీర్చిదిద్దడం అవసరం.*

# సమస్యలపై యాజమాన్యం నిర్లక్ష్యం

**కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం**

**సింగరేణి కార్మిక సంఘం (ఎఐటియుసి) రాష్ట్ర అధ్యక్షుడు సీతారామయ్య**




ప్రజాపక్షం/శ్రీరాంపూర్: సింగరేణి కార్మిక సమస్యలపై యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తుందని గుర్తింపు సంఘం(ఎఐటియుసి) రాష్ట్ర వాసిరెడ్డి సీతారామయ్య ఆరోపించారు. గురువారం శ్రీరాంపూర్‌లోని ఆర్‌కె 7, ఎస్ఆర్‌పి 3 గనుల వద్ద జరిగిన ద్వార సమావేశాల్లో ఆయన డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీ సైదాతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ సంస్థ లాభాలను ప్రకటించకుండా జాప్యం చేయడంపై ప్రశ్నించారు. సింగరేణి సంస్థకు వచ్చిన లాభాలలో 35 శాతం కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేస్తూ, యాజమాన్యం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం జిఎం కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గుర్తింపు సంఘంతో గత స్ట్రక్చర్ సమావేశాల్లో అంగీకరించిన డిమాండ్లపై ఆరు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ సర్క్యులర్లు జారీ చేయకపోవడం యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలకు నిదర్శనమన్నారు. సంస్థ లాభాలను వెంటనే ప్రకటించి, లాభాల్లో 35 శాతం కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులంతా సంఘ భేదం లేకుండా పెద్ద సంఖ్యలో ముట్టడిలో పాల్గొని యాజమాన్యపు కుట్రపూరిత ఆలోచనలను తిప్పి కొట్టాలని సీతారామయ్య కోరారు. కార్యక్రమంలో శ్రీరాంపూర్ బ్రాంచ్ సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, జిఎం కమిటీ చర్చల ప్రతినిధి సంపత్, నాయకులు మురళి చౌదరి, మారపల్లి సారయ్య, జాడి రాజ్ కుమార్, తౌటం మల్లేష్, పవన్, ఆడేపు సురేష్, మోహన్, శ్రీనివాస్, వంశీ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

**రామగిరి :** సింగరేణి కార్మికుల సమస్యలపై సింగరేణి యాజమాన్యం మొండి వైఖరి నిర్లక్ష్య ధోరణి వీడనాడాలని గుర్తింపు సంఘం (ఎఐటియుసి) జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవి రావు అన్నారు. గురువారం రామగుండం ఆర్‌జి. 3 ఓసిపి 2లో గేట్ మీటింగ్ బ్రాంచ్ సెక్రటరీ ఎంఆ సి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశానికి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఎల్ ప్రకాష్, సెంట్రల్ సెక్రటరీ జూపాక రామ్ చందర్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి భవిష్యత్తు, కు సింగరేణిలో రాజకీయ జోక్యం తగదన్నారు. లాభాల వాటా ప్రకటిస్తామని స్ట్రక్చర్ సమావేశంలో ఒప్పుకొని సర్క్యూలర్ జారీ చేయకపోవడం తగదన్నారు. సొంత ఇంటి పథకం, కొత్త బావులు, డిస్మిస్ కార్మికులకు ఒక అవకాశం ఇవ్వాలని కోరినా స్పందన లేదన్నారు. కార్మిక సమస్యల పరిష్కారానికి యాజమాన్యం నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు, సింగరేణి సంస్థకు వచ్చిన లాభాలలో 35 శాతం కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల19న జిఎం కార్యాలయాల ఎదుట జరిగే ధర్నాలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. అయినా కూడా యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తే సమ్మెకు సిద్ధంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ క్రాంతి,ఓసిపి 2 అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు ఎ.పోచయ్య, కె.సంపత్, సురేష్, ఏఎల్‌పి పిట్ సెక్రటరీ గంగాధర్, రాజు, రమణయ్య, ఎన్‌వి రాజు, చారి, వెంకటేశ్వర్లు వెంకట్ స్వామి, శ్రీనివాస్, రమేష్, కుమార్, ఎం.శ్రీనివాస్, సేఫ్టీ కమిటీ మెంబర్స్, మైన్స్ కమిటీ మెంబర్స్, నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.




## వరద బాధితులకు సాయమేది?




**సిపిఐ నిర్మల్ జిల్లా కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి**

ప్రజాపక్షం/నిర్మల్/అదిలాబాద్ : ఆదిలాబాద్ జిల్లాలో ఇటీవల కురిసిన భారీవర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతులను, వరద బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యురాలు ముడుపు నళినిరెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో వేలాది ఎకరాల పంటలకు నష్టంజరిగిందన్నారు. పత్తి, సోయా వంటి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లినప్పటికీ, కేవలం నదులు, వాగుల పరిసర ప్రాంతాల్లో మాత్రమే అధికారులు సర్వే నిర్వహించారని, ఇంకా చాలా చోట్ల సర్వే చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ.30,000 చొప్పున నష్టపరిహారం చెల్లించడంతో పాటు, రెండో పంటకు అవసరమైన విత్తనాలను ఉచితంగా సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదిలాబాద్, మావల, తాంసి, భీంపూర్, బేల, జైనథ్ వంటి మండలాల్లో వేలాది ఇళ్లు మునిగిపోయినా, ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి సహాయం అందలేదని ఆరోపించారు.అదేవిధంగా వరద నీటితో మునిగిపోయిన ఇళ్లకు ఇందిరమ్మ ఇల్లుతో పాటు బాధితులకు ఆర్థిక సాయం అందించాలని కోరారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర పత్తికి క్వింటాకు రూ.15,000, సోయాబీన్‌కు క్వింటాకు రూ.10,000 ధర కల్పించాలని, కేంద్రప్రభుత్వం వెంటనే యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు ఎస్.అరుణ్ కుమార్, కుంటాల రాములు, బీకేఎంయు జిల్లా అధ్యక్షుడు ఖండాల గణేష్, సీనియర్ నాయకులు బెజ్జంకి నర్సింగరావు, అరిగెల గజారాం, కట్టస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులే




**సిపిఐ జిల్లా కార్యదర్శి ఫయాజ్**

ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ : ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులేనని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌ఎండి ఫయాజ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై, జిల్లా సమగ్ర అభివృద్ధికి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహిస్తామని అయన తెలిపారు. కమ్యూనిస్టు అగ్రనాయకులు సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభను నాగర్‌కర్నూల్ జిల్లాకేంద్రంలోని పాత కలెక్టరేట్ పక్కన ఉన్న సాయిగార్డెన్ ఫంక్షన్‌హాలులో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సంస్మరణ సభకు రాజకీయాలకు అతీతంగా జిల్లాప్రజలు పెద్దసంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. కార్యక్రమానికి సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి, సిపిఐ జాతీయసమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.బాల్‌నర్సింహ్మా, జిల్లాకు చెందిన పార్లమెంటు సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు ఇతర ప్రగతిశీల సంఘాల నాయకులు వామపక్షపార్టీల నాయకులు, సురవరం సుధాకర్‌రెడ్డి కుటుంబసభ్యులు హాజరవుతున్నారని తెలిపారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్.ఆనంద్‌జి, కేశవులుగౌడ్, జిల్లా కార్యవర్గసభ్యులు టి.నర్సింహ్మా, చంద్రమౌళి, కొమ్ముభరత్, శివశంకర్, మర్యాద వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## లాభాల వాటా చెల్లించాలి : ఎఐటియుసి

ప్రజాపక్షం/పెద్దపల్లి :సింగరేణిలో వచ్చిన వాస్తవ లాభాలను ప్రకటించి 35 శాతం వాటా త్వరగా చెల్లించాలని కార్మిక సంఘం ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం డిమాండ్ చేశారు. గురువారం జిడికె 11వ ఇంక్లైన్, జిడికె వన్ ఇంక్లైన్‌లో, ఏరియా వర్క్ షాప్ లో జరిగిన గేట్ మీటింగ్‌లలో వారు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. సింగరేణిలో గుర్తింపు సంఘంతో మూడు సార్లు జరిగిన స్ట్రక్చర్ సమావేశాల్లో అంగీకరించిన డిమాండ్లపై సర్క్యులర్ ఆరు నెలలు గడిచినా ఇంతవరకు జారీ చేయలేదన్నారు. స్ట్రక్చర్ సమావేశాల్లో యాజమాన్యం అంగీకరించిన డి మాండ్లపై సర్క్యులర్‌లు జారీ చేయాలని సెప్టెంబర్ 19 న సింగరేణి వ్యాప్తంగా అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల వద్ద ఎఐటియుసి ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించి యాజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో ఎఐటియుసి ఆర్జీవన్ బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సంకె అశోక్, ఎం.చక్రపాణి, ఉప్పులేటి తిరుపతి, సిర్ర మల్లికార్జున్, నాయిని శంకర్, బలుసు రవి,గొడిశల నరేశ్, చెప్యాల భాస్కర్, కలవేణి రాజేష్, నేరెళ్ళ తిరుపతి, కొప్పుల లింగయ్య, పొన్నం రంజిత్, చంద్ర మోహన్, బి.శ్రీరాములు, నక్క రాజాలు, ఊరడి అంజయ్య, చంద తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## బీమా పథకం సద్వినియోగం చేసుకోవాలి



**సిపిఐ జిల్లా కార్యదర్శి దామోదర్‌రెడ్డి, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఇమ్రాన్**

ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం : కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భద్రత బీమా పథకం కార్డులను సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ గురువారం కార్మికులకు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు సమాజానికి వెన్నెముకలాంటి వారని కష్టపడి పని చేస్తున్న సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరిగినా కుటుంబాలు కష్టాల్లో పడకుండా ఉండేందుకు ఈ బీమా పథకాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు వీరమల్ల యాదయ్య, సీపీఐ సింగిల్ విండో డైరెక్టర్ ముత్యాల అంజయ్య, పల్లె మల్లారెడ్డి, ఎర్రోళ్ల లింగస్వామి, దుబ్బాక సంజీవ, బోయ శంకరయ్య పాల్గొన్నారు.

**ఎఐటియుసిలో చేరికలు...**సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ప్లంబర్ ఎలక్ట్రిషన్ కార్మికులు సిపిఐ అనుబంధ కార్మిక సంఘం ఎఐటియుసిలో చేరిన వారిని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో కార్మిక నాయకులు శంకరయ్య, కొత్తపల్లి అర్జున్, సుక్క వంశీ, బండి శ్రీను, రాపర్తి గోవర్ధన్, బైకని శ్రీను, పొట్ట గణేష్, బైక్ రమేష్ ఉన్నారు.



# స్థానికం
REGIONAL NEWS
ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

## ఆమరణ నిరాహార దీక్ష పోస్టర్ ఆవిష్కరణ




**ప్రజాపక్షం/సత్తుపల్లి** :జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్ లను అమలు చేయాలని కోరుతూ ఈ నెల 26న ఖమ్మం కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న ఆమరణ నిరాహార దీక్ష పోస్టర్ ను సత్తుపల్లి శాసన సభ్యురాలు డా. మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. నియోజకవర్గ నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. బీసీ సంఘం సీనియర్ నాయకులు వినుకొండ కృష్ణ, సోషల్ మీడియా జిల్లా ఇంచార్జ్ మరీదు ప్రసాద్ గౌడ్, మాజీ కౌన్సిలర్ పద్మజ్యోతి, వెంకటేశ్వరరావు, కాంతారావు ఉన్నారు.

## పెద్దమ్మతల్లికి సువర్ణ పుష్పార్చన



**ప్రజాపక్షం/పాల్వంచ** : మండల పరిధి కేశవాపురం, జగన్నాధపురం గ్రామాల మధ్యన కొలువై ఉన్న ( శ్రీ కనకదుర్గ ) పెద్దమ్మతల్లి దేవాలయంలో అమ్మవారికి 108 సువర్ణ పుష్పాలతో అత్యంత వైభవోపేంగా సువర్ణ పుష్పార్చన గురువారం నిర్వహించారు. హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు జరిపించారు. రుద్రహోమం : ఆలయ యాగశాలో నేడు శుక్రవారం మాస శివరాత్రి సంధర్బంగా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రుద్రహోమం అనంతరం , స్వామి వారి కళ్యాణం లను అత్యంత వైభవంగా ఆలయ యాగశాలలో జరిపిస్తున్నామని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎన్. రజనీ కుమారి తెలిపారు. హోమంలో పాల్గొనే భక్తులు అదే రోజు గానీ, మందుగా గానీ రూ.1,516/లు చెల్లించి రసీదు తీసుకొని గోత్రనామాలను నమోదు చేసుకోవాలన్నారు. భక్తులు సాంప్రదాయ దుస్తులతో పాల్గొనాలని సూచించారు. శివాలయంలో అభిషేకం : ఆలయ ఆవరణంలో నూతనంగా నిర్మించిన శ్రీ అన్నపూర్ణాదేవి సమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలోని నందీశ్వరస్వామికి పంచామృతాభిషేకం, అష్టోత్తర శతనామార్చన పూజలు, అనంతరం నీరాజన, మంత్రపుష్పం నిర్వహిస్తామని తెలిపారు. కావునా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు.

## 19 తేదీన స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ



**ప్రజాపక్షం/మణుగూరు:** తెలంగాణ గిరిజన సం క్షేమ శాఖ గురుకుల (బాలుర) డిగ్రీ కళాశాల మణుగూరు/మిట్టగూడెం లో డిగ్రీ ప్ర థమ సంవత్సరం నందు చేరుటకు ఈనెల 19 తేదీన స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ చివరి అవకాశంగా నిర్వహించ బడునని మిట్టగూడెం గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవి బండారుపల్లి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన విద్యార్థులు ఇంటర్మీడియట్ ఉ త్తీర్ణత సాధించిన లేదా తత్సమాన అర్హత కలిగిన గిరిజన విద్యార్థులు డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరుటకు శుక్రవారం చివరి అడ్మిషన్ ప్రక్రియగా ముగియనందున తమ యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్లతో నేరుగా కళాశాలలో సమర్పి ంచి అడ్మిషన్ పొందగలరని ఆయన అన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు యొక్క చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## కుతాడికి సుధాకర్ శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/వైరా:** తెలంగాణ రాష్ట్రడిపార్ట్‌మెంట్ ఆఫ్ హెరిటేజ్ సంచాలకులుగా నియమితులైన హైదరాబాద్‌లోని రాష్ట్ర హెరిటేజ్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించిన ఉస్మానియా విశ్వవిద్యాలయ రిటైర్డ్ ప్రొఫెసర్, ఆర్ట్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కుతాడి అర్జున్‌రావుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసినడాక్టర్ బొర్రా సుధాకర్.

## నాణ్యమైన విత్తనం రైతన్నలకు నేస్తం




**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** మండల పరిధిలోని మర్రిగూడెం, పెంట్లం గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో రైతు క్షేత్ర సందర్శన కార్యక్రమం గురువారం నిర్వహించారు. అశ్వారావుపేట డివిజనల్ వ్యవసాయ అధికారి రవికుమార్ మాట్లాడుతూ నాణ్యమైన విత్తనం రైతన్నలకు నేస్తమని, రైతులు పంట వేసే సమయంలో నాణ్యమైన విత్తనాలు ఎంచుకొని అధిక దిగుబడులు పొందాలన్నారు. అదే విధంగా వరి పొలాల్లో బ్యాక్టీరియల్ ఎండు తెగులు, కొంత మేరకు అగ్గి తెగులు గమనించడం జరిగిందన్నారు. పురుగు మందులను వాడాలని సూచించారు. కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ భారత్, మండల వ్యవసాయ అధికారి అనూష, కేవీకే శాస్త్రవేత్తలు శివ, హేమంత్, ఏఈవో ప్రశాంత్, రైతులు తాటి సూర్యం, తాటి మురళి, బొమ్మగాని ఎల్లయ్య, పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు శిక్షణ తరగతులు

**ప్రజాపక్షం/బూర్గంపాడు:** బూర్గంపాడు ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు మూడు రోజుల పాటు పోషణ్ బి పడావు బీ కార్యక్రమం గురువారం బూర్గంపాడు రైతు వేదికలో మూడువ రోజుతో ముగిసింది. పోషణ మాసం పిల్లలకు పోషణ ఎంత ముఖ్యమో చదువు విద్యా అనేది కూడా అంతా ముఖ్యమని అంగన్వాడీ టీచర్లకు వివరించారు. ఈ ప్రోగ్రాం పోషణ మాసం సెప్టెంబర్ 17వ తారీఖు నుండి అక్టోబర్ 16 తారీఖు వరకు నెల రోజుల పాటు జరిగే పోషణ మాసం గూర్చి తల్లులకు పిల్లలకు అవగాహన కలిగించాలన్నారు. పోషణ మాసం ప్రాముఖ్యత గూర్చి మహిళల శిష్యులకు గ్రామస్తులకు లబ్ధిదారులకు వివరించాలని తెలిపారు. సూపర్వైజర్లు స్వరాజ్యం, సక్కుబాయి, జగదాంబ, అంగన్వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

## యువత ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మతులు



**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురం మండల పరిధిలోని అమెర్ద గరామ పంచాయితీలోని కుర్సవారిగూడెం రోడ్డు పూర్తిగా గుంతలమయంగా అవ్వడంతో చందాలు వేసుకుని రోడ్డు మరమ్మతులను కొర్సవారిగూడెం యూత్ సభ్యులు వేసుకున్నారు. రాజకీయ నాయకులను కలిసి మా సమస్య వివరించినా మా ఊరి రోడ్డు మాత్రం వేసే దిక్కులేదన్నారు. కనుక మా యూత్ సభ్యులంతా కలిసి చందాలు వేసుకొని రోడ్డు మరమ్మతులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజా పాలనా అంటూ గొప్పలు చెప్పుకుంటున్నా ఈ ప్రభుత్వం, వీధి దీపాలు లేక మూడు నెలలు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే కరువైనారని, జరగరాని ఏదైనా ప్రమాదం జరిగితే దానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

# సత్తుపల్లి సమగ్రాభివృద్ధికి చర్యలు

### రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. గురువారం పట్టణంలోని నీలాద్రి అర్బన్ పార్క్ లో నూతనంగా ఏర్పాటు చేసిన చైన్ లింక్ ఫెన్సింగ్, ఎకోఫ్రెండ్లీ సఫారీ వెహికల్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయనంద్, సిసిఎఫ్ భీమా నాయక్, జిల్లా అటవీశాఖ అధికారి సిద్దార్థ్ విక్రం సింగ్ లతో కలిసి ప్రారంభించారు. బ్యాటరీ అపరేటెడ్ వెహికల్ లో కలెక్టర్ ను ప్రక్కన కూర్చోపెట్టుకొని మంత్రి స్వయంగా డ్రైవింగ్ చేస్తూ పార్క్ మొత్తం వీక్షించారు. తర్వాత సత్తుపల్లి ఖమ్మం ప్రధాన రోడ్డులోని అటవీశాఖ డివిజన్ కార్యాలయం నందు అటవీ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగూచ్ఛం ఉంచి నివాళులర్పించి మొక్కను నాటారు. పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన పోడియంను ప్రారంభించారు. అనంతరం అటవీశాఖ సత్తుపల్లి కార్యాలయంలో నూతనంగా నిర్మించిన మీటింగ్ హాల్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. అడవుల సంరక్షణ పర్యవేక్షణ కోసం అటవీ సిబ్బందికి రక్షణ పరికరాలు, మొబైల్ ఫోన్ లను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణ సుం దరీకరణ కోసం చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రజల హృదయాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు చిరస్థాయిలో నిలిచి పోతారన్నారు. బేతుపల్లి హై లెవెల్ కెనాల్, వేంసూరు ఎత్తిపోతల పథకం వంటి కొన్ని అభివృద్ధి పనులను భగవంతుడు శ్రీరామచంద్రుని ఆశీస్సులతో పూర్తిచేసే అవకాశం సత్తుపల్లి ప్రజలు తనకు అందించారని మంత్రి తెలిపారు. రాజకీయాలు, పార్టీలకతీతంగా సత్తుపల్లి కేంద్రంగా గ్రీన్ ఫీల్డ్ హైవే, రైల్వే లైన్, నీటి పారుదల సౌకర్యం కల్పన అభివృద్ధి పనులు జరిగేందుకు తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. సత్తుపల్లి గౌరవం కాపాడే విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పని చేయాలన్నారు. నీలాద్రి అర్బన్ పార్క్ అభివృద్ధి కోసం ప్రతిపాదనలు తయారు చేస్తే ప్రభుత్వంతో చ ర్చించి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామన్నారు. సత్తుపల్లిలో జరిగే పని రాష్ట్రమంతా విస్తరించేలా చూడాలని అన్నారు. మన దగ్గర ఉన్న చెరువు, బడి, కళాశాల, రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అ న్నారు.ఆర్థిక పరిస్థితులకు ఇబ్బందులు ఉన్న ము ఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం కృషి చేసున్నామన్నారు. సింగరేణి వల్ల సత్తుపల్లి నియోజక వర్గ పరిధిలో ఉత్పన్నమయ్యే పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తూ నష్టపోయిన గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసేలా సంబంధిత శాఖ మంత్రి, సింగరేణి ఎండితో చర్చిస్తామని, దీనికి అనుగుణంగా సమగ్ర రిపోర్టు తయారు చేయాలని తెలిపారు.సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద యాతాలకుంట టన్నెల్, ఇతర పనులు పూర్తి చేసేందుకు అవసరమైన భూ సేకరణ పూర్తి చేస్తే రాబోయే జూన్ నాటికి గోదావరి జలాలను తీసుకుని వస్తానని మంత్రి తెలిపారు. వేంసూరు మండలానికి కృష్ణ జలాలతో పాటు గోదావరి జలాలు అందిం చేం దుకు కృషి చేస్తానని అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు విసరిస్తున్న నేపథ్యంలో కల్లూరు గూడెంలో మరో ఫ్యాక్టరీ నిర్మాణం చేస్తున్నామని అన్నారు. ఆయిల్ పామ్ పంట ఉత్పత్తి పెరిగేందుకు తెనే టీగలను పెంచాలని అన్నారు. చిన్నపిల్లలు ఆకర్షితులయ్యే విధంగా జంతువులు, ఇతర వసతులను పార్కులో ఏర్పాటు చేయాలని, దీనికి అవసరమైన పూర్తి సహాయ, సహకారం ప్రభుత్వం తరపున అందిస్తామని అన్నారు. మొక్కల పెంపకం ప్రణాళిక ప్రకారం చేయాలని, రోడ్ల విస్తరణ ప్రణాళికలు ఉన్న ప్రదేశాలలో రోడ్లకు కొంత దూరంలో మొక్కలు పెట్టాలని, కరెంట్ తీగలు క్రింద ఎటువంటి మొక్కలు పెట్టాలో ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సత్తుపల్లి ప్రాంతంలో ఓపెన్ కాస్ట్ మైనింగ్ ద్వారా వచ్చే దుష్పరిణామాలను తగ్గించేందుకు వీలుగా అర్బన్ పార్క్ ను వీలైనంత మేరకు ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని, మంత్రి వరులతో కలిసి నీలాద్రి అర్బన్ పార్క్ లో అభివృద్ధి పనులు ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు.అర్బన్ పార్క్ అభివృద్ధికి కృషి చేస్తున్న ఆటవీ శాఖ సిబ్బందికి కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## పలు అభివృద్ధి పనులకు పొంగులేటి శంకుస్థాపన



**ప్రజాపక్షం/కూసుమంచి:** తెలంగాన రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి గురువారం కూసుమంచి మండలంలో పర్యటించారు. ఈసందర్భంగా కూసుమంచి గ్రామంలో రూ 35లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లకు శంకుస్థాపన, తర్వాత మండలంలోని చేగొమ్మ గ్రామంలో రూ 50లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లకు శంకుస్థాపన, రూ 2.75కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం కేశవాపురం గ్రామంలో రూ 20.50లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం కూసుమంచిలో ఎంఎల్ఏ క్యాంపు కార్యాదలయంలో కూసుమంచి మండల లబ్ధిదారులు 20 మందికి కళ్యాణ లక్ష్మి , షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల ప్రభుత్వాధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా కొరత నివారించాలి

### ఎఐయుకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము



**ప్రజాపక్షం/దమ్మపేట:** తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతను నివారించాలి అని, రాష్ట్రంలో రైతాంగానికి అవసరమైన యూరియా వెంటనే అందించాలి అని, పోడు భూముల్లో ఫారెస్ట్ అధికారులు పంటల ధ్వంసం చేయటాన్ని ఖండించాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం దమ్మపేట మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ధర్నా కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి తీర్చాలని, రైతు పంటలకు స్వామినాథన్ సిఫారసుల ప్రకారం వ్యవసాయ ఉత్పత్తులకు సమగ్ర ఖర్చుల ప్రాతిపదికన కనీస మద్దతు ధరలను అన్ని పంటలకు నిర్ణయించాలని వాటిని ప్రభుత్వ కొనుగోలు చేయాలని అన్నారు. అలాగే గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నో సంవత్సరాలుగా పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతుల పంటలను అటవీ అధికారుల చేత పంటలను ధ్వంసం చేయిస్తున్నారని దీని మూలంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. రాష్ట్రంలో గత కొంతకాలంగా రైతులకు యూరియా కొరత తో రైతులు రాత్రి పగలు తేడా లేకుండా సహకార కార్యాలయాల ముందు పడ కాపులు కాస్తూ సహకార సంఘాలు దగ్గర నిద్రిస్తున్న యూరియా దొరకటం లేదని అన్నారు. ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం మూలంగా దేశంలో అన్నదాతలు హరి గోస కొడుతున్నారని అన్నారు. రైతులకు వెంటనే యూరియా అందించాలని, భారత ప్రభుత్వం అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందంలో భాగంగా పత్తిపై వ్యక్తి వేసిన 11 శాతం సుఖాన్ని పునరుద్ధరించాలని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు అతివృష్టి వరదల వలన పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీల ప్రకారం వృద్ధాప్య పింఛన్ ని కొరకు దరఖాస్తు చేసుకున్న మంజూరు చేయడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం 19 నెలలు గడుస్తున్న ఇప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం, వృద్ధుల పింఛను 4000 రూపాయలు వికలాంగుల పింఛను 6000 రూపాయలు మంజూరు చేస్తానన్న హామీని ఇప్పటికీ అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఎప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అఖిలభారత ఐక్య రైత సంఘం పాల్వంచ డివిజన్ అధ్యక్షుడు బందూరి వీరబాబు, డివిజన్ నాయకులు వగ్గేల ప్రసాద్, మండల అధ్యక్షులు కాంతారావు, తామ రాముడు, పాపారావు, బండి ఆదినారాయణ, చాప ముత్యాలరావు, కేసరి వెంకటేష్, గంగాధర నాగమణి, తెల్లం నాగేష్ పాల్గొన్నారు.

## సభ్యులకు పారదర్శకమైన సేవలు

### బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న



**ప్రజాపక్షం/మణుగూరు:** కేటీపీఎస్, బీటీపీఎస్ వైటిపిఎస్ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ కు నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లు ఆ సొసైటీ సభ్యులకు పారదర్శకమైన సేవలు అందించాలని బీటీపీయస్ చీఫ్ ఇంజనీర్ బి.బిచ్చన్న సూచించారు. తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ 1535 రీజినల్ కమిటీ నుండి క్రెడిట్ సొసైటీ కి నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లు దాసరి వీరమణి, సిద్ధల హుస్సేన్ లు బిటిపిఎస్ కర్మాగారం లో గురువారం చీఫ్ ఇంజనీర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన డైరెక్టర్లకు పలు సలహాలు, సూచనలు చేశారు. బాధ్యతాయుతంగా పనిచేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఉద్యోగుల అభ్యున్నతి పై మాట్లాడుతూ వారి సంక్షేమానికి యాజమాన్యం అధిక ప్రాతినిధిస్తుందని చెప్పారు. అంకితభావం తో పని చేస్తూ కర్మాగారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లు చీఫ్ ఇంజనీర్‌ను సన్మానించారు టిఎస్‌పీఈయూ1535 రీజన్ అధ్యక్షుడు వి. ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఆర్. రామచందర్, వర్కింగ్ ప్రెసిడెంట్లు ఎం.రాజ మనోహర్, ఎస్డీ. రఫీ ఉపాధ్యక్షులు జాన్ రెడ్డి, పిల్లి మల్లయ్య నాయకులు తోట గోపి, కె. వీరబాబు, బి. నరసింహారావు, వింజమూరు మురళి, పి. పుల్లారావు మహిళా నాయకురాలు ఎస్.రమ, కె.రమణా, బి.సునీత పాల్గొన్నారు.

## ఆదివాసీ జెఎసి ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్‌గా పోలేబోయిన



**ప్రజాపక్షం/కరకగూడెం :** తెలంగాణ రాష్ట్ర 9 తెగల ఆదివాసీ జేఏసీ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గా పోలేబోయిన వెంకటనారాయణ ఎన్నికయ్యారు. ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక (జేఏసీ) కరకగూడెంలో ఏర్పాటు చేసిన అతి తక్కువ సమయంలో కరకగూడెం ఆదివాసీ జేఏసీ చేస్తున్నటువంటి కార్య క్రమలను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నటువంటి ఆదివాసి జేఏసీ మండల అధ్యక్షులు పోలేబోయిన వెంకటనారాయణని రాష్ట్ర స్థాయిలో గుర్తించి ఇప్పుడు నిర్వహించబోయే చట్టబద్ధత లేని లంబాడిలను తొలగించాలని, ఆదివాసీ 9 తెగల ధర్మ యుద్ధంలో భాగంగా తెలంగాణ రా ష్ట్ర 9 తెగల ఆదివాసీ జేఏసీ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గా ఎంపికైన కరక గూడెం మండలం ఆదివాసీ జేఏసీ అధ్యక్షులు పోలేబోయిన వెంక టనా రాయణ కి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆదివాసీ జేఏసీ కరకగూడెం మండల ప్రధాన కార్యదర్శి కలం సాంబమూర్తి తెలిపారు.

## వేతనంతో కూడిన సెలవును మంజూరు చేయాలి

### ఏఐటీయూసీ



**ప్రజాపక్షం/కల్లూరు:** 20వ తేదీ శనివారం తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబం ధం) జిల్లా మూడో మహాసభ సందర్భంగా వేతనంతో కూడిన సెలవును మంజూరు చేయాలని కోరుతూ మున్సిపాలిటీ మేనేజర్ నాగేశ్వరరావుకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, పెరుగుతున్న పట్టణ విస్తరణకు అనుగుణంగా కొత్త సిబ్బందిని నియమించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు తెలిపారు. అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఐక్య పోరాటాలు చేయడానికి ఈ మహాసభ వేదిక కానుందని వివరించారు. ఈ మహాసభకు మున్సిపాలిటీ నుంచి ప్రతి కార్మికులు తరలి వెళ్తున్నట్లు పేర్కొన్నారు. సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు, మున్సిపాలిటీ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు, అధ్యక్షులు ఊడల కృష్ణ, కార్యదర్శి వజేర్మియా, సుధాకర్, చార్లెస్ మేనేజర్ కు గురువారం వినతి పత్రం అందజేశారు.

## ఉల్లాస్ లక్ష్యం నెరవేర్చాలి

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** నిరక్షరాస్యులైన వయోజనులందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వాలు చేపట్టిన ఉల్లాస్ లక్ష్యంను నెరవేర్చాలని మండల విద్యాశాఖాధికారి బాలిన చలపతిరావు సూచించారు. ఉల్లాస్ కేంద్రాలకు గురువారం పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.15 ఏళ్ల కు పైబడిన నిరక్షరాస్యులను గుర్తించాలని సూచించారు. రాయటం, చదవటం, చిన్న లెక్కలు చేయటం నేర్పించాలని అన్నారు. చదువు ద్వారా ఎలాంటి మోసాలకు గురి కాకుండా ఉంటారని అన్నారు. ఉల్లాస్ కార్యక్రమంలో వాలంటీర్లు కు ఇప్పటికే శిక్షణను అందించినట్లు తెలిపారు. మండలం నూరు శాతంఅక్షరాస్యత మండలం గా జిల్లాలో ఆదర్శంగా ఉండేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ ప్రసాద్, వెంకటేశ్వర్లు, పుష్కర్, గ్రామదీపికల సంఘం ప్రతినిధి రాజపుత్ర పార్వతీబాయి తదితరులు పాల్గొన్నారు.

## శ్యామ్ లాల్ కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/ఏన్కూరు :** మండల పరిధిలోని హిమామ్ నగర్ గ్రామానికి చెందిన భూక్య శ్యామ్లాల్ గురువారం మృతి చెందారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్యామ్ లాల్ కుటుంబ పరామర్శించారు. శ్యామ్లాల్ తండ్రి భూక్య బాలాజీ సిపిఎం పార్టీలో గిరిజన సంఘం జిల్లా నాయకులుగా ఉన్నారు.

పరామర్శించిన వారిలో నాయకులు ఇటికాల రాజు, శంకర్ రావు, బానోత్ మంజుల మదన్ లాల్, సిపిఎం నాయకులు తమ్మినేని వీరభద్రం, నున్న నాగేశ్వరరావు, బొంతు రాంబాబు, భూక్య వీరభద్రం, మాజీ జెడ్పిటిసి బాదావత్ బుజ్జి, మాజీ ఎంపీపీ ఆర్ ఎం వరలక్ష్మి, మేడా ధర్మారావు, వీరు నాయక్, లచ్చిరాం నాయక్, దొంతబోయిన నాగేశ్వరరావు, గుడ్ల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## వినోబాభావే కాలనీలో కార్డన్ సెర్చ్

**ప్రజాపక్షం/ఇల్లెందు:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి చంద్రభాను ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక 22వ వార్డు వినోబాభావే కాలనీలో పోలీసు సిబ్బంది గురువారం ఉదయం 6 గంటలకు క్యాషియో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా డిఎస్పీ చంద్రభాను మాట్లాడుతూ కార్డెన్ సెర్చ్‌లో దాదాపు 70కి పైగా ద్విచక్ర వాహనాలు, 5ఆటోలు, రెండు కార్లను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఎటువంటి నమోదు కాయితాలు లేని వాహనాలను స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరుగుతుందన్నారు. అదే విధంగా నక్సల్స్ ప్రభావిత ప్రాంతమైన ఇల్లందులో అనుమానిత వ్యక్తులు కనబడితే సమాచారం ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో ఇల్లందు సిఐ తాటిపాముల సురేష్, ధరేష్ సిఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐలు హసీనా, సూర్య, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# స్థానికం

REGIONAL NEWS

వరంగల్, హన్మకొండ, జనగాం, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్

## యూరియా కోసం లైన్లో చెప్పలు

**ప్రజాపక్షం/నెక్కొండ:** రైతన్నలు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంఘటనలు నిత్యం మనం చూస్తూనే ఉన్నాం. అయితే వరంగల్ జిల్లా నెక్కొండలోని రైతు వేదికలో రైతులు వారి చెప్పులను లైన్లో పెట్టిన దృశ్యం బాధాకరం. చెప్పులను లైన్లో పెట్టి రైతులు వారి వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. కొందరు రైతులు ఇంటి దగ్గర ఉన్న వృద్ధులను ఉదయం నుంచి సాయంత్రం వరకు రైతు వేదిక వద్ద కూపన్ల కోసం ఉంచుతున్నారు. ఎప్పుడు వస్తే అప్పుడు సమాచారం ఇవ్వండి.. మేము వస్తామంటు కుటుంబ సభ్యులు వాపోతున్నారు. ఇలా యూరియా కూపనల్ల కోసం చెప్పులను లైన్లో ఉంచడం విచిత్రంగా ఉంది. ఈ దృశ్యాన్ని చూసిన అధికారులు స్పందించి రాష్ట్రంలోనే అతి పెద్ద మండలమైన నెక్కొండకు ఎక్కువ యూరియా పంపిస్తారని రైతులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.



## సిపిఐ ఆల్ ఇండియా మహాసభకు డెలిగేట్స్‌గా రాజారెడ్డి, శ్రీనివాస్ ఎన్నిక



**ప్రజాపక్షం/జనగామ :** పంజాబ్ రాష్ట్ర రాజధని చండీఘర్‌లో ఈనెల 21 నుండి 25వ తేదీ వరకు సీపీఐ పార్టీ అఖిల భారత 24వ మహాసభలకు జిల్లా నుండి పార్టీ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డితోపాటు జిల్లా సహాయ కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఆకుల శ్రీనివాస్ మహాసభ ప్రతినిధులుగా ఎన్నికైనందుకు వారు ఎన్నుకున్న జిల్లా నాయకత్వానికి, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాజారెడ్డి మాట్లాడుతూ ఈ మహాసభలో భారతదేశంలో జరుగుతున్న రాజకీయ అస్థిర పరిస్థితులలో కమ్యూనిస్టు పార్టీల యొక్క అవసరం, ప్రాధాన్యత గురించి ఈ మహాసభలలో చర్చించి ఒక నిర్ణయానికి రావడానికి ఉపయోగపడుఉందన్నారు. భారతదేశ రక్షణ, లౌకికవాద ప్రజాస్వామ్యమును కాపాడడానికి మహాసభలో ప్రత్యేక చర్చ జరిగే అవకాశం ఉంటుందన్నారు. ఇంత కీలక సమయంలో ఆల్ ఇండియా సీపీఐ పార్టీ మహాసభలో పాల్గొనే అవకాశం రావడం ఎంతో సంతోషంగా ఉందని రాజారెడ్డి తెలిపారు.

## సిపిఐ సీనియర్ నాయకురాలు మృతి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** మండలంలోని బానాజిపేట గ్రామంలో సీపీఐ పార్టీ సీనియర్ నాయకురాలు ఉడుగుల లింగమ్మ అనారోగ్యంతో మృతిచెందగా ఆమె మరణవార్త తెలెసుకున్న సీపీఐ పార్టీ మండల కమిటి బాధ్యులంతా కలిసి గురువారం గ్రామానికి చేరుకుని లింగమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులుఅర్పించారు. పరామర్శించిన వారిలో సీపీఐ పార్టీ గ్రామ కార్యదర్శి ముప్పిడి ఎల్లయ్య, సీపీఐ మండల సహాయ కార్యదర్శి మల్లేశం, జయమ్మ, ఎల్లయ్య, శోభన్‌బాబు, శ్రీశైలం, నరసయ్య, నాగయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి సింగరేణి 5 ఇన్‌క్లైన్లులో ప్రమాదం



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని కేటీకే 5 ఇంక్లైన్ అండర్ గ్రౌండ్ బొగ్గు గనిలో గురువారం ప్రమాదం చోటుచేసుకుంది. కేటీకే 5 ఇంక్లైన్ రెండవ లెవెల్ వద్ద వెల్డింగ్ చేస్తున్న క్రమంలో నిప్పు అంటుకుని విషవాయువులు వ్యాపించినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనలోఫిట్టర్ హెల్పర్ అన్వేష్, ప్రదీప్ అనే ఇద్దరు కార్మికులకు అస్వస్థత గురికాగా వెంటనే సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గనిలో మొదటి షిఫ్ట్ ఎండింగ్ టైం లో దుర్ఘటన జరిగినట్లు అధికారులు వెల్లడించారు. గని లోపల పంప్ ఆపరేటర్ ఉన్నట్లు అనుమానం వ్యక్తం అవుతుంది. సంఘటన జరిగిన కేటీకే 5 ఇంక్లైన్ ప్రాంతాన్ని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి, ఇతర అధికారులు సందర్శించి రేస్క్యూ, ఫైర్, సేఫ్టీ అధికారులతో సహాయక చర్యలు చేపడుతున్నట్లు జీయం తెలిపారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** ఓ వ్యక్తి గంజాయిని అక్రమంగా తరలిస్తున్నాడని పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు గురువారం జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ దూదిమెట్ల నరేష్ ఆధ్వర్యంలో గురువారం పోలీస్ ప్రత్యేక బృందంతో కలిసి మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో గాలిస్తుండగా గంజాయి బ్యాగులతో ఉన్న వ్యక్తి పోలీసులకు పట్టుబడ్డాడు. దీనిపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒరిస్సా రాష్ట్రానికి చెందిన కన్హాయి కుసులియా అనే వ్యక్తి ప్రస్తుతం అజంనగర్ హైదరాబాద్‌లో ఉంటూ గచ్చిబౌలిలోని డీఎల్ఎఫ్ స్పైసి కిచెన్ బార్ రెస్టారెండ్‌లో చెఫ్‌గా పనిచేస్తున్నాడన్నారు. ఈ క్రమంలో వచ్చిన డబ్బులు సరిపోకపోవడంతో అడ్డదారిలో డబ్బులు సంపాదించాలన్న అత్యాశకు పోయి గంజాయిని తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డాడు. అతని వద్ద రెండు ప్యాకెట్లలో 4 కిలోల 150 గ్రాముల గంజాయిని పోలీసులు గుర్తించారు. పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు రూ.2,07,500 ఉంటుందని పోలీసులు తెలిపారు. గంజాయితో పట్టుబడ్డ కన్హాయి కుసులియాపై కేసు నమోదుచేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## బొడ్డెమ్మ వేడుకల్లో పాల్గొన్న టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరెడ్డి



**ప్రజాపక్షం/రాయపర్తి:** మైలారం గ్రామంలో బొడ్డెమ్మ ఉత్సవాల్లో కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి మహిళలతో కలిసి బొడ్డెమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ.. గౌరమ్మ కరుణ కటాక్షాలు అందరిపై ఉండాలని, నియోజకవర్గ ప్రజలందరికీ బొడ్డెమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామస్థులతో కలిసి బొడ్డెమ్మ వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యనాయక్, మండలాధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్‌రెడ్డి, ఉల్లెంగుల నర్సయ్య, యాదగిరి, సుదర్శన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు కోతి కల్యాణ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్లారెడ్డి, చిర్ర మల్లయ్య, కోటి, నయీం తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్ర పట్టణంగా భూపాలపల్లి

### తీర్చిదిద్దాలని కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశం

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** భూపాలపల్లి పట్టణాన్ని పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ దసరా పండుగల ఏర్పాట్లు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఇంటింటి నుండి వ్యర్థాలు సేకరణ, స్వచ్ఛ వాహనాలను జిపిఎస్ ట్రాక్టర్ ద్వారా పర్యవేక్షణ, సిబ్బంది సమయపాలన, ఖాళీ ఇంటి స్థలాలు పరిశుభ్రంగా ఉంచడం, వన మహోత్సవంలో ప్రతి ఇంటికి 6 మొక్కలు పలు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రమం తప్పక ప్రతి ఇంటి నుండి వ్యర్థాలు సేకరణ జరగాలని వార్డు అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రత్యేక ఫోకస్ చేయాలని సూచించారు. వార్డు అధికారులు నిత్యం వార్డుల్లో పర్యటిస్తూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రీ సైక్లింగ్ వస్తువులు విక్రయాలు, తడి చెత్తను వర్మీ తయారు చేసి మొక్కలకు వినియోగించడం, విక్రయాలు ద్వారా ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డివైడర్ లో నాటిన మొక్కలు వంగిపోకుండా సపోర్ట్ గా కర్రలు పెట్టాలని అన్నారు. వన మహోత్సవంలో ప్రతి ఇంటికి 6 మొక్కలు పంపిణీ చేయాలని, పంపిణీ వివరాలు రిజిస్టర్ లో నమోదులు చేయాలని తెలిపారు. ఖాళీగా నున్న ఇంటి స్థలాలు పరిశుభ్రం చేయాల్సిన బాధ్యత స్థల యజమానులదేనని అలాంటి స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేయాలని, నిర్దేశించిన సమయంలో పరిశుభ్రం చేయకపోతే మున్సిపాలిటీ నుండి పరిశుభ్రం చేపించి జరిమానా విధించాలని స్పష్టం చేశారు. ఇంటి పన్నులు వసూళ్లు నూరు శాతం జరగాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో చిన్నారుల కోసం పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనతరం నిర్మాణంలో ఉన్న ఇండోర్ స్టేడియం, ఆడిటోరియం, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. పట్టణ ఆరోగ్య కేంద్రం నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని, ప్రహరి నిర్మాణానికి ప్రతిపాదనలు ఇవ్వాలని ఆదేశించారు.




బతుకమ్మ, దసరా ఉత్సవాలకు వార్డుల వారీగా సక్రమమైన ఏర్పాట్లు చేయాలని వార్డు అధికారులను ఆదేశించారు. ఈ నెల 21వ తేదీ నుండి ప్రారంభం కానున్న బతుకమ్మ సంబరాల్లో మహిళలు బతుకమ్మలు ఆడే ప్రాంతాలను గుర్తించి పారిశుద్ధ్య కార్యక్రమాలు, విద్యుత్ సౌకార్యం కల్పించాలని సూచించారు. బతుకమ్మ నిమజ్జనం సందర్భంగా ఘాట్ వద్ద ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. 30వ తేదీన జరిగే సద్దుల బతుకమ్మ, 2వ తేదీన జరిగే దసరా వేడుకలకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, ఏఈ మానస, టిపిఓ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్వకేట్స్ కాలనీ ప్రధాన రోడ్డుకు సీసీ వేయాలి

### సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్



**ప్రజాపక్షం/మహబూబాబాద్:**మహబూబాద్ జిల్లా కేంద్రంలోని నూతన మూడు రైల్వే లైన్ వేసినందున ఆ ప్రాంతంలో ఉన్నటువంటి రైల్వే స్థలం చుట్టూ రైల్వే అధికారులు స్వాధీనం చేసుకోగా పక్కనే ఉన్న అడ్వకేట్స్ కాలనీ ప్రధాన రోడ్డు గేట్‌కు వెళ్లే ప్రధాన రోడ్డు రహదారిపై గుంతల మయమై ఉన్నందున వెంటనే సిసి రోడ్డు నిర్మించాలని మరియు తాత్కాలికంగా సీసీ రోడ్డు నిర్మించే వరకు రైల్వే తారు రోడ్డును తెరిపించాలని సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సుమారు 15 కాలనీల ప్రజలు ఈ ఏరియా గుండా నడుస్తూ ఉంటారని, రద్దీగా నడిచే ఈ రోడ్డుపై కాలనీల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త బజారు నుంచి పాత బజార్ కు వెళ్లాలన్నా ఈ గేట్ నుండే వెళ్లాల్సి వస్తున్నందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా థర్డ్ రైల్వే లైన్లు పూర్తయినయి కావున రైల్వే కి సంబంధించిన ప్రధాన తారు రోడ్డును తక్షణమే ప్రత్యామ్నాయంగా తెరవాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ జిల్లా అధికారులు స్పందించి వెంటనే గుంతల మయంగా ఉన్న ఈ రోడ్డును సిమెంటు రోడ్డు వేయాలి అన్నారు. ఎమ్మెల్యే మరియు ఎంపీ చొరవ తీసుకొని నిధులు కేటాయించి సిసి రోడ్డు వెంటనే మంజూరు చేయాలని అజయ్‌సారధి రెడ్డి కోరారు. రైల్వే అధికారులు గుంతల మయంగా రోడ్డు ఉన్నందున వారు ప్రత్యామ్నాయంగా ఉన్న ఈ తారు రోడ్డును వెంటనే తెరిపించి ప్రజలను ఆదుకోవాలని ప్రమాదాలు జరగకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, వెలుగు శ్రావణ్, ఎండి ఫాతిమా, అబూత్ అశోక్, మంద శంకర్, శ్రీనాథ్, గాదం శ్యాంప్రసాద్ యాదవ్, గడ్డం స్వరూప, సిద్ధార్థ, ఎర్రోజు పద్మ, బేతమల శారద, మెతుకు కుమార్, కూరాకుల పాల్, మధుకర్, కవిత, తండ మాధవి, తండ వినోద, షంషీర్ , బొమ్మిన లాలు పాల్గొన్నారు.

## లంబాడీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** లంబాడి కులస్తుల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద కుంటపల్లి (11వ వార్డు) లో జరిగిన లంబాడీల తీజ్ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఎమ్మెల్యేకు గ్రామస్తులు, పెళ్లికాని యువతులు సాంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. అనంతరం డీజే పాటలకు యువతులతో కలిసి ఎమ్మెల్యే స్టెప్పులేసి సందడి చేశారు. అనంతరం ఈ సందర్భంగా



ఎమ్మెల్యే మాట్లాడుతూ, లంబాడీల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగ అని అన్నారు. ఈ తీజ్ పండుగలో పెళ్లికాని యువతులు ఆట పాటలతో ఆనందంగా పాల్గొనడం మన ఆచారాలు, విలువలను భావితరాలకు తీసుకువెళ్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం లంబాడీ కులస్తుల అభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, లంబాడీలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం కల్పించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. తీజ్ వంటి పండుగలు సామాజిక ఐక్యతకు, సాంస్కృతిక పరిరక్షణకు దోహదం చేస్తాయని ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ళకు పటిష్ట కార్యాచరణ ప్రణాళికలు

### కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**ప్రజాపక్షం/వరంగల్ :** వానాకాలం ధాన్యం కొనుగోళ్ళకు పటిష్ట కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం ధాన్యం కొనుగోలు కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనపై వ్యవసాయ, పౌర సరఫరాలు, సహకార, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ, తూనికలు, కొలతల శాఖల అధికారులతో సమావేశం గరువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 202526 వానాకాలం ధాన్యం కొనుగోలుకు సన్నదం కావాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా ఈ సంవత్సరంలో 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని, సుమారు 260 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ప్యాడి క్లీనర్లు, డ్రైయ్యర్ లు, త్రాగు నీరు , టార్పాలిన్స్, గన్ని బ్యాగులు, తేమ సాంద్రత కొలిచే యంత్రాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం వ్యవసాయ శాఖ అధికారులు ఆయా మండలాల వారీగా ధాన్యం పండించిన రైతులు వివరాల నివేదిక అందించాలని ఆదేశించారు. ఈ సీజన్లో ఏ గ్రేడ్ రకం క్వింటాలు ధాన్యానికి రూ.2389, కామన్ రకానికి రూ.2369 ప్రభుత్వం ధర నిర్ణయించిందని సన్నరకం ధాన్యానికి ప్రోత్సాహకం ఇస్తున్నందున అన్ని కొనుగోలు కేంద్రాల్లో సన్నరకం ధాన్యం గుర్తింపు కోసం గ్రెయిన్ కాలిఫర్స్ (డయల్ మైక్రోమీటర్) అందుబాటులో ఉంచాలన్నారు. సన్న, దొడ్డు రకాల ధాన్యం గుర్తింపులో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ అధికారుల నివేదిక ఆదారంగా కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, సంధ్యారాణి, కిష్టయ్య, డిఎం సురేఖా, డిఆర్డీఓ రామిరెడ్డి , డిసి ఓ నీరజ, డిఎఓ అనురాధ, జిల్లా రవాణా అధికారి శోభన్, జిల్లా తునికల కొలతల అధికారి, రైస్ మిల్లర్లు అసోసియేషన్ ప్రతినిధులు, రవాణా గుత్తేదారులు, సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ లు పాల్గొన్నారు.



## ప్రతి విద్యార్థి లక్ష్యం కోసం పట్టుదలతో చదవాలి

### కలెక్టర్ స్నేహ శబరీష్

**ప్రజాపక్షం/పరకాల :** ప్రతి విద్యార్థి తాము ఎంచుకున్న లక్ష్యం కోసం పట్టుదలతో చదివి సాధించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా పరకాల లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ లో తరగతి గదులు, కిచెన్, డార్మేట్రి, పరిసరాల ను పరిశీలించారు. పలు రికార్డులను తనిఖీ చేశారు. కలెక్టర్ విద్యార్థినులను పాఠ్యాంశాలకు సంబంధించి తరగతి గదిలోని బోర్డు పై రాయించారు. విద్యార్థినులకు వండిన భోజన పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తరగతి గదులను సందర్శించి విద్యార్థినులచేత పాఠ్యాంశాలను చదివించారు. ఆయా తరగతుల విద్యార్థినులతో మీ జీవిత లక్ష్యం ఏంటి, ఏం సాధించాలనుకుంటున్నారని అడగగా డాక్టర్, ఇంజినీర్స్ అవుతామని సమాధానమిచ్చా రు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ఎంచుకున్న లక్ష్య సాధనకు మరింత కష్టపడాలని కలెక్టర్ సూచించారు. పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందజేస్తామన్నారు. విద్యార్థినుల అభ్యసన, పఠన సామర్థ్యం తక్కువగా ఉందని, అభ్యసన సామర్థ్యం పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు, అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అదేవిధంగా పరకాలలో ఉన్న గిరిజన సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించారు. అక్కడ ఉన్న వసతులు, విద్యార్థుల సంఖ్య ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, తహసీల్దార్ విజయలక్ష్మి , ఎంపీడీవో ఆంజనేయులు, ప్రిన్సిపల్, ఉపాధ్యాయినులు, తదితరులు పాల్గొన్నారు.



## హేమచలం గుట్టకు లిఫ్ట్ ఏర్పాటు చేయాలి

### కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత



**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో హేమచల మల్లూరు శ్రీ లక్ష్మి నృసింహా స్వామి గుట్ట ఆలయా దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం లిఫ్ట్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేసి త్వరగా పనులు పూర్తి చేయాలని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గురువారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండో యాదాద్రిగా పేరుగాంచిన అత్యంత ప్రాధాన్యత కలిగిన అతి పురాతనమైన మల్లూరు శ్రీ హేమాచల శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయానికి దర్శనార్థం దూర ప్రాంతాల నుండి భక్తులు వేళల్లో సంఖ్యల్లో వస్తుంటారు. వృద్ధులు వికలాంగులు స్వామివారిని దర్శించుకోలేక దిగాలు పడుతున్నారు. స్వామి వారి దర్శనానికి అనుకూలంగా లిఫ్ట్ ఏర్పాటు చేస్తే భక్తులకు అనుకూలంగా ఉంటుంది అని లక్ష్మణ్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ వేల్పురి సత్యనారాయణ రావు, ఎర్రబెల్లి గోపాలరావు, ముడతనపల్లి మోహన్ పాలెం శ్రీనివాస్ రెడ్డి, లింగాల రమణా రెడ్డి, భద్రయ్య పాల్గొన్నారు.

## 21 నుండి కాళోజీ కళాక్షేత్రంలో కాకతీయ నృత్య నాటకోత్సవాలు

**ప్రజాపక్షం/హనుమకొండ:** తెలంగాణ ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి రెండు రోజులపాటు కాళోజీ కళాక్షేత్రంలో కాకతీయ నృత్య నాటకోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ నాట్య గురు, అకాడమీ అధ్యక్షురాలు ఆచార్య డాక్టర్ అలేఖ్య పుంజాల తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట యోధ్యురాలు చాకలి ఐలమ్మ కూచిపూడి నృత్య రూపకం, ఓరుగల్లు చరిత్ర కాకతీయ వైభవం గుర్తు చేస్తూ రాణి రుద్రమ చారిత్రక నాటకం, ప్రజా సాహిత్య కళారూపాలు ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు గురువారం ఆమె ఒక ప్రకటనలో ఆయా విశేషాలు వివరించారు. 21వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు డాక్టర్ అలేఖ్య పుంజాల నృత్య దర్శకత్వంలో 30 మంది కళాకారులు చాకలి ఐలమ్మ కూచిపూడి నృత్య రూపకం ప్రదర్శిస్తారు. చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర ను కళ్ళ ముందుంచే ఈ నృత్య రూపకాన్ని డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ రచించగా సంగీత దర్శకుడు వి.బి. ఎస్.మురళి సంగీతం సమకూర్చారు. 22వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు తెలంగాణ డ్రమటిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సదానందం నిర్వహణలో రాణి రుద్రమ నాటకం, అనంతరం గద్దర్ ఫౌండేషన్ సూర్య ఆధ్వర్యంలో ప్రజా సాహిత్య కళా రూపాలు జీవన




సంఘర్షణ ప్రదర్శనలు వుంటాయని డాక్టర్ అలేఖ్య పుంజాల వివరించారు. కాకతీయ నృత్య నాటకోత్సవాలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభిస్తారు. తెలంగాణ మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి సీతక్క, కొండా సురేఖ పాల్గొంటారు. ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్సీలు బండ ప్రకాష్, బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇ. వెంకట రామిరెడ్డి తదితరులు హాజరవుతున్నారని తెలిపారు. తెలంగాణ సంగీత నాటక అకాడమి తొలిసారి నిర్వహిస్తున్న కాకతీయ సాంస్కృతికోత్సవాలు ఉచిత ప్రవేశం అని, కళాభిమానులు పెద్ద ఎత్తున విచ్చేసి దిగ్విజయం చేయాలని డాక్టర్ అలేఖ్య పుంజాల కోరారు.

## అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్‌స్పెక్టర్లకు శిక్షణ



**ప్రజాపక్షం/ములుగు:** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైనటువంటి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్‌స్పెక్టర్‌లకు శిక్షణ కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా రవాణా శాఖ కార్యాలయానికి ఇద్దరు అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్‌స్పెక్టర్ శిక్షణ కొరకు రావడం జరిగింది. ములుగు జిల్లా రవాణాశాఖ అధికారి బారగాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా పలు వాహనాలకు రోడ్ ట్యాక్స్ సరైన పేపర్లు లేనందున కేసులు రాయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రవాణాశాఖాధికారి బారాగాడి శ్రీనివాస్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్‌స్పెక్టర్ ఫర్హాన్, అనీఫ్, సవారి, గౌతమ్, కానిస్టేబుల్ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# రీల్




## 21న ఓజీ ట్రైలర్ విడుదల

పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన తాజా చిత్రం ఓజీ. సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ట్రైలర్ ను ఈనెల 21న విడుదల చేయనున్నారు. ఉదయం పది గంటల ఎనిమిది నిమిషాలకు ట్రైలర్ ను విడుదల చేయనున్నారు. గ్యాంగ్ స్టర్, మాఫియా బ్యాక్ డ్రాప్ లో నిర్మిస్తున్న ఈ చిత్రంలో యాక్షన్ తో పాటు అందరిని ఆకట్టుకునే ఫ్యామిలీ డ్రామా ఉంటుందని నిర్మాత డీవీవీ దాన్నయ్య తెలిపారు. ఇప్పటివరకు విడుదల అయిన టీజర్, పాటలకు మంచి స్పందల లభించిందని, అలాగే ఈ సినిమాను కూడా ప్రేక్షకులు ఆదరిస్తారని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు.పవన్ కళ్యాణ్ సరసన ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాను ఈనెల 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇతరపత్రాల్లో ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, శ్రీయ రెడ్డి, అభిమన్యుసింగ్ , ప్రకాష్ రాజ్, షాన్ కక్కర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం థమన్, డీఓపీ మనోజ్, ఎడిటర్ నవీన్ నూలి పని చేస్తున్నారు.

## నాన్నతో స్క్రీన్ షేర్ చేసుకోవడం జీవితంలో మరచిపోలేను



మంచు లక్ష్మి ప్రసన్న ప్రధాన పాత్రలో శ్రీలక్ష్మి ప్రసన్న పిక్చర్స్ అండ్ మంచు ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై రూపుదిద్దుకుంటున్న చిత్రం 'దక్ష ది డెడ్లీ కాన్స్పిరసీ'. ఈ సినిమాలో డాక్టర్ మంచు మోహన్ బాబు ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. తండ్రీ కూతుళ్లు కలిసి మొదటి సారిగా ఈ చిత్రంలో నటించడం విశేషం. ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వంశీ కృష్ణ మల్లా అందించారు. ఈ సినిమా ఈనెల 19న విడుదల అవుతున్న సందర్భంగా మంచు లక్ష్మి మీడియాతో మాట్లాడారు. 'దక్ష' సినిమా థియేటర్స్ లోకి వస్తోంది. నేను ఇష్టపడి, కష్టపడి, ప్రేమించి చేసిన చిత్రమిది. ఫస్ట్ టైమ్ నాన్న మోహన్ బాబుతో కలిసి నటించాను. ఆయనతో కలసి స్క్రీన్ షేర్ చేసుకోవడం జీవితంలో మరచిపోలేని అనుభూతిని మిగిల్చింది. నాన్న ఇందులో చాలా ముఖ్యమైన పాత్రలో కనిపిస్తారు. టైటిల్ లాగే 'దక్ష' సినిమా కూడా పవర్ ఫుల్ గా ఉంటుంది. ఎప్పటిలాగే నాపై మీ ప్రేమ ఉంటుందని నమ్ముతున్నాను. ఈ చిత్రంతో మా డైరెక్టర్ వంశీ కృష్ణకు మంచి సక్సెస్ దక్కాలి. అలాగే సముద్రఖని, సిద్దిక్, విశ్వంత్, చిత్రా శుక్లా..వీళ్లంతా తమ స్క్రీన్ ప్రెజెన్స్ , పర్ ఫార్మెన్స్‌తో 'దక్ష' సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లారు. వీళ్లందరికీ థ్యాంక్స్ చెబుతున్నా. ఈనెల 19న 'దక్ష' సినిమా థియేటర్స్ లోకి వస్తోంది.మీ అందరినీ మా మూవీ ఆకట్టుకుంటుందని నమ్ముతున్నా. అన్నారు.మంచు మోహన్ బాబు, మంచు లక్ష్మి , సముద్రఖని, సిద్దిక్, విశ్వంత్, చిత్రా శుక్లా, రంగస్థలం మహేశ్, జెమినీ సురేష్, తదితరులు నటించారు. ఈ చిత్రానికి సంగీతం: అచు రాజమణి, ఛాయాగ్రహణం: గోకుల్ భారతి, నృత్య దర్శకురాలు: బృంద, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: వంశీ కృష్ణ మల్లా.

## 'కే -ర్యాంప్' మేకింగ్ వీడియో విడుదల



హీరో కిరణ్ అబ్బవరం హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'కే ర్యాంప్' రిలీజ్ కౌంట్ డౌన్ మొదలైంది. ప్రేక్షకులకు హెవీ ఎంటర్ టైన్ మెంట్ ఇచ్చేందుకు మరో 30 రోజుల్లో ఈ సినిమా థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. 'కే ర్యాంప్' మూవీ 30 డేస్ కౌంట్ డౌన్ బిగిన్ చేసిన సందర్భంగా సినిమా మేకింగ్ నుంచి స్పెషల్ వీడియో రిలీజ్ చేశారు. ఆన్ లొకేషన్ లో ఎంత ఫన్ ఉందో ఈ వీడియో ద్వారా తెలుస్తోంది. టీమ్ ఎంజాయ్ చేసిన ఇదే ఫన్ ను థియేటర్స్ లో ప్రేక్షకులకు అందించబోతోంది.'కే ర్యాంప్' సినిమాను నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్ల మీద నిర్మాత రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. 'కే ర్యాంప్' సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 18న థియేటర్ లో విడుదలకు సిద్ధమవుతోంది. కిరణ్ అబ్బవరం, యుక్తి తరేజా, నరేష్,సాయి కుమార్,వెన్నెల కిషోర్ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి యాక్షన్ పృథ్వీ, ఎడిటర్ ఛోటా కె ప్రసాద్, డీవోపీ సతీష్ రెడ్డి మాసం, సంగీతం చేతన్ భరద్వాజ్, కో ప్రొడ్యూసర్‌బాలాజీ గుట్ట, రచన, దర్శకత్వం జైన్స్ నాని.

## 'బిచ్చగాడు' డైరెక్టర్‌తో 'వంద దేవుళ్ళు'

### 'భద్రకాళి' నా కెరీర్‌లోనే బిగ్గెస్ట్ చిత్రం — విజయ్ ఆంటోనీ



బిచ్చగాడు ఫేం తమిళ నటుడు విజయ్ ఆంటోని హీరోగా నటించిన తాజా చిత్రం 'భద్రకాళి'. సెప్టెంబర్ 19న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా హీరో విజయ్ ఆంటోనీ విలేకరులతో చిట్ చాట్ చేశారు. భద్రకాళి పొలిటికల్ థ్రిల్లర్. కరెంట్ పొలిటిక్స్ ఇందులో కోర్ ఎలిమెంట్. నేను పొలిటికల్ మీడియేటర్ గా కనిపిస్తాను. సాధరణంగా రాజకీయాల్ని మనం సినిమాల్లో చాలా డ్రమెటిక్ గా చూస్తాం. కానీ ఈ సినిమాలో పొలిటిక్స్ చాలా నేచురల్ గా చూపించడం జరిగింది. రాజకీయాల్లో ఒక మీడియేటర్ పాత్ర ఎలా ఉంటుంది? ఒక పెద్ద పెద్ద స్కాం లో తన పాత్ర ఏమిటి? అనేది ఆడియన్స్ కి కొత్తగా చెప్పే ప్రయత్నం చేశాం. డైరెక్టర్ అరుణ్ ప్రభు అద్భుతమైన కథ తీసుకొచ్చారు. ఆయన ఇంతకు ముందు రెండు సినిమాలు చేశారు. అందులో 'అరవి' సినిమా నాకు చాలా ఇష్టం. ఆయన దర్శకత్వంలో నా 25వ సినిమా రావడం ఆనందంగా ఉంది ఇప్పటివరకు నేను చేసిన సినిమాల్లో ఇది బిగ్గెస్ట్ మూవీ ఇది.నా ప్రతి సినిమాకి ఒకేలాగా కష్టపడతాను. ప్రతి సినిమా నాకు ఇంపార్టెంట్. ఐతే భద్రకాళి రిచ్ ప్రొడక్షన్ వాల్యూస్ తో తీసిన సినిమా. ఇది కథ, స్కేల్ పరంగా బిగ్గర్ మూవీ.పొలిటికల్ సినిమాల్లో ఇది ఒక డిఫరెంట్ మూవీ. ఇలాంటి పొలిటికల్ బ్రోకర్ క్యారెక్టర్ ఇప్పటివరకు రాలేదు. ఈ ప్రతి ఎలిమెంటు చాలా రియల్ గా కనిపిస్తుంది. మేకప్ లేకుండా నటించడం జరిగింది. ప్రతిదీ చాలా నేచురల్ గా తీశారు. ఇది రొటీన్ పొలిటికల్ సినిమా కాదు. అలాగే నాలుగు పాటలు ఉన్నాయి. ఆ నాలుగు కూడా సందర్భోచితంగా వచ్చే పాటలు కథకు అనుగుణంగానే వస్తాయి.ఈ చిత్రంలో తృప్తి రవీంద్ర వైఫ్ క్యారెక్టర్ లో కనిపిస్తారు. రియా పోలీస్ క్యారెక్టర్ చేస్తుంది. నన్ను క్యాచ్ చేయాలనుకునే క్యారెక్టర్ అది. రెండు క్యారెక్టర్స్ కూడా చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంటాయి.సురేష్ బాబు గత చిత్రం మార్గాన్ ని చాలా అద్భుతంగా రిలీజ్ చేశారు. ఆ సినిమా చాలా మంచి విజయాన్ని అందుకుంది. నిర్మాత రామాంజనేయులు మేము మరోసారి సురేష్ ప్రొడక్షన్ వారితోనే కొలాబరేట్ అవ్వాలనుకున్నాను. వారు ఈ సినిమాని రిలీజ్ చేస్తున్నారు. దాదాపు 300 పైగా థియేటర్స్ లో ఈ సినిమాని రిలీజ్ చేయబోతున్నారు.బిచ్చగాడు డైరెక్టర్ తో 'వంద దేవుళ్ళు' సినిమా చేస్తున్నాను. బిగ్ స్కేల్ మూవీ అది. తెలుగు తమిళ్లో రెండు భాషల్లో ఒకేసారి ఆ సినిమా రిలీజ్ అవుతుంది.

## 'గాలి' టీజర్ సాంగ్ విడుదల



సంధ్య ఫిలిం బ్యానర్‌పై రామ్ ప్రసాద్ గురజాడ, అంజలి, శ్రీకాంత్ పెరుమండ్ల, చిన్ని, రోజా రాణి, బివి సుబ్బా రెడ్డి నటీ నటులుగా నాటకారంగంలో వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గ్రహీత , నంది, గరుడ వంటి అవార్డులు పొందిన టి.రాము దర్శకత్వంలో నిర్మాత చందా లక్ష్మి నారాయణ నిర్మించిన సోషియో ఫాంటసీ చిత్రం 'గాలి'. ఈ చిత్ర టీజర్, పాటను ప్రసాద్ ల్యాబ్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వచ్చిన నిర్మాత సాయి వెంకట్, ఆల్ రౌండర్ స్టార్ బల్లెం వేణు మాధవ్, రచయిత తిరునగిరి శ్రీనివాస్, ప్రముఖ విద్యా వేత్త దరిపల్లి నవీన్ కుమార్ పాల్గొన్నారు. ఏ సందర్భంగా నిర్మాత లక్ష్మి నారాయణ మాట్లాడుతూ.. నాకు సినిమా ఫీల్డ్ కొత్త,అయినా రాము రాసుకున్న సోషియో ఫాంటసీ కథ నచ్చడంతో ఈ సినిమా చేయడం జరిగిందన్నారు. దర్శకుడు రాము మాట్లాడుతూ కలి పురుషుడుకి అమ్మ వారికి మధ్య జరిగే భీకర పోరాటమే ఈ 'గాలి' చిత్రం. సస్పెన్స్ ప్రధానంగా సాగే ఈ చిత్రాన్ని డిసెంబర్ 25 న విడుదల చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం అన్నారు. నిర్మాత లయన్ సాయి వెంకట్ మాట్లాడుతూ దేవతా మూర్తి పాత్రలో నటించిన రోజా రాణి కలను నెరవేర్చడానికి వారి భర్త లక్ష్మి నారాయణ నిర్మాతగా మారి సినిమా చేయడం జరిగింది. సినిమా తీయడం అంటే అంత ఈజీ కాదు. అలాంటిది 'గాలి' పేరుతో వస్తున్న ఈ సోషియో ఫాంటసీ సినిమా దర్శక, నిర్మాతలకు గొప్ప విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.నటి రోజా రాణి మాట్లాడుతూ అమ్మ వారికి కలిపురుషునికి మధ్య జరిగే బీకర యుద్ధ కథతో వస్తున్న ఈ సినిమాలో అమ్మ వారు పాత్రలో నటిస్తున్నాను . ఇలాంటి కఠిన మైన పాత్రకు నన్ను ఎంచుకున్న దర్శక, నిర్మాతల అంచాలకు ఏ మాత్రం తగ్గకుండా నటించానని అనుకుంటున్నాను. ఇలాంటి మంచి చిత్రంలో నటించే అవకాశం రావడం నా అదృష్టం అన్నారు. హీరో రామ్ ప్రసాద్ గురజాడ, హీరోయిన్ అంజలి, రెండవ హీరోగా శ్రీకాంత్ పెరుమండ్ల, హీరోయిన్ చిన్ని, అమ్మవారిగా రోజా రాణి, కలి పురుషుడుగా బి.వి సుబ్బారెడ్డి, పోచమ్మగా సుందరమ్మ, సురభి శేష కుమారి, సురభి వీణ తదితరులు నటిస్తున్నారు.

---



## హైదరాబాద్‌ను పిల్లలకు సురక్షిత నగరంగా మార్చుతాం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** పిల్లలకు హైదరాబాద్‌ను సురక్షిత నగరంగా మార్చుతామని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క, రవాణ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్‌లో 'క్లాప్ ఫర్ చిల్డ్రెన్స్' పిల్లల భద్రత కోసం నగర స్థాయి కార్యాచరణ ప్రణాళికను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, యూనిసెఫ్ సంయుక్తంగా ప్రారంభించింది. దీనికి సంబంధించిన 'క్లాప్ ఫర్ చిల్డ్రెన్స్ పోస్టర్'ను హైదరాబాద్, సచివాలయంలో గురువారం మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల భద్రత ప్రణాళిక ద్వారా ప్రభుత్వ విభాగాలు, చట్టపరమైన సంస్థలు, సమాజం కలిసి పిల్లలు సురక్షితంగా, ఆరోగ్యంగా ఎదగేందుకు కృషి చేయనున్నాయన్నారు. కాగా చట్టపరమైన సంస్థలు, ఫ్రంట్‌లైన్ సేవలను బలోపేతం చేసి, మహిళా.శిశు సంక్షేమ, పోలీసు, ఆరోగ్యం, విద్య, కార్మిక,జిహెచ్ఎంసి వంటి విభాగాల సమన్వయంతో బుల్లీయింగ్, ఈవ్‌టీజింగ్, అసురక్షిత రవాణా, మాదకద్రవ్యాల వినియోగాన్ని నివారించేందుకు చర్యలు తీసుకోనున్నారు. బాలల రక్షణ సెల్లు, విజిలెన్స్ కమిటీల ద్వారా డేటా ఆధారిత మానిటరింగ్ జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మహిలా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, యూనిసెఫ్ చీఫ్ ఆఫ్ ఫీల్డ్ ఆఫీస్ డాక్టర్ జెలాలెం బిర్హాను టాఫెస్సే తదితరులు పాల్గొన్నారు.

### ఆదివాసీ గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా

## 'సమ్మక్క సారలమ్మ' గద్దెల ఆధునీకరణ

- మాస్టర్ ప్లాన్‌కు సిఎం ఆమోదం పొందగానే పనులు చేపడుతాం
- వంద రోజుల్లోగా పూర్తి చేసేలా కార్యాచరణ : మంత్రి పొంగులేటి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ కుంభమేళాగా పిలుచుకొనే మేడారం జాతరకు సంబంధించి ఆదివాసీ గిరిజన సంస్కృతీ సాంప్రదాయాలకు అనుగుణంగా 'సమ్మక్క సారలమ్మ' గద్దెల ఆధునీకరణ, భక్తులకు సౌకర్యాలు వంటి ప్రాధాన్యతా అంశాలతో కూడిన రూపొందించిన మాస్టర్ ప్లాన్‌కు సిఎం ఆమోదం పొందగానే వెంటనే ఆధునీకరణ పనులు చేపడుతామని వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ పనులను వంద రోజుల్లోగా పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. హైదరాబాద్, డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్‌తో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివా స రెడ్డి 'మేడారం సమ్మక్క సారలమ్మ'మాస్ట ర్ ప్లాన్‌పైన గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గద్దెలను అభివృద్ధి డిజైన్ , సమ్మక్క సారలమ్మ ప్రధాన ద్వారం డిజైన్ , ప్రహరీగోడ నిర్మాణానికి అవసరమైన రాతి డిజైన్ గద్దెల అభివృద్ధి తర్వాత అదనంగా ఎంత విస్తీర్ణం పెరుగుతుంది లాంటి తదిత ర అంశాలపైన సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన యాక్షన్ ప్లాన్‌ను రెండు రోజుల్లో సమర్పించాలని కన్సల్టెన్సీని మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అధికారులు, కన్సల్టెన్సీ ప్రతినిధులు స్వయంగా మేడా రం వెళ్లి అక్కడి పూజారులు, స్థానిక ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని గద్దెల డిజైన్ తయారు చేశారని, అమ్మవార్ల ను దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మాస్టర్ ప్లా న్ రూపొందించామన్నారు. భక్తుల సౌకర్యా ర్థం గద్దెల ప్రాంగణాన్ని విస్తరిస్తున్నామన్నా రు. తెలంగాణలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర ప్రపంచంలోనే అతి పెద్ద గిరిజన పండుగగా ప్రసిద్ధి గాంచిందని, ఇది గిరిజ న సంప్రదాయ రీతికి దర్పణం పడుతుందని ఆయన చెప్పారు. సమ్మక్క సారలమ్మల త్యాగం, ఔన్నత్యం మరింత చాటి చెప్పేలా ఆలయ ప్రాంగణం రూపకల్పన జరుగుతోందన్నారు. మేడారం ఆలయంతో పాటు ఆ పరిసర ప్రాంతాల్లోని అన్ని దేవాలయాల ను శోభాయమానంగా తీర్చిదిద్దుతామని మంత్రి వివరించారు. ఈ సమావేశంలో ముఖ్య మంత్రి ముఖ్యకార్యదర్శి శ్రీనివాసరా జు, దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి శైల జా రామయ్యర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇడి సోదాలు

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లలో ఉన్న 20కి పైగా ప్రాంతాలలో సోదాలు నిర్వహించారు. ఈ మద్యం అవినీతిలో భారీ ఎత్తున అక్రమ ఇన్‌వాయిస్‌ల ద్వారా అనేకమందికి ముడుపుల పందేరం జరిగిందని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కొంతమంది నిందితుల ప్రాంగణాలలో కూడా ఇ.డి.అధికారులు సోదాలు చేశారు. ఆరేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, శ్రీజ్యూవెల్లరీ ఎగ్జింప్, ఎన్.ఆర్.ఉద్యోగ్ ఎల్‌ఎల్‌పి, ద ఇండియన్ ఫ్రూట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (చెన్నై), వెంకటేశ్వర ప్యాకేజింగ్, సువర్ణ దుర్గ బాటిల్స్, రావూ సాహెబ్ బూరుగు మహదేవ్ జ్యూవెల్లర్స్, ఉషోదయ ఎంట్రప్రైజెస్ అండ్ మోహన్ లాల్ జ్యూవెల్లర్స్ (చెన్నై) తదితర ప్రాంతాలలో ఈ సోదాలు నిర్వహించినట్లు ఇ.డి అధికారులు గురువారం చెప్పారు. ఈ కేసులో పోలీసులు ఇప్పటివరకూ మూడు ఛార్జిషీట్లను నమోదు చేశారు. వైఎస్ఆర్‌సిపి లోక్‌సభ ఎంపి పి.వి.మిథున్ రెడ్డి వంటి ప్రముఖులను ఈ కేసులో ఇప్పటివరకూ అరెస్టు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆనాటి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ కూడా సగటున నెలకు రూ.50 నుండి 60 కోట్లు మేరకు ముడుపులు అందుకున్నవారిలో ఉన్నారని ఛార్జిషీటులో పోలీసులు నమోదు చేశారు. ఐతే ప్రాసిక్యూషన్ చేసిన ఫిర్యాదులో ఆయన పేరును మాత్రం ప్రస్తావించలేదు. 2019 జులై నెలలో కొత్త మద్యం విధానానికి సంబంధించి జరిగిన ఒక సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ అధ్యక్షత వహించారని కూడా పోలీసులు ఛార్జిషీటులో ఆరోపించారు. ఈ విధానం కింద మద్యం దుకాణాలను ఆంధ్రప్రదేశ్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎపిఎస్‌బిసిఎల్) ఆధ్వర్యంలో నడుస్తాయి. చాలా కిందిస్థాయి వ్యక్తుల ద్వారా ఈ ముడుపుల ధనాన్ని అక్రమ మార్గాల్లో చాలా వ్యవస్థాగత పద్ధతులలో తరలించారని కూడా ఛార్జిషీటులో పోలీసులు ఆరోపించారు. 2019 జులై 29వ తేదీన జరిగిన సమావేశంలో నాటి ముఖ్యమంత్రి జగన్ ఎన్ని దుకాణాలు ఏర్పాటు చేయాలి, ఎన్ని దుకాణాలను అద్దెకు తీసుకోవాలి, ఎంతమంది రవాణా ఇన్‌ఛార్జిలను ఏర్పాటు చేయాలి వంటి విషయాలను చర్చించారని కూడా పేర్కొన్నారు. ఎపిఎస్‌బిసిఎల్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఐఆర్‌టిఎస్ అధికారి డి.వాసుదేవరెడ్డి నియామకం విషయంలో జగన్ కీలకపాత్ర పోషించారని కూడా పోలీసులు ఛార్జిషీటులో ఆరోపించారు. మాజీ ఉన్నతాధికారి రజత్ భార్గవ ఎపిఎస్‌బిసిఎల్‌లో అక్రమాలపై అనేకసార్లు ముఖ్యమంత్రి కార్యాలయాన్ని అప్రమత్తం చేశారని, ఐనప్పటికీ ముఖ్యమంత్రి కార్యాలయం ఆయన మాటలను లెక్కచేయలేదని ఛార్జిషీటులో పోలీసులు పేర్కొన్నారు. ఐతే వైఎస్ఆర్‌సిపి నాయకులు దీనిపై స్పందిస్తూ, ఛార్జిషీటులో పోలీసులు పేర్కొన్న విషయాలన్నీ ఆధార రహితాలని, పచ్చి అబద్ధాలని కొట్టిపారేశారు.

## ఎస్‌సి,ఎస్‌టి,మైనార్టీ గురుకులాలలో విద్యా వ్యవస్థ పటిష్టం చేయాలి

- అధిక ఫలితాలు సాధించిన గురుకులాలను మోడల్ ఇన్‌స్టిట్యూట్లుగా అభివృద్ధి చేసి, ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలపాలి
- ఎస్‌సి, ఎస్‌టి,మైనార్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఉన్నత విద్య, జాతీయ ప్రవేశ పరీక్షల (జెఇఇ,ఐఐటి,నీట్, యుపిఎస్‌ఇ, ఎస్ఎస్‌సి) కోసం ప్రత్యేక కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని ఎస్‌సి, ఎస్‌టి,మైనార్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ సూచించారు. అధిక ఫలితాలు సాధించిన గురుకులాలను మోడల్ ఇనిస్టిట్యూట్లుగా అభివృద్ధి చేసి, ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలపాలన్నారు. హైదరాబాద్, సచివాలయంలో గురువారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్‌అలీ, కార్పొరేషన్ల ఛైర్మన్లు, ఆ శాఖ ప్రత్యేక కార్యదర్శి సభ్య సాషి ఘోష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ మాట్లాడుతూ ఎస్‌సి,ఎస్‌టి,మైనార్టీ గురుకులాలలో విద్యా వ్యవస్థను పటిష్టం చేసి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అధికారులు సమాయత్తం కావాలని సూచించారు. ప్రైవేట్ భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలను తక్షణమే కొత్త భవనాలను నిర్మించాలని, అలాగే పాత భవనాలకు మేజర్, మైనర్ మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చేలా అధికారులంతా సమన్వయంతో పని చేయాలన్నారు. విద్యార్థుల చదువులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసే బాధ్యత అధికారుల పైనే ఉందని స్పష్టం చేశారు. పరిపాలనలో ఎటువంటి గ్యాప్ లేకుండా సమర్థవంతంగా అమలు జరగాలని,కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన సంక్షేమ నిధుల విషయంలో చురుకుగా అనుసంధానం చేయాలని మంత్రి సూచించారు. డ్రాప్‌అవుట్ రేటు తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, మెంటర్‌షిప్, కౌన్సెలింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థుల స్కిల్ డెవలప్‌మెంట్, డిజిటల్ లెర్నింగ్, టెక్నాలజీ యాక్సెస్ పై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో సూచనలు,సలహాలు నిర్మాణాత్మమైన అంశాలతో ఒక సమగ్రమైన నివేదికను త్వరలోనే సిఎంకు సమర్పిస్తామన్నారు. ఈ సమీక్షలో క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ దీపక్ జాన్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్, ఎస్‌సి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రీతం, ట్రై కార్ ఛైర్మన్ బెల్ల య్య నాయక్, ఎస్‌సి,ఎస్‌టి కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య , గిరిజన కో ఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ కె. తిరుపతి, వికలాంగుల సమాఖ్య ఛైర్మన్ ముత్తినేని వీరయ్య, వా క్ఫ్ బోర్డు ఛైర్మన్ తారీక్ అన్సారీ, తెలంగాణ హజ్ కమిటీ ఛైర్మన్ సయ్యద్ టిజిఎండబ్ల్యుఆర్ఇఎస్ వైస్ ప్రెసిడెంట్, ఛైర్మన్ మహమ్మద్ ఖురేషి, తెలంగాణ ఉర్దూ అకాడమీ అధ్యక్షులు తాహిర్ బిన్ హమదన్, హాజమతుల్లా హుస్సేని, ముఖ్యమంత్రి ఓఎస్‌డి వేముల శ్రీనివాస్, ఎస్‌సి సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్, మహిళ, దివ్యాంగుల , సీనియర్ సిటిజన్ శాఖ ప్రత్యేక కా ర్యదర్శి అనితా రామ చంద్రన్ ,ఎస్‌సి డిడి కమిషనర్ క్షితిజ , మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎం.డి క్రాంతి వెస్లీ, ఎస్‌సి గురుకుల కార్యదర్శి కృష్ణా ఆది త్య, గిరిజన గురుకుల కార్యదర్శి సీతాలక్ష్మి, ది వ్యాంగుల శాఖ డైరెక్టర్ శైలజ, మైనార్టీ గురుకుల కార్యదర్శి షఫియుల్లా తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమ్మె

(మొదటి పేజీ తరువాయి)

యూరోలింక్స్ ఆయుధ కర్మాగార కార్యకలాపాలను ప్రదర్శకులు స్తంభింపజేశారు. లక్షలాదిమంది ప్రజలు, కార్మికులు దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాలలో వీధుల్లోకి వచ్చి మేక్రాన్ ఆర్థిక విధానాలపై తీవ్ర నిరసన తెలియజేశారు. దేశవ్యాప్తంగా దాదాపు 250 కంటే ఎక్కువ ప్రాంతాలలో నిరసన ప్రదర్శనలు జరిగాయి. పాఠశాలలు, కార్యాలయాలు మూతపడ్డాయి. రవాణా నిలిచిపోయింది. జనజీవనం స్తంభించింది. పారిస్‌లో ప్రధానంగా ఆర్‌ఎటిపి రవాణా విభాగ కార్యకలాపాలకు తీవ్ర విఘాతం కలిగింది. 90 శాతం ఫార్మసీలు మూతపడ్డాయి. సమ్మెకుముందు సోషలిస్ట్‌పార్టీ నాయకులు కొత్త ప్రధానమంత్రి లెకోర్నును కలుసుకుని బడ్జెట్‌లో ప్రజలకు భారీ రాయితీలు ఇవ్వాలని కోరారు. ఫ్రాన్స్‌లో ఆర్థిక సమస్యల పరిష్కారంలో మేక్రాన్ ప్రభుత్వం విఫలమవుతూ ఉండటంతో దేశంలో రోజురోజుకూ ఆయనపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం పెరుగుతోంది. 2017లో అధికారం చేపట్టినప్పటినుండీ అధ్యక్షుడు మేక్రాన్ ఇప్పటివరకూ ఏడుగురు ప్రధానమంత్రులను మార్చారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, కార్మికులు, మెట్రో ఉద్యోగులు, రవాణరంగ కార్మికులు, ఆరోగ్యరంగం ఉద్యోగులు 2026 ముసాయిదా బడ్జెట్‌ను కార్మిక సంఘాలు తీవ్రంగా ప్రతిఘటిస్తూ వీధుల్లోకి వచ్చారు. దేశవ్యాప్తంగా 10,00,000 లక్షలమంది ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసనల్లో పాల్గొన్నారని కార్మిక సంఘాలు తెలిపాయి. ఫ్రాన్స్‌లో ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించడంలో విఫలమవుతున్న మేక్రాన్ ప్రభుత్వంలో ఏడాదికాలంలోనే ముగ్గురు ప్రధానమంత్రులు మారారు. కొత్తగా మేక్రాన్ అనుంగు మిత్రుడు సెబాస్టియన్ లెకోర్ను ఈనెలలోనే బాధ్యతలు తీసుకున్నారు. ఆయనకంటే ముందు తొమ్మిది నెలలు పనిచేసిన ప్రధానమంత్రి ఫ్రాంకోయిస్ బైరోన్ రాబోయే బడ్జెట్‌లో ప్రజలకు ఖర్చుచేయాల్సిన మొత్తంలోంచి 44 మిలియన్ యూరోలను కోతపెడుతూ ప్రతిపాదన చేసి చివరకు రాజీనామాతో కనుమరుగయ్యారు. సెప్టెంబరు 8వ తేదీన ఆయన ప్రభుత్వం ప్రజాప్రతినిధుల సభ విశ్వాసం కోల్పోయి రాజీనామా చేసింది.

## కేంద్రం ఆలోచించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆదివాసీల సమస్యలు తెరమీదకు ప్రస్తావనకు రావచ్చని, అలాంటప్పుడు కేంద్రం ఒక మెట్టు దిగి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కందిమళ్ల ప్రతాప రెడ్డి మాట్లాడుతూ మావోయిస్టులు ఎవరి కోసం పనిచేస్తున్నారనే విషయాన్ని కూడా కేంద్రం ఆలోచించాలన్నారు. ఆదివాసీలు, బడుగు బలహీనవర్గాల జీవితాలు బాగుపడాలని, నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలని, ఆకలి బాధలు, అవినీతి, కల్తీ పోవాలని కోరుకొంటున్న వ్యక్తులను నేరస్థులుగా చూడటం సమంజసం కాదన్నారు. రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం కూడా చర్చల ద్వారా పరిష్కారమవుతుందని, మావోయిస్టులు చర్చలకు సిద్ధమని ప్రకటించినా స్పందించని కేంద్రం దురుద్దేశం ఏంటో అర్థం చేసుకోవచ్చన్నారు. జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో నిరుద్యోగం, ఆకలి బాధలు, కల్తీ, అవినీతి, విద్యను వ్యాపారంగా మార్చి దోచుకొంటున్నారని మండిపడ్డారు. లోపల ఉండాల్సిన వారు బయట ఉంటున్నారని, బయట ఉండాల్సిన వారు లోపల ఉంటున్నారని విమర్శించారు. కేంద్రంలో 72 మంది కేంద్ర మంత్రులుంటే 40మందిపై క్రిమినల్ కేసులున్నాయని, వీరిలో 19 మందిపై త్రీవ కేసులున్నాయన్నారు. దేశవ్యాప్తంలో 643 మంది ఎంఎల్ఎలలో 342మంది ఎంఎల్ఎ(47శాతం) లపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఈ సమావేశంలో న్యూ డెమోక్రసీ నేత చలపతిరావు, శాంతి చర్చల కమిటీ ప్రతినిధి అజయ్ బాల్నే పాల్గొన్నారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president Palla Venkat Reddy, Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, Editor : Makkena Subbarao, E-mail : editorprajapaksham@gmail.com